ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, ONGOLE, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
26-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 85, పేజీలు : 12 వెల : 6.50

**మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి విరుద్ధం: అమిత్ షా** 9లో

**నాలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు**



మంగళవారం పులివెందులలో ప్రజలతో మాట్లాడుతున్న ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి

## అవినాష్ ప్రజాదర్బార్!

### పులివెందుల చేరుకున్న ఎంపి

### అప్పటికే అక్కడ ఉన్న సిబిఐ

**పులివెందుల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకా నందరెడ్డి హత్యకేసులో గత కొన్ని రోజులుగా పులివెందులలో మకాం వేసిన సీబీఐ అధికారులు మంగళవారం కూడా పులివెందుల పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యంగా పులివెందుల ప్రాంతానికి ఎవరెవరు వస్తున్నారు, ఎవరెవరు ఎక్కడున్నారు అన్న సమాచారంపై నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. హత్యకేసులో పలువురిని అనుమానితులుగా ≫2

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

### రోడ్ సేఫ్టీ కౌన్సిల్ ద్వారా రహదారి రక్షణ ఏజెన్సీ ఏర్పాటు

### రవాణాశాఖ ద్వారా ఆటోమేటెడ్ ఎఫ్‌సి టెస్టింగ్ ఏర్పాటు

### 2684 కి.మీ.రోడ్ల ఆధునీకరణ పూర్తి: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా వ్యవస్థ సులభతరం కానున్నది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో దశలవారిగా మొత్తంగా రూ.నాలుగువేల కోట్లకు పైగా నిధులను వ్యయం చేస్తూ గ్రామాలో రోడ్లకు మహర్దశను తీసుకుని వచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో గామీణ ప్రాంతాల్లో మరిన్ని రహదారులను పీఎంజీఎస్‌వై నిధులతో ఆధునీకరిస్తున్నారు. ఇప్పటికే 2,684కిలో మీటర్లు రోడ్లను ఆధునీకరించిన నేపథ్యంలో మరో 916.22 కిలో మీటర్లు పోడువున రోడ్లను ఆధునీకరించనున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధులతో 115అధ్వాన్నంగా మారిన పాత తారురోడ్లను పునర్నిం చేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ ఆమోదం తెలిపింది. ఈ రోడ్లతో పాటుగా 74 వంతెనలను కుడా నిర్మించేందుకు కార్యచరణతో ముందుకు వెళ్ళాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. రోడ్ల నిర్మాణ, భద్రత, ప్రమాదాల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టింది. ఇందులో భాగంగా గ్రామాల్లో కొత్త రహదారుల నిర్మాణంతో పాటుగా కాలం చెల్లిన వంతెనలను గుర్తించి, వాటికి ప్రత్యామ్నాయ బ్రిడ్జిలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టింది. రోడ్ల భవనాల శాఖ, సమాచార, పౌరసంబంధాల శాఖల ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ రహదారుల నిర్మాణ ప్రగతిపై అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. అందులో భాగంగా అధికారులకు పలు సూచనలు అందిస్తున్నారు. ఈ సందర్భంలో ఆయన రోడ్ల నిర్వహణ విషయాన్ని క్రియాశీలకంగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. గతంలో ఎన్నడులేని విధంగా రూ.2205 కోట్లు రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు ఇచ్చిన సందర్భంలేదన్నారు. గతప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రహదారుల నిర్మా ≫2



## మన్‌కీబాత్‌కు 100 కోట్ల వీక్షకులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** ప్రధాని నరేంద్రమోడీ నిర్వహించిన నెలవారీ రేడియో కార్యక్రమం మన్‌కీబాత్‌ను కనీసం ఒక్కసారైనా చూసినవారు దేశంలో సుమారు వందకోట్ల మందికిపైగా ఉన్నట్లు రోహతక్ ఐఐఎం నిర్వహించిన సర్వేలో తేలింది. ప్రసారభారతి, ఐఐఎంలు సంయుక్తంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించాయి. ఈనెల 30వ తేదీ వందవ ఎపిసోడ్ మన్‌కీబాత్‌నుప్రసారంచేయనున్న నేపథ్యంలో ఇప్పటివరకూ నిర్వహించిన మన్‌కీబాత్ ప్రసారాలను దేశంలో ఎంత మంది వీక్షించారన్న సర్వేలో కనీసం వందకోట్లమంది భారతీయులు ఒక్కసారైనా మన్‌కీబాత్‌ను వీక్షించినట్లు తేలింది. దేశంలోని విభిన్న రాష్ట్రాల్లో సుమారు 10,003 మందిని సర్వేచేసారు. విభిన్నరంగాల వృత్తి నిపుణులను సర్వేచేసిన ఈ కార్యక్రమంలో సుమారు 96శాతం మంది ఈ మన కీబాత్‌ను వీక్షించినట్లు తెలిపారు. ≫2



## స్వచ్ఛ తిరుమలలో సులభ్ కార్మికుల సమ్మె

### ఎస్మా ప్రయోగానికి సిద్ధమవుతున్న టిటిడి

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్ర పుణ్యక్షేత్రంగా ఖ్యాతిచెందిన స్వచ్ఛతిరుమలలో సులభ్ ప్రైవేట్ సంస్థ కాంట్రాక్టు కార్మికులు నిరవధికసమ్మెతో సమస్యలు తలెత్తుతున్నాయి. భక్తుల సంచారం ఉండే తిరుమలకొండపై ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించడంలో నిరంతరాయంగా విధులు నిర్వహించే సుమారు 3వేలమంది వరకు కార్మికులు మూడురోజులుగా సమ్మెను కొనసాగిస్తుండటంతో పారిశుధ్యానికి ఇబ్బంది లేకుండా 500మంది కార్మికులతో టిటిడి అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల సంచారం ఉండే సిఆర్ఒ, గోవిందుని ఆలయ పరిసరాలు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు, ≫2

## వెంకన్న ఆలయంపైన హెలికాప్టర్ చక్కర్లు

### భద్రత నిబంధనల ఉల్లంఘన

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం మీదుగా మూడు హెలికాప్టర్లు ప్రయాణించడం భద్రత లోపాన్ని ఎత్తిచూపింది. శేషాచలం కొండల్లో తిరుమలపై ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో ఎటువంటి విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్‌లు ఎగురరాదు. శ్రీవారి ఆలయ భద్రత దృష్ట్యా కేంద్రప్రభుత్వం నిషేధం విధించింది. తాజాగా మంగళవారం సాయంత్రం మూడుహెలికాప్టర్లు తిరుమలలో ఆల ≫2

# పాలన పూర్తి పారదర్శకం



మంగళవారం కర్లాంలో ప్రభుత్వ భవనాలను ప్రారంభిస్తున్న మంత్రి బొత్స,తదితరులు

### అర్హతే ప్రామాణికంగా సంక్షేమానికి పెద్దపీట

### సచివాలయ వ్యవస్థతో అక్కడికక్కడే సమస్యల పరిష్కారం

### కర్లాంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి బొత్స

**విజయనగరం (చీపురుపల్లి), ఏప్రిల్25 ప్రభాతవార్త :** గతంలో చిన్నపాటి సమస్య పరిష్కారం కోసం కూడా మండల కేంద్రానికి లేదా జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని, మధ్య వర్తులను ఆశ్రయించాల్సి వచ్చేదని సచివాలయ వ్యవస్థ రాకతో అలాంటి పరిస్థితి తొలగిపోయిందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. సరికొత్త విధానాలతో క్షేత్ర స్థాయిలోనే అన్ని రకాల సేవలను అందిస్తూ ప్రజల కష్టాలను తగ్గించామని ఇదంతా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి దార్శనికతకు నిదర్శనమని ఉద్ఘాటించారు. పేద ప్రజల సంక్షేమమే అంతిమ లక్ష్యంగా సాగుతున్న సుపరిపాలనలో ప్రజల వద్దకే వచ్చి సంక్షేమ పథకాలపై, అభివృద్ధి పనులపై ధైర్యంగా ఆరా తీయగలుతున్నామని, అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతతో కూడిన పాలనా విధానాలతోనే ఇదంతా సాధ్యా మయ్యిందన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని గుర్తు చేశారు. చీపురుపల్లి మం డలం కర్లాం గ్రామంలో సుమారు కోటి రూపా యిలతో నిర్మించిన వివిధ ప్రభుత్వ భవనాలను మంగళవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అందులో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన పీహెచ్‌సీ మీటింగ్ హాలు, ప్రాథమిక సహకార పరపతి సంఘ భవనాలు ఉన్నాయి. ఈ క్రమంలో గాంధీజి, మదర్ థెరీసా, అంబేద్కర్, రాజ శేఖర్ రెడ్డి విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రారంభోత్సవాలను పురస్కరించుకొని స్థానిక సచివాలయం, రైతు భరోసా కేంద్రం ప్రాంగణంలో ప్రత్యేక సభ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల గురించి తీసుకున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న విధానాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. సగటు పౌరుడు గర్వించేలా, మనసు నిండుగా సంతృప్తి చెందేలా సంక్షేమ పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. మధ్య వర్తిత్వం లేని పూర్తి స్థాయి పాదర్శకమైన విధానాలతో ముందుకు వెళ్తున్నామని గుర్తు చేశారు. పేద ప్రజల అభీష్టం మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ విధానం అని మంత్రి పేర్కొన్నారు. ఏటా రూ.33 వేల కోట్లు విద్యా రంగానికి కేటాయిస్తున్నామని గుర్తు చేశారు. సుమారు వెయ్యి పాఠశాలలో సెంట్రల్ సిలబస్‌ను కూడా ప్రవేశ పెడుతున్నామని చెప్పారు. సేవలను విస్తరించాలనే దృక్పథంతో సచివాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చామని తద్వారా స్థానికంగానే అన్ని రకాల సేవలూ అందిస్తున్నామని, దేశంలోనే ఆదర్శమైన పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో సచివాలయ సిబ్బందిని, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందిని వేదిక వద్దకు పిలిచి ప్రజల సమక్షంలోనే వారిద్వారా అందుతున్న సేవలపై మంత్రి ఆరా తీశారు. **కర్లాం ప్రజలకు** ≫2

# అంతా దోపిడి రాజ్యమే

### నిరుపేదలకు టిడిపి జెండా అండ

### సంపద సృష్టి, వినియోగం రెండూ ముఖ్యమే: చంద్రబాబు



మాట్లాడుతున్న నారా చంద్రబాబునాయుడు

**అమరావతి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** అడుగడుగునా అవాంతరాలు సృష్టిస్తూ రోడ్‌షోను ఆపాలని వైకాపా పార్టీ ఎన్నో పన్నాగాలు పన్నిందని టిడిపి నాయకులు వారి పథకాలను తిప్పి కొట్టారని మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. చంద్రబాబునాయుడు రోడ్ షో వైకుంఠపురం నుంచి అమరావతి చేరుకొని ధరణి కోటలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా బహిరంగ సభను ఏర్పాటు చేశారు. సభలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఆనాడు మీరు ఓదార్పు పాదయాత్ర చేసినప్పుడు మేము తలచుకుంటే రాష్ట్రంలో ఎక్కడైనా మీ పాదయాత్ర జరిగేదా అని ప్రశ్నించారు. అక్కమ్మ చెల్లెమ్మ అంటూ ముద్దులు పెట్టేవారా అని అన్నారు. నేడు మీరు పాలిస్తున్న అరాచక పాలన ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా ఉందన్నారు. నేడు మేము తలపెట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి అడుగుడుగునా ఆటంకాలు కల్పిస్తూ నీరు కార్చేలా చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దోపిడి రాజ్యమే అని నిరుపేదలకు తెలుగుదేశం పార్టీ జెండాఅండగాఉంటుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం పేరుతో ప్రజల జేబులకు చిల్లి కొడుతున్నారని, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటేలా పెంచి పది రూపాయలు ఇచ్చి రూ.100లు వసూలు చేస్తున్నారని అన్నారు. పేదవారికి అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని, రాష్ట్రంలో పేద వాడు అనేవాడు లేకుండా చేయడమే తెలు గుదేశం పార్టీ లక్ష్యమన్నారు. ప్రజలను ప్రశ్నిస్తూ తెలుగుదేశంపై మీకు నమ్మకం ఉందా లేదా నాపై మీకు నమ్మకం ఉందా లేదా అని ప్రజలను అడిగారు. హైదరాబాదును చూశారా ఏ విధంగా అభివృద్ధి చెందిందో ఐటీసంస్థలతో నేడు దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ ఉందని, ఆనాడు తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి నేడు తెలంగాణ ముందంజలో ఉండటానికి కారణమని చంద్రబాబునాయుడు అన్నారు. మహిళల కోసం రూ.600లకే గ్యాస్ ఇచ్చి దీపం పథకం ద్వారా సబ్సిడీ అందించామని నేడు గ్యాస్ ధరలు రూ.1200లు వసూలు చేస్తున్నారన్నారు. సంక్షేమం ఇచ్చామంటూ మరోపక్క అధిక ధరలతో ప్రజలను పిండి పిప్పి చేస్తున్నా ≫2

### 2030 నాటికి ప్రపంచంలో

# టాప్-3 భారత్

### అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మనదేశం ఎదుగుతోంది: ఎంపి విజయసాయి



**విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఈ దశాబ్దం చివరికల్లా (2029-30) ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరిస్తుందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్య దర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ విషయానికి సంబంధించి అనేక అంశాలు వివరించారు. దేశంలోని కార్మికులు, కర్షకులు ఇందులో కీలకపాత్ర పోషిస్తున్నారని ఉపరాష్ట్రపతి జగదీష్ ధంఖడ్ ఓ సమావేశంలో అన్న మాటలు నిజమవుతాయని అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ సంస్థలు సైతం ధ్రువీకరిస్తున్నా యన్నారు. సాంకేతికపరిజ్ఞానం ద్వారా ప్రజలకు ప్రభుత్వం నుంచి ప్రయోజనాలను వారి ముంగిట్లోనే అందజేస్తున్నారని అంటూ భారత్ సాధించే విశేష ప్రగతిపై ధంఖడ్ విశ్వాసం వ్యక్తం చేశారని అన్నారు. ఉపరాష్ట్రపతి అభిప్రాయాలతో ఏకీభవించే విధంగా ప్రఖ్యాత గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ డూయిస్ బ్యాంక్ కూడా ఇండియాపై తన అంచనాలు ప్రకటించింది. 2030నాటికి భారత్ వార్షిక స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 3.5లక్షల కోట్ల డాలర్ల నుంచి 7లక్షల కోట్ల డాలర్లకకు పెరుగుతుందన్నారు. ఇంతటి ఆర్థికాభివృద్ధిని మధ్య కాలంలో నిలకడగా సాధించాలంటే తరచు చెప్పే అధిక జనాభా లేదా వస్తు వినియోగం మాత్రమే సరిపోదు ఈరెండూ ఇండియాకు ఆర్థికంగా సత్తువ ఇచ్చే కీలకాంశాలని డ్యూయిష్ బ్యాంక్ వ్యాఖ్యానించింది. తన అంచనాకు కారణాలు వివరిస్తూ దేశంలో గణనీయ సంఖ్యలో ఉన్న యువత జనాభా ఆర్థిక అభివృద్ధికి ప్రధాన కారణం కాగా ప్రభుత్వ విధానాలు దీనికి తోడవుతున్నాయని సంస్థ వివరించిందన్నారు. అయితే భారత ఆర్థిక వ్యవస్థ 2025కల్లా ఐదు లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర మంత్రులు విశాస్వం వ్యక్తం చేస్తుండగా 2027నాటికి భారతదేశం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవరిస్తుందని ప్రపంచ దేశాల ఆర్థిక గమనాన్ని నిరంతరం విశ్లేషించే అంతర్జాతీయ ఆర్థిక సంస్థ మోర్గాన్ స్టాన్లీ ఇటీవల అంచనా వేసిందని విజయసాయిరెడ్డి అన్నారు.

**డిజిటలైజేషన్ ఫైనాన్షియలైజేషన్‌తో ఆర్థిక వ్యవస్థ దూకుడు:** నగదు వాడకం స్థానంలో డిజిటలైజేషన్ ప్రవేశపెట్టడంతో ఉత్పాదకత పెరిగిందని విజయసాయిరెడ్డి అన్నారు. ఫైనాని ్షయలలైజేషన్ (మార్కెట్లు, వంటి ఫెనాన్షియల్ సంస్థల సైజు, ప్రభావం పెరగడం) వల్ల సమాంతర ఆర్థిక వ్యవస్థ తగ్గిపోయింది పరిశ్రుభమైన ఇంధన వినియోగం వల్ల కూడా వ్యవస్థలో సామర్థ్యం పెరుగుతుందని డూయిష్ బ్యాంక్ అభిప్రాయపడింది. ఇండియాలో పనిచేసే వయసున్న జనాభా సైజ్ ప్రభావం పెరగడం వల్ల సమాంతర ఆర్థిక వ్యవస్థ తగ్గిపోయింది. పరిశు భ్రమైన ఇంధన వినియోగంవల్ల కూడా వ్యవస్థలో సామర్థ్యం పెరుగుతుందని డూయిష్ బ్యాంక్ అభిప్రాయపడింది. ఇండియాలో పనిచేసే వయసున్న జనాభా సైజు విస్తరించడం మరో ప్రోత్సహకర అంశమని అన్నారు. ప్రస్తుతం ≫2

# దేశాన్ని కాపాడుకుందాం

### గిరిజన చట్టాలు, హక్కులను రక్షించుకుందాం: బహిరంగ సభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు




మంగళవారం అరకులోయలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతున్న బి.వి.రాఘవులు

**అరకులోయ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని కాపాడుకుందాం అని, అలాగే గిరిజన హక్కులను చట్టాలను రక్షించుకుందామని సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పిలుపునిచ్చారు. మంగళవారం అరకులోయలో సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో బివి రాఘవులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఆదివాసులకు రాజ్యాంగంలో కల్పించిన అనేక చట్టాలను హక్కులకు భంగం కలిగిస్తున్నాయన్నారు. దేశంలో ఒకే మతం, ఒకే భాష, ఒకే జాతి ఉండాలంటూ బీజేపీ ప్రభుత్వం మత విధ్వంసాన్ని సృష్టించడానికే దేవుళ్ల పేరుతో జాతి ఐక్యతను దెబ్బతీస్తుందని చెప్పారు. భారత దేశంలో హిందువులు, హిందూ మతాన్ని స్వీకరిస్తారు. ముస్లింలు మక్కా మసీదును స్వీకరిస్తారు. క్రిస్టియన్లు ఏసుక్రీస్తుని నమ్ముతా రన్నారు. ఈ విధంగా దేశంలో అన్ని రకాల మతాల వాళ్లు జీవించే హక్కు ఉందని, అయితే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు దేశంలో హిందువులే ఉండాలని మతాల మధ్య ఘర్షణ పెట్టి తమ రాజకీయ స్వావలంబన కోసం మత సామరస్యాన్ని కాపాడకుండా రాజ్యాంగాన్ని విధ్వంసం చేస్తుందని మండి పడ్డారు. ఇటువంటి పాలనతో దేశ ఐక్యతను దెబ్బతీస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా కలిసొచ్చే పార్టీలన్నింటిని కలుపుకుని బీజేపీకి వ్యతిరేకంగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాడుతామని, పేదల పక్షాన కష్టజీవులు పక్షాన నిలబడతామని ఎర్రజెండా మీకు భరోసా ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. గిరిజనులు మతం మారితే రిజర్వేషన్లు తొలగిస్తామని, తమ రాజకీయ అవసరం కోసం హిందువుల పేరు చెప్పి రిజర్వేషన్ తొలగించడానికి కుట్ర చేస్తుందన్నారు. అటవీ భూములను పోస్కో వేదంతా కంపెనీలకు అమ్మేస్తుందని, గ్రామ సభ అభిప్రాయాలు లేకుండా అదానీ కంపెనీకి దేశ సంపదను కట్టబెట్టిందని చెప్పారు. దేశ సంపద అయిన రైల్వే, స్టీల్‌ప్లాంట్, ఎల్ఐసి పోస్టల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు అదాని, అంబానీలకు కట్టబెడుతుంటే ఇక్కడున్న రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీ బీజేపీ వారి పల్లకి మోయడం సరైనదికాదన్నారు. జనసేన పవన్ కల్యాణ్ ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని మోసంచేసిన బీజేపీ పక్షాన నిలుస్తారో లేక రాష్ట్రప్రజల పక్షాన నిలుస్తారో ≫2

## పోలవరం కుడి కాల్వలో తవ్వకాలు!



### న్యాయస్థానం ఆదేశాల ఉల్లంఘన

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం కుడి కాలువలో న్యాయస్థానం ఆదేశాలకు విరుద్దంగా తవ్వకాలు జరపడంపట్ల ఏపీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో జలవనరులశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్ ఇంజనీర్ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని హైకోర్టు ప్రధాన న్యాయమూరి జస్టిస్ ప్రశాంత్ కుమార్ ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసు విచారణను జూన్ 22కు వాయిదా వేసింది. పోలవరం కుడి కాల్వలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయంటూ పిల్లి సురేంద్రబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. కుడి కాల్వ నుంచి ≫2



తిరువనంతపురంలో వందే భారత్‌ను ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో ప్రధాని మోడీ

# టాప్-3 భారత్

ఇలాంటి యువత సంఖ్య 2007లో చైనాలో ఉన్న స్థాయిలో ఇండియాలో ఉండన్నారు. భారత సమగ్ర జీడీపీ, తలసరి స్థూల దేశీయ ఉత్పత్తి ఇదే విధంగా చైనాను పోలి ఉన్నాయని చెప్పారు. ప్రపంచంలో పనిచేసే జనాభా సంఖ్యలో పెరుగుదల ఒక్క ఇండియాలోనే 22శాతంగా ఉంటుందని కూడా ఈ జర్మన్ సంస్థ అంచనా వేసింది సంస్థాప్రకార కొనుగోలుకు ఇదే భారత మధ్య తరతి ప్రపంచంలోనే అతిపెద్ద దని తెలిపారు. ప్రస్తుతం 37కోట్ల 10లక్షల మంది మధ్య తరగతి (మిడిల్ క్లాస్) దేశంలో వస్తు వినిమయం పెరగడానికి దోహదం చేస్తోందన్నారు. వచ్చే దశాబ్దాల్లో కూడా వినియోగం పెరగడానికి భారత మధ్య తరగతి ప్రజానీకం కారణమౌతారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంస్కరణల ఫలితంగా గ్రామీణ ప్రాంతాల మహిళలు కేవలం ఇంటి పనులకు పరిమితం కాకుండా ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని చెప్పారు. జేఏఎం (జన్ ధన్ అకౌంట్, ఆధార్‌నంబర్, మొబైల్ ఫోన్) అనే మూడు ఆయుధాలు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పక్కదారులు పట్టకుండా కాపాడుతున్నాయని భారత అభివృద్ధికి ఇది మరో కీలక అంశమని అన్నారు. జేఏఎం ద్వారా నగదు బదిలీ వేగంగా సునాయాసంగా జరుగుతున్న కారణంగా కోట్లాది మంది సామాన్య ప్రజానీకానికి మేలు చేకూరుతోందని వెల్లడించారు. మౌలిక సదుపాయాల్లో అత్యంత ప్రధానమైన రహదారుల అభివృద్ధి విస్తరణ మున్నెన్నడూ లేనివిధంగా ముందుకు సాగుతున్నాయి. రహదారుల వ్యవస్థకు ప్రభుత్వాలు ఇస్తున్న ప్రాధాన్యం వల్ల ప్రభుత్వాలు ఇస్తున్న ప్రాధాన్యం వల్ల ఇప్పుడు దేశంలో రోజుకు సగటున 36 కిలోమీటర్ల పొడవైన రోడ్డు మార్గాలు నిర్మిస్తున్నారని చెప్పారు. గడిచిన పది సంవత్సరాల్లో ఇండియాలో మొత్తం 73,000 కిలోమీటర్లు పొడవు గల రహదారులు నిర్మించారు. ఇటీవల కాలంలో దేశంలో విద్యుచ్ఛక్తి సరఫరా శుభ్రమైన పంట పద్దతులు అమలు చేయడంలో సాధించిన ప్రగతి కూడా దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెట్టడానికి పురికొల్పుతోందని ఆయన అన్నారు.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

జాన్ని, మరమ్మత్తులను విస్మరించిందన్నారు. రాష్ట్ర అభ్యుదయానికి అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తున్న వివక్ష అసమర్ధతే రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు. వాటన్నింటిని అధిగమించి రహదారుల నిర్మాణాన్ని నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. రోడ్లు, భవనాల శాఖ, రోడ్ల భద్రత, 108 సర్వీసులపై ప్రత్యేకంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. తమ ప్రభుత్వం గ్రామీణ రహదారులకు, ఆర్అండ్‌బీ దారులకు మహర్దశను తీసుకుని రానున్నదన్నారు. నూతన రోడ్ల నిర్మాణం, పాడైన వాటికి మరమ్మత్తులు, నిర్వహణాలలో అత్యంత బాధ్యతగా ప్రభుత్వం వ్యవహరించనున్నారు. రోడ్ల నిర్మాణ పురోగతిపై అధికారులను ఆరా తీసారు. రాష్ట్ర చరిత్రలో రోడ్ల నిర్మాణ, నిర్వహణ, మరమ్మత్తులకు రూ.2205కోట్లు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. అధికారులు వెల్లడించినట్లు ఈ ఏడాది మే చివరినాటికి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వ హయంలో 33 ఆర్వోబీలు చాలా కాలం పాటు పెండింగ్‌లో ఉంచిందన్నారు. వాటిని తమ ప్రభుత్వ హయంలో పూర్తి కాలేదనే అపవాదు వేయాలని ప్రయత్నించి భంగపడిందన్నారు. వీటిని పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం రూ.571.38కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. విశాఖ పట్టణం పోర్టు నుంచి భీమిలి-భోగాపురం తీరిగి ఎన్‌హెచ్-16 అనుసంధానం అయ్యే బీచ్ కారి డార్ నిర్మాణం కోసం తీసుకుంటున్న చర్యలను సీఎం జగన్‌కు సమావేశంలో అధికారులు వివరించారు, రోడ్ల నిర్మాణ రీతులు(డిజైన్)పై ప్రత్యేక శ్రద్ధను పెట్టాలన్నారు. ఈ బీచ్ కారిడార్ ప్రపంచంలోనే అత్యుత్తమైనదిగా నిలవాలన్నారు. విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు వీలైనంత త్వరగా చేరుకో వాలన్నారు. అదే విధంగా ఎయిర్‌పోర్టు నుంచి కూడా నగరానికి వీలైనంత త్వరగా రావాలన్నారు. దీంతో పాటుగా రహదారిని ఆనుకుని పర్యాటక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయన్నారు. దీని వలన రోడ్డుకు అత్యంత ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. ఇప్పుడున్న విమానాశ్రయంలో పౌర విమానాల రాకపోకలపై నిరంతరం ఆంక్షలు ఉంటున్నాయన్నారు. రాత్రి పూట ల్యాండింగ్ కూడా నేవి ఆంక్షలు కారణంగా కష్టం అవుతోందన్నారు. ఇటువంటి నేపథ్యంలో బీచ్ కారిడార్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. 108 సర్వీసులను మరింత సమర్ధవంతంగా పని చేయాలన్నారు. ప్రమాదాలకు గురైన వారి ప్రాణాలు కాపాడటం, నిర్ణీత సమయంలో ఆస్పత్రులకు చేర్చడంలో 108 కీలక పాత్రను పోషిస్తోందని అధికారులు సమావేశంలో అధికారులు సీఎం జగన్మోహనరెడ్డికి తెలిపారు. గోల్డెన్ అవర్‌లోగా వారిని ఆస్పత్రులకు చేర్చడంతో చాలా మంది ప్రాణాలు నిలబడుతున్నా యన్నారు. అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 1190 బ్లాక్‌స్పాట్స్‌ను గుర్తించామన్నారు. ఇందులో 520 స్పాట్లను రెక్టిఫై చేసామన్నారు. ఆర్అండ్‌బీ నిర్వహిస్తున్న నేషనల్ హైవేల్లోను 78 బ్లాక్‌స్పాట్స్‌ను రెక్టిఫై చేసినట్లు అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి చెందితే రవాణా వ్యవస్థకు మెరుగుపడుతుందన్నారు. రోడ్డుప్రమాదబాధితులకు చికిత్స కోసం క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ అందే విధంగా ఆరోగ్యశ్రీనెట్‌వర్క్ ఆస్పత్రుల జాబితాలోకి ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ఐరాడ్ యాప్ వినియోగించుకుని ప్రమాదాలపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలన్నారు. ఈ అప్లికేషన్ ద్వారా బాధితులకు సహాయం అందాలన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు బీమా పరిహారం దక్కేవిధంగా ప్రత్యేకచర్యలు తీసుకోవాలన్నారు.

పీపీపీ పద్ధతిలో రవాణాశాఖ ద్వారా ఆటోమేటెడ్ ఎఫ్‌సీ టెస్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. విశాఖనగరానికి ప్రపంచంలోనే అత్యంత బీచ్ కారిడార్ నిర్మాణంతో గుర్తింపును తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఒక నిర్దిష్ట వ్యవధిలో రహదారులన్నింటిని పూర్తి స్థాయిలో రవాణాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.

# స్వచ్ఛ తిరుమలలో సులభ్ కార్మికుల సమ్మె

కంపార్టుమెంట్లు, ఆర్టీసి బస్టాండ్లు, పిఎసిలు ,పద్మావతినగర్ ప్రాంతాలలో చెత్తలేకుండా శుభ్రం చేయిస్తున్నారు. ఏళ్ళతరబడి తిరుమలలో కాంట్రాక్టు విధానంలో సులభ్ కార్మికులు హెల్త్‌విభాగం క్రింద పనిచేస్తున్నారు. వీరిలో 3వేలమందికిపైగా కార్మికులు మూడురోజుల నుంచి మెరుపుసమ్మెకు దిగారు.

**చట్టవ్యతిరేకమంటున్న టిటిడి:** కాంట్రాక్టు విధానంలో సేవలందిస్తున్న 3వేలమందివరకు కార్మికులు ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా సమ్మెలోకి సులభ కాంట్రాక్టు కార్మికులు వెళ్ళడం మంచిదికాదని టిటిడి వ్యాఖ్యానించింది. కార్మికులు ఉన్నఫళంగా సమ్మెచేయడం ఎస్మాచట్ట వ్యతిరేకమని పేర్కొంది. తిరుపతి నుంచి 500మంది కార్మికులను అత్యవసరంగా తిరుమలకు తరలించారు. కార్మికులు సమ్మె కొనసాగిస్తే ఎస్మా చట్టంమేరకు చర్యలు తీసుకునే దిశగా టిటిడి ఆలోచన చేస్తోంది.

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లులో టిటిడి:** సులభ్ కార్మికులు మెరుపుసమ్మెకు దిగడంతో తిరుమలలో పారిశుధ్యం నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో టిటిడి అధికారులు నిమగ్నమయ్యారు. పారిశుధ్య కార్మికుల సేవలు అత్యవసర సేవలు క్రిందకు వస్తాయని, మంగళవారం రాత్రికల్లా తమ విధుల్లో కార్మికులు చేరకపోతే యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అయితే కార్మికులు మాత్రం తమకు న్యాయం చేస్తే తప్ప విధుల్లోకి రామని డిమాండ్‌తో సమ్మెలో ఉన్నారు.

# హెలికాప్టర్ చక్కర్లు

యం మీదుగా ప్రయాణించడం సంచలనంగా మారింది. ఈ హెలికాప్టర్లలో ఎవరు వెళ్తున్నారు, ఎవరు ఉన్నారనే ఆనుమానాలు వ్యక్తమయ్యాయి. కొంతసేపటికి టిటిడి భద్రత అధికారులు రేణిగుంట విమానాశ్రయం అధికారులను సంప్రదించడంతో కడప నుంచి చెన్నైకు వెళ్ళాల్సిన ఈ హెలి కాప్టర్లను పైలెట్లు ఇలా తీసుకువచ్చారని, ఆలయం మీదుగా వెళ్ళడం నిషేధమని తెలిసేలా చూస్తా మన్నారు. అయినా ఎయిర్ కంట్రోల్‌తో హెలికాప్టర్లు ఎగిరే దిశను నిర్దేశిస్తేఇలాంటి పొరబాట్లు జరగవనేది టిటిడి వర్గాల సమాచారం.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:25/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 473846
2nd Prize Rs.7000/- 04592
3rd Prize Rs.3500/-
11862 19718 20554 21312 23507
23975 43645 64166 86181 99109
4th Prize Rs.200/-
0483 2295 3770 4365 4446 7426 7569
8441 9368 9970
5th Prize Rs.100/-
0401 2138 3247 4619 4721 5320 7914
7946 8392 8605
6th Prize Rs.50/-
0027 1546 3058 4408 6365 7823 9090
0108 1734 3093 4521 6573 7970 9141
0140 1963 3130 4615 6752 8039 9274
0219 2004 3195 4791 6827 8246 9276
0393 2232 3262 4930 7028 8273 9555
0405 2303 3266 4997 7062 8284 9616
0437 2318 3396 5015 7190 8324 9638
0481 2587 3495 5071 7359 8341 9949
0514 2592 3680 5430 7381 8401 9974
0754 2663 3744 5442 7444 8610 9994
1264 2665 3809 5777 7492 8626
1275 2688 3948 5848 7671 8635
1440 2689 4022 5870 7693 8699
1443 2871 4297 6073 7777 8709
1507 3057 4405 6231 7786 8767

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 988138
2nd Prize Rs.7000/- 88661
3rd Prize Rs.3500/-
13295 52438 55891 56240 63076
75148 75487 87907 89908 97924
4th Prize Rs.200/-
0294 0755 0908 1287 1800 7637 8012
8084 9465 9934
5th Prize Rs.100/-
0169 1353 1794 2636 3863 5070 6031
8826 9370 9977
6th Prize Rs.50/-
0091 1697 3072 4439 6048 7389 9075
0376 2180 3282 4460 6281 7447 9083
0447 2262 3339 4664 6303 7536 9362
0513 2323 3431 4912 6408 7686 9579
0536 2339 3444 4937 6440 7948 9594
0547 2340 3575 5018 6520 8072 9643
0782 2356 3604 5075 6573 8145 9778
0827 2399 3661 5539 6676 8254 9955
0937 2496 3782 5542 6937 8519 9988
1078 2590 3935 5622 6944 8630 9992
1346 2608 4041 5665 6997 8745
1370 2637 4084 5731 7290 8792
1551 3022 4100 5792 7309 8913
1573 3023 4176 6023 7320 9008
1621 3037 4256 6033 7322 9044

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:25/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 261587
2nd Prize Rs.7000/- 82859
3rd Prize Rs.3500/-
13711 14051 22236 50463 53218
56392 61862 82816 85650 93233
4th Prize Rs.200/-
0253 0900 4199 4780 5947 6381 6432
6529 6844 6913
5th Prize Rs.100/-
0319 0882 0948 1263 2360 2545 2712
4894 9058 9777
6th Prize Rs.50/-
0112 1288 2377 4279 5916 7570 8985
0160 1295 2494 4317 6175 7576 9282
0293 1349 2641 4361 6357 7646 9470
0294 1388 2831 4479 6658 7682 9578
0353 1421 2855 4524 6730 7764 9586
0427 1486 3019 4778 6830 7869 9760
0720 1540 3211 4951 6866 7914 9774
0732 1574 3317 4965 6919 7940 9841
0797 1646 3773 5141 6957 7997 9869
0821 1866 3797 5172 7167 8032 9928
0976 2017 3862 5361 7249 8311
0984 2142 3948 5708 7311 8451
1032 2219 4224 5731 7342 8635
1148 2245 4238 5801 7415 8731
1227 2306 4261 5850 7509 8859

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 719181
2nd Prize Rs.7000/- 94612
3rd Prize Rs.3500/-
05929 26882 28397 60921 63800
77632 84089 87663 93139 98497
4th Prize Rs.200/-
0588 0898 1808 2202 3259 3262 3375
3489 3685 9524
5th Prize Rs.100/-
0179 0345 3846 5528 5850 6356 7373
7610 8349 8983
6th Prize Rs.50/-
0119 1696 3419 4150 5408 7345 8801
0168 1703 3426 4203 5423 7357 8943
0195 1866 3442 4241 5553 7364 8974
0317 2003 3453 4245 5764 7411 9120
0446 2252 3478 4246 5802 7591 9331
0562 2320 3534 4256 5987 7673 9414
1004 2463 3550 4315 6045 7755 9556
1055 2562 3768 4349 6522 7819 9576
1070 2697 3775 4402 6583 7915 9682
1192 2710 3783 4429 6695 7957 9818
1279 2773 3875 4761 6707 8058
1284 2776 3918 4817 6848 8204
1498 2778 4104 4926 7125 8271
1534 3155 4121 5181 7265 8314
1597 3326 4136 5344 7325 8627

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:25/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 373695
2nd Prize Rs.7000/- 01050
3rd Prize Rs.3500/-
17960 19016 24398 32755 38764
42517 54613 69627 86762 99016
4th Prize Rs.200/-
1217 1414 2245 2346 2393 4941 5316
5682 6505 8682
5th Prize Rs.100/-
0231 2675 2871 3171 3281 5505 6262
8552 8562 8746
6th Prize Rs.50/-
0003 1286 3412 4635 6390 7614 9297
0138 1310 3460 4642 6427 7789 9405
0173 1572 3595 4801 6523 8064 9424
0185 1985 3628 4949 6625 8103 9473
0215 2071 3638 5228 6715 8175 9474
0228 2295 3665 5312 6853 8236 9519
0538 2409 3697 5645 6935 8252 9567
0540 2454 3775 5759 6942 8303 9798
0621 2467 4138 5778 6992 8532 9953
1004 2525 4282 5855 7142 8857 9957
1006 2528 4284 5953 7155 8867
1011 2617 4395 6029 7298 8913
1012 3101 4408 6206 7307 8935
1121 3122 4451 6251 7392 9138
1272 3205 4579 6347 7553 9208

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 928352
2nd Prize Rs.7000/- 44277
3rd Prize Rs.3500/-
01578 16326 22900 35087 36735
46134 50756 52159 80826 96585
4th Prize Rs.200/-
0115 0784 1027 2853 3262 5277 6215
6346 9363 9447
5th Prize Rs.100/-
0018 0584 2571 2716 3990 4069 5499
5525 6188 6398
6th Prize Rs.50/-
0011 1581 3083 4621 6122 8133 9010
0383 1772 3279 4706 6353 8185 9173
0406 1965 3285 4825 6418 8234 9218
0437 2087 3360 4933 6561 8306 9248
0563 2156 3389 5036 6664 8309 9603
0879 2219 3574 5066 6684 8434 9613
0929 2280 3587 5084 7023 8485 9628
1002 2306 3588 5220 7103 8521 9644
1082 2509 3739 5235 7121 8587 9834
1091 2562 3761 5368 7416 8650 9939
1220 2591 3958 5373 7542 8651
1264 2613 4025 5634 7559 8663
1504 2617 4201 5984 7825 8681
1536 2798 4228 6016 8089 8766
1558 2940 4388 6089 8120 8812

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:25/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 239460
2nd Prize Rs.7000/- 26505
3rd Prize Rs.3500/-
28012 32937 33655 38630 38757
59678 74541 81302 86480 97488
4th Prize Rs.200/-
2502 2570 3810 5562 5613 6503 7133
7227 8191 9867
5th Prize Rs.100/-
2153 2348 2891 5477 5590 6908 7155
7621 9223 9360
6th Prize Rs.50/-
0296 1916 3426 4721 6066 7295 8760
0498 1974 3449 4769 6116 7352 8909
0584 2008 3566 4989 6149 7495 9024
0668 2043 3624 5021 6238 7686 9100
0929 2101 3768 5335 6267 7831 9216
0971 2309 3798 5357 6320 8026 9253
0978 2475 3887 5515 6322 8051 9472
1267 2538 3948 5598 6347 8153 9498
1403 2614 4118 5701 6387 8244 9616
1492 2745 4288 5758 6426 8331 9686
1598 2786 4339 5760 6535 8509
1638 2844 4347 5825 6903 8522
1692 3027 4354 5892 6977 8586
1710 3204 4624 5937 7194 8631
1773 3271 4682 6061 7279 8692

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 543782
2nd Prize Rs.7000/- 73207
3rd Prize Rs.3500/-
06096 13872 32535 33728 44844
45245 45614 80252 87989 92199
4th Prize Rs.200/-
0742 1673 2204 2636 3769 4979 5377
6102 6387 9111
5th Prize Rs.100/-
4304 4813 6750 7714 8128 8138 8596
9162 9418 9985
6th Prize Rs.50/-
0398 2253 3646 4799 6494 7458 9120
0427 2320 3670 4841 6505 7580 9283
0433 2403 3830 5127 6528 7799 9297
0478 2474 3915 5156 6641 7817 9410
0529 2503 4014 5320 6689 7911 9423
0651 2538 4114 5416 6728 8032 9560
0681 2555 4330 5574 6845 8069 9764
0690 2666 4456 5684 6847 8080 9778
0728 2698 4488 5734 7079 8180 9920
1130 3105 4495 5742 7190 8201 9933
1510 3166 4556 6031 7243 8216
1843 3232 4575 6084 7374 8380
1897 3445 4641 6098 7387 8515
2061 3479 4665 6311 7417 8614
2089 3618 4731 6425 7427 8752

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:25/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 738603
2nd Prize Rs.7000/- 35229
3rd Prize Rs.3500/-
10085 10403 10581 14115 22059
60559 73939 88220 89377 91479
4th Prize Rs.200/-
0777 1569 1611 1787 2466 4477 5868
5873 7923 9064
5th Prize Rs.100/-
2094 3499 3630 4718 5501 6485 6857
6967 7159 9979
6th Prize Rs.50/-
0077 1605 3008 4671 5669 7221 8628
0098 1618 3216 4678 5901 7223 8762
0332 1851 3272 4696 5950 7258 8803
0383 1967 3379 4842 5951 7311 8916
0544 2006 3579 4923 6288 7683 9051
0669 2199 3770 4935 6377 7756 9149
0755 2490 3798 5017 6605 8004 9247
0759 2519 3835 5064 6659 8097 9481
0895 2684 3926 5114 6661 8121 9698
1001 2701 4014 5239 6838 8182 9945
1031 2769 4029 5240 6895 8333
1073 2801 4451 5367 6998 8417
1387 2845 4478 5408 7047 8460
1396 2859 4573 5468 7122 8486
1575 2958 4580 5496 7135 8500

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 334456
2nd Prize Rs.7000/- 57305
3rd Prize Rs.3500/-
05470 16885 47289 56525 65286
70187 70762 73408 75773 97898
4th Prize Rs.200/-
0661 0975 2167 2785 2795 2990 5249
6342 7659 9507
5th Prize Rs.100/-
0292 0829 1572 1760 1915 2883 5221
7968 8997 9337
6th Prize Rs.50/-
0065 1390 3834 4865 6362 8117 9350
0068 1566 3839 5097 6557 8329 9475
0098 2099 3885 5110 6776 8408 9494
0130 2115 3984 5134 6911 8437 9521
0237 2245 4046 5324 6949 8445 9764
0361 2315 4197 5360 7005 8528 9777
0451 2798 4390 5571 7087 8543 9793
0522 2881 4440 5639 7093 8653 9873
0633 2910 4454 5643 7099 8731 9898
0636 2971 4550 5970 7221 8777 9941
0702 3041 4577 5988 7373 8931
0809 3086 4765 6118 7703 8964
0823 3465 4849 6235 7892 9119
1013 3766 4859 6236 7930 9141
1050 3825 4862 6317 8066 9200

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:25/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 831399
2nd Prize Rs.7000/- 75642
3rd Prize Rs.3500/-
18355 18712 29248 31126 42406
53606 64732 75240 86945 97604
4th Prize Rs.200/-
0303 1292 2356 3342 4563 4895 7083
7820 7967 8098
5th Prize Rs.100/-
0797 0870 0899 1000 2496 5148 5994
7103 9059 9501
6th Prize Rs.50/-
0099 1201 2626 3821 5765 7497 8649
0170 1457 2750 3898 6030 7566 8660
0202 1495 2803 4254 6062 7599 8770
0405 1711 2962 4318 6276 7610 8887
0444 1734 3114 4389 6373 7645 8953
0569 1746 3170 4610 6447 7663 9517
0589 1806 3190 4628 6794 7666 9736
0624 1837 3269 4642 6871 7681 9794
0703 1906 3292 4894 7028 7986 9796
0812 2041 3432 4902 7111 8217 9903
0902 2081 3470 4978 7178 8270
0925 2236 3643 5404 7227 8326
1037 2268 3719 5494 7340 8488
1062 2330 3767 5506 7398 8592
1131 2363 3792 5713 7406 8618

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 139818
2nd Prize Rs.7000/- 41608
3rd Prize Rs.3500/-
17275 28148 28621 39594 41311
52962 63593 74685 85906 96244
4th Prize Rs.200/-
0381 1806 2019 2404 2930 4026 4879
5037 6183 6810
5th Prize Rs.100/-
0513 1106 1773 4436 5381 5856 6799
7426 8575 9734
6th Prize Rs.50/-
0150 1571 2971 4701 6521 7481 9339
0271 1671 3106 4766 6559 7569 9412
0287 1814 3404 4894 6657 7588 9517
0293 1866 3415 4954 6852 7767 9552
0295 1964 3567 5286 6907 7865 9588
0407 2279 3585 5408 6942 7930 9628
0433 2298 3600 5486 7119 7961 9843
0512 2414 3834 5500 7168 7982 9863
0529 2417 3977 5701 7169 8161 9900
0644 2544 4169 5897 7174 8187 9983
0840 2646 4172 5946 7233 8712
1030 2713 4204 6023 7237 9025
1424 2716 4449 6175 7240 9148
1488 2801 4509 6420 7304 9180
1550 2891 4530 6509 7435 9324



# చంద్రబాబు రోడ్ షోకు వస్తూ ప్రమాదానికి గురై వ్యక్తి మృతి

**అమరావతి, ఏప్రిల్ 25 ప్రభవార్త :** మండల కేంద్రంలోని ఆర్టీసీ పాత శాల సమీపంలో ద్విచక్ర వాహానంలోమంటలు ఎగిసిపడి గ్రంథసిరి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బాల వెంకటస్వామి మంటల్లో కాలిపోయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. చంద్రబాబు రోడ్ షో కు వస్తూ మంటలు చెలరేగి 45 శాతం మేర ఒళ్లుకాలిపోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. సంఘటనా స్థలానికి సి.ఐ. వీరాస్వామి చేరుకొని క్షతగాత్రుడిని 108సహాయంతో గుంటూరు జీజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు.

# పాలన పూర్తి పారదర్శకం

**మంత్రి కితాబు : సమస్యల పరిష్కారానికి హామీ :** కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసు స్థానిక పరిస్థితుల గురించి మంత్రికి వివరించారు. వివాదాలు, గొడవలు పెద్దగా జరగవని చెప్పగా మంత్రి కలగజేసుకొని కర్లాం వాళ్లు క్రమశిక్షణ కలిగి ఉంటారని మాట వింటారని పేర్కొన్నారు. దీంతో ఒక్కసారిగా ప్రజలంతా చప్పట్లు కొట్టి తమ కృతజ్ఞతను తెలుపుకున్నారు. మంత్రి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్మశాన వాటికి ఏర్పాటుకు అదనపు స్థలం కావాలని, మెట్టుపల్లి నుంచి కర్లాంకు అనుసంధానం చేస్తూ మరొక రహదారి కావాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా స్పందించిన మంత్రి వారంలోగా మీరు కోరిన వాటికి పరిష్కారం లభిస్తుందని తెలిపారు. స్థానిక తహశీల్దార్, ఇతర అధికారులను పిలిచిసంబంధిత చర్యలు తీసుకోవాలని సూచించారు.

**హామీలు 100 శాతం నెరవేర్చాం : ఎంపీ:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 100 శాతం నెరవేర్చామని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ గుర్తు చేశారు. ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రజా సమస్యలను తెలుసుకున్నామని దానికి అనుగుణంగా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతతో పేదలకు, మహిళలకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తుందన్నారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేశామని, ఫ్యామిలీ డాక్టర్ విధానంతో గ్రామాల్లో వైద్యసేవలను విస్తృతం చేయగలిగామన్నారు. కర్లాం గ్రామానికి వివిధ పథకాల రూపంలో సంవత్సరానికి రూ.4 కోట్ల మేర ప్రయోజనం కలుగుతుందని ఎంపీ పేర్కొన్నారు.

**సేవల విస్తృతమే ప్రభుత్వ ధ్యేయం : కలెక్టర్:** సేవలను విస్తృతం చేయటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ పేర్కొన్నారు. మౌలిక వసతులను కల్పించేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నామని, నాడు-నేడు ద్వారా విద్య, వైద్య రంగంలో సదుపాయాలు కల్పించామని గుర్తు చేశారు. సచివాలయాల ద్వారా క్షేత్ర స్థాయిలోనే అన్ని రకాల సేవలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గోదాం నిర్మించేందుకు గాను ఎకరా స్థలాన్ని ప్రభుత్వానికి అందించిన దాతలు చిట్టి పెద్దప్పలస్వామి, బంగారు నర్సింహులు, బడ్నాన జగ్గునాయుడు, చిమిటి పెంటయ్య కుటుంబ సభ్యులను మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్ తదితరులు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ చినరామునాయుడు, స్థానిక సర్పంచి భాగ్యలక్ష్మి, ఎంపీపీ అనంతరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినాష్ ప్రజాదర్బార్!

సీబీఐ అధికారులు చేసిన విచారణలో గుర్తించినట్లు వారి కదలికలపైన నిఘా పెట్టి ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో అనుమానితులుగా వివేకా ఇచ్చిన పేర్ల ప్రకారం కూడా సీబీఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఎంపీ అవినాష్ మినహా మిగిలిన అనుమానితుల జాబితాలో ఉన్న వారిని అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందు అనుమానితులందరినీ అరెస్టు చేసి ఆ తరువాతనే చివరగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసే దిశగా సీబీఐ అధికారులు యోచిస్తున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు కడప రోడ్డులోని చందమామ డాబా సమీపంలో చాలా సమయం వరకు నిఘా పెట్టారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హైదరాబాదు నుండి పులివెందులకు చేరుకున్నారన్న విషయం తెలుసుకున్న వైకాపా కార్యకర్తలు పెద్దఎత్తున ఎంపీ స్వగృహం వద్దకు వచ్చి ఎదురుచూశారు. మధ్యాహ్నం పైగా ఇంటికి చేరుకున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అందరినీ క్యాంప్ కార్యాలయం వద్దకు వెళ్లంటి అక్కడ ప్రజాదర్బార్ నిర్వహిన్నట్లు తెలుపడంతో ప్రజలంతా అక్కడికి చేరుకున్నారు. అలాగే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారన్న విషయం తెలుసుకున్న చుట్టుపక్కల మండల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున క్యాంపు కార్యాలయం చేరుకున్నారు. మధ్యాహ్నం 3.00గంటల నుండి ప్రారంభమైన ప్రజాదర్బార్ రాత్రి 9.00గంటలకు పైగా నిర్వహించారు. ఇలా ఎంపీ అవినాష్‌రెడ్డి కార్యకర్తలు, ప్రజలతో బిజీబిజీగా గడిపారు. దీంతో ఊరిలో ఎంపీ.. ఊరి బయట సీబీఐ అధికారులు ఉన్నట్లు అయింది. దీంతో పులివెందులలో ఏ నిమిషయానికి ఏం జరుగుతుందోనని ప్రజల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది.

**దస్తగిరి భద్రతపై ఆరా తీసిన సీబీఐ:** వివేకా హత్యకేసులో అప్రూవర్‌గా మారిన ప్రధాన నిందితుడు దస్తగిరి ఇంటికి సీబీఐ అధికారులు మంగళవారం చేరుకుని భద్రతపై ఆరా తీశారు. ఈ మధ్యకాలంలో ఈ కేసుకు సంబంధించిన కీలకమైన ఇంటర్వ్యూలు, పత్రికల్లో దస్తగిరి ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎవరినుంచైనా బెదిరింపులువచ్చాయా అని దస్తగిరిని, ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎవరినుంచైనా బెదిరింపులు వచ్చినా భద్రత విషయంలో అనుమానం కలిగినా వెంటనే తమ దృష్టికి తేవాలని, తగిన భద్రతను కల్పించేలా చేస్తామని సీబీఐ అధికారులు భరోసా ఇచ్చినట్లు తెలిసింది.

# అంతా దోపిడి రాజ్యమే

రన్నారు. ఒక వ్యక్తికి క్యాన్సర్ వస్తే ఆ కుటుంబం మొత్తం సర్వనాశనం అవుతుందని ఈ సైకో వల్ల రాష్ట్రం మొత్తం నాశనమవుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు టిడిపితోనే సాధ్యమని, 2024లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వెతికి మరి శిక్షిస్తామని తెలిపారు.

# దేశాన్ని కాపాడుకుందాం

తెల్చుకోవాలన్నారు. బీజేపికి వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులతో దేశ ఐక్యత కోసం భారత రాజ్యాంగం రక్షణ కోసం గిరిజన హక్కులు చట్టాలు రక్షణ కోసం భవిష్యత్తులో పోరాటానికి పార్టీ ముందుంటుందని తెలిపారు. కాగా కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్యఅతిధి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన అభివృద్ధి కోసం బీజేపీ రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో విద్యా, వైద్యం, మౌళిక సమస్యలు పరిష్కారం చేయకుండా హైవే రోడ్డు నిర్మాణం వలన గిరిజనులు అభివృద్ధి సాధ్యం కాదన్నారు. మారుమూల ప్రాంతంలో వైద్యం పొందాలంటే డోలిమోత తప్పడం లేదన్నారు. గిరిజన యూనివర్సిటీ నిర్మాణం వలన గిరిజనులకు ఉచిత చదువులు అందించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం పర్యాటకం పేరుతో విస్తరణ చేస్తుందని దీనివలన గిరిజన నిరుద్యోగ యువతకు ఎటువంటి ఉపయోగం లేదని చెప్పారు. గిరిజన హక్కులు చట్టాలు కోసం అనేక పోరాటాలు జరిగిన సంఘటన ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సీపీఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ బోయ వాల్మీకులకు ఎస్టీ జాబితాలో కలిపి గిరిజనులకు ఉన్న శతశాతం రిజర్వేషన్ తొలగించే కుట్ర జరుగుతుందని హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేసి ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు నిలువ నీడ లేకుండా చేయడానికి కుట్ర చేస్తున్నట్లు చెప్పారు. పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన ప్రాంతంలోనే ఉన్నటువంటి ఆదివాసులకు ఎటువంటి పరిహారం ఇవ్వకుండా నిర్వాసితులుగా మార్చారని తెలిపారు. ఈ ముంగింపు బహిరంగ సభకు సీపీఎం పార్టీ జిల్లా నాయకులు వి. ఉమామహేశ్వరరావు, బి.సన్నిబాబు, వివి జయ కిండంగి రామారావు, బోనంగి చిన్నయ్య పడాల్, కే.త్రినాథ్ పొద్దు బాలదేవ్, సుంకర మెట్ట సర్పంచ్ గెమ్మెలి, చిన్నబాబు, భీమరాజు, ఎస్.హైమావతి, టోకరు సర్పంచ్ కె.మోస్య, పి.రామన్న, ముంచంగిపుట్టు వైస్ ఎంపీపీ సత్యనారాయణ, జె.భగత్ రామ్, సూరిబాబు, టి.జోషి, అనంతగిరి సర్పంచ్ రూతు, నాగులు, బుజ్జిబాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మన్‌కీబాత్‌కు 100 కోట్ల వీక్షకులు

తెలిపారు. 2014 అక్టోబరు మూడవ తేదీనుంచి ప్రారంభించిన ఆకా శవాణి మన్‌కీబాత్‌కార్యక్రమం నిర్విరామంగా ప్రతి నెల చివరి ఆదివారం కొనసాగిన సం గతి తెలిసిందే. ఈ నెల 30వ తేదీ శతాధిక మన్‌కీబాత్‌కార్యక్రమం ప్రసారం కానుంది. ఇందుకు సంబంధించి ఉత్తర, దక్షిణ, తూరు, పశ్చిమ ప్రాంతాలనుంచి డేటా సేకరించినట్లు ఐఐఎం వెల్లడించింది. ఒక్కొక్క జోన్‌కు కనీసం 2500 మందినుంచి స్పందనలను సేకరించారు. 23కోట్లమంది ఈ మన్‌కీబాత్‌ను రెగ్యులర్‌గా వీక్షించారని, 41కోట్లమంది సందర్భానుసారం వీక్షించినట్లు తేలింది. 65శాతం మంది హిందీ వెర్షన్ చూసారు. 18 శాతం మంది ఇంగ్లీషుప్రసారంచూసారు. 86 వృత్తుల్లోని వారు 64శాతం మంది వీక్షించినట్లు తేలింది. అసంఘటిత రంగం, స్వయం ఉపాధి రంగం మాత్రమేకాకుండా విద్యార్థుల్లోకూడా 23శాతం మంది మన్‌కీబాత్‌ను వీక్షించారు. విద్యావేత్తల్లో అంటే ఉపాధ్యాయులతోసహ తొమ్మిదిశాతం, గృహిణులు నాలుగుశాతం వీక్షించినట్లుతేలింది. పదోతరగతి చదువుతున్న విద్యార్థులు 18.87శాతం, అండర్‌గ్రాడ్యుయేట్లు 31.42శాతంమంది వీక్షించినట్లు సర్వేలో తేలింది. పట్టభద్రులు 13.20శాతం, 16.21శాతం మంది పోస్టుగ్రాడ్యుయేట్లు మన్‌కీబాత్‌ను వీక్షించినట్లు తేలింది. తాము టివిలో చూసామని 44.7శాతం మందిచెప్పారు. 37.6శాతంమంది మొబైల్‌లోచూసామన్నారు. 17.6శాతం మంది రేడియోలోచూసామని చెప్పారు. 19నుంచి 34 ఏళ్లలోపువారు 62శాతంమంది ఉంటే 3.2శాతంమంది 60 ఏళ్లకుపైబడినవారున్నారు.

# పోలవరం కుడి కాల్వలో తవ్వకాలు!

భారీగా తవ్వినమట్టిని అక్రమంగా తరలిస్తున్నారనే అభియోగించారు. దీనిపై ఎన్ని ఫిర్యాదులు చేసిన జలవనరులశాఖ స్పందించడంలేదని ఆరోపించారు. కుడి కాల్వలో అక్రమ తవ్వకాలను నియంత్రించాలని పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌పై గతంలో విచారించిన హైకోర్టు ధరా ్మసనం కుడికాల్వలో తవ్వకాలను నిలిపివేయాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని జలవనరులశాఖను కోరింది. ఈ నేపథ్యంలో కోర్టు కుడికాల్వలో తవ్వకాలు ఆపాలని ఆదేశించినప్పటికి కాల్వలో తవ్వకాలు జరుగుతున్నాయంటూ పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి మంగళవారం కేసు విచారణ సందర్భంలో తీసుకుని వెళ్ళారు. అందుకు సంబంధించిన దృశ్యాలను ఆధారాలుగా కోర్టుకు పిటిషనర్ చూపించారు. వాటిని పరిశీలించిన అనంతరం కుడికాల్వలో కోర్టు ఆదేశాలున్నప్పటికి, తవ్వకాల కొనసాగింపు జరుపడం సరికాదని ఈ హైకోర్టు జలవనరుల శాఖపై మండిపడింది. వ్యవహారంలో జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్ ఇంజనీర్ వ్యక్తిగతంగా కోర్టు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

26-4-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె అశ్వని
షష్ఠి ఉ.10-58; పునర్వసు పూర్తి
వర్జ్యం సా.05-16 ల 07-01
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. ప్రయాణ సూచన.

**వృషభం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**మిథునం:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కర్కాటకం:** వ్యాపారులకు లాభదాయకం. వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ అధికం.

**సింహం:** శుభ కార్యాలకు అనుకూలం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**కన్య:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది.

**తుల:** చర్చలు ఫలిస్తాయి. కుటుంబ సమస్యలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**ధనస్సు:** తీర్థ యాత్రలు చేస్తారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** తీర్థ యాత్రలు చేస్తారు. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. మొండి బకాయిలు వసూలవుతాయి.

**మీనం:** రుణాలు తీరుస్తారు. కుటుంబ గౌరవం ఇనుమడిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నాయీబ్రాహ్మణులకు త్వరలో ఎంఎల్‌సిగా అవకాశం

## ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీలకు నిజమైన న్యాయం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాతే జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.నాయీ బ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని నిలిపిన ఘనత జగనేదన్నారు.దేవాలయాల పాలకమండళ్లలో వారికి అవకాశం కల్పించారన్నారు.త్వరలోనే వారికి చట్టసభల్లో అవకాశం దక్కుతుందన్నారు.నాయీ బ్రాహ్మణులకు అతి త్వరలో శాసనమండలిలో స్థానం లభిస్తోందన్నారు.మంగళవారం నాయీ బ్రాహ్మణుల కృతజ్ఞతా సభలో సజ్జల మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో జరిగిందంతా నీచ రాజకీయమన్నారు.సీఎం జగన్ నిరంతరం బీసిల సంక్షేమం గురించే ఆలోచిస్తారన్నారు.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయిం బర్స్‌మెంట్‌ను తెచ్చి అందరికి న్యాయం చేసారన్నారు. తరువాత వచ్చిన చంద్రబాబు ఆ పథకాలను నిర్వీర్యం చేసారన్నారు.మళ్లీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాతనే ఆ పథకాలను అందుబాటులోకి వచ్చాయన్నారు.బీసీల కులాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసార న్నారు.సామాజికంగా వారికి తగిన గుర్తింపును కలిగించా రన్నారు. ప్రభుత్వంలో బీసీలకే అత్యధిక మంత్రుల స్థానాలు కల్పించారన్నారు.బీసీల వర్గాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకుని వచ్చారు.ఆలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు సమున్నత స్థానం కల్పించారన్నారు.వారి సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నారు.ఈ సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, జోగి రమేష్, వెల్లంపల్లి వేణుగో పాలకృష్ణలు మాట్లాడుతూ బీసి డిక్లరేషన్‌ను ప్రకటించి, అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌దన్నారు.ఆయన బీసీల కోసం ఏ సంక్షేమ పథకాలను అమలు చేస్తానని ప్రతిపక్షంలో అవి చేసారన్నారు. కులవృత్తికారుల సంక్షేమానికి అండగా నిలిచిన ఘనత జగన్‌దన్నారు. జగనన్న చేదోడు కింద ప్రతి ఏటా వృత్తికార్మికులకు రూ.10వేలప్పున సాయం అందించడం, ఆలయాల్లో పని చేసే వారికి రూ.20వేల వేతనం ఇవ్వడం జరి గిందన్నారు.చంద్రబాబు బీసీల ద్రోహి అని వారన్నారు. బీసీల తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు మాట్లాడా ర న్నారు.ఇప్పుడుబీసీలపై కపట ప్రేమను ఒలకబోయా లని ప్రయత్నిస్తున్నారన్నారు.ఆయనకు బీసీలంటే ఇప్పటికి గౌరవంలేని స్థితి ఉందన్నారు.సీఎం జగన్ బీసీలకు ఉపముఖ్యమంత్రి పదవితో పాటు మంత్రివర్గం లో మెజార్టీ అవకాశం కల్పించారన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ బీసీలతో సహా అన్ని వర్గాల సంక్షేమానికి అమలుచేస్తున్న పథకాలుప్రజాదరణ పొందాయన్నారు. అర్హత పొంది లబ్దిలభించని వారిని గుర్తించేందుకు నేరు గా గడప,గడపకు కార్యక్రమం ద్వారా మంత్రులను, ఎంఎల్‌ఎలను పంపుతున్న ఘనత సీఎం జగన్ దక్కిం దన్నారు.నిరంతరం ప్రజాభ్యున్నతి సీఎం జగన్ తపి స్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అనంతబాబు కేసును సిబిఐకి అప్పగించండి

### హైకోర్టులో హతుడి తరపు న్యాయవాది పిటిషన్

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ అనంత్‌బాబుపై హత్యకేసు విచారణ మంగళవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది.ఈ సందర్భంలో ఈ కేసును సీబీఐకి అప్పగించాలని హతుడు సుబ్రహ్మణ్యం తరపు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్‌పై పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసులో తన విచారణా కాలను పరిశీలించినప్పుడు కేసును పక్కదోవ పట్టించేందుకు ప్రభుత్వం ప్రభా వం చూపుతుందనే అభియోగాన్ని జడ శ్రావణ్‌కుమార్ చేసారు.జడ శ్రావణ్ పిటిషన్‌కు ప్రభుత్వం కౌంటర్‌దాఖలు చేసింది. సిబీఐ విచారణకు ఇప్పే అం శంలో తన వాదనలు వినాలంటూ ఎమ్మెల్సీ అనంత్‌బాబు ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసారు.తెలుపు అనంతబాబు ఈకేసులో వాదనలు వింటానని హైకోర్టు స్పష్టంచేసింది.ఎమ్మెల్సీ అనంతబాబు తన కారుడ్రైవర్ సుబ్రహ్మణ్యం నిర్మానుష్య ప్రాంతంలో హత్య చేసి, ఆతన్ని ఆయనే కారులో తీసుకుని వచ్చి ఇంటి దగ్గర పోసేసినని హతుని భార్య,కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ కేసు విచారణ ప్రస్తుతం హైకోర్టులో జరుగుతోంది.



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి

## మహిళా సంఘాల లావాదేవీలు పారదర్శకంగా ఉండాలి

### డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎడి జ్యోతి

**శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** సమాజంలో ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న మహిళా సంఘాల లావాదేవిలు,రుణ సదుపాయాలు పారద ర్శకంగా ఉండాలని డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎడి జ్యోతి అన్నారు. మంగళవారం తిరుపతి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సారధ్యంలో మండలంలోని వైయస్‌ఆర్ క్రాంతిపథకం-స్త్రీశక్తి భవనంలో 11 మండలాలకు చెందిన ఎపియంలు,సిసిలు,విఓలకు లోకోస్ యాప్‌పై మూడు రోజుల శిక్షణా శిబిరానికి ఆమె ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మహిళా సంఘ సభ్యులకు దిశ నిర్దేశం చేసారు.మహిళా సంఘాల ఆర్థిక లావాదేవిలు ఇన్నాళ్ళు బుక్‌ల ద్వారా నిర్వహించారని అయితే రాబోవురోజుల్లో ఆర్థిక లావాదేవిలన్ని ఆన్‌లైన్ పద్దతిలో మొబైల్ బుక్ కిపింగ్ యాప్ నందు నమోదు చేయటంలో దేశంలో మన రాష్ట్రం ఆదర్శంగా ఉన్నామని వివరించారు. ఈ మంచి పేరును ఇంకా విస్తృతపరచుకొని ప్రపంచ చరిత్రలో నిలవాలని పిలుపు నిచ్చారు.లోకోస్ యాప్ ద్వారా దేశం మొత్తం మీద ఒకేవిధానం అవలంభించటం జరుగుతుందన్నారు.దీనిని ప్రతి మండలం నుంచిశిక్షణకు హాజరైన ఇద్దరువిఓలు మీ మండలంలోని అందరు విఓఏలకు లోకోస్ యాప్ పై సమర్థవంతంగా శిక్షణ ఇచ్చి ఇందులో లావాదేవిలు నమోదు చేయటంలో మన జిల్లా దేశంలోనే మొదటిస్థానం నిలిచేలా చేయాలని సూచించారు.

**సబ్సీడీ స్కీంలు ఎక్కువ మందికి అందేటట్లు చూడాలి:** నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లబ్దిదారులకు రక రకాల పథకాలు సబ్సీడీ స్కీములు అందజేస్తున్నారని వాటి మీద అవగాహన కలిగి ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి అంద జేసేందుకు అవగాహనకల్పించాలని జ్యోతి సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఐబిడిపిఎం మాధవి, చేయూత డిపివం వనజాక్షి, ఏరియా కో ఆర్డినేటర్ డాక్టర్ పి.డాంగేయాదవ్, ఎపియం మునెయ్య 11 మండలాల ఎపిఎంలు, సిసిలు, యస్‌సిసిసిలు విఓఏలు పాల్గొన్నారు.

# అన్యాయాన్ని నిలదీయలేని స్థితిలో ఎంపిలు



## కాంగ్రెస్ నాయకుడు కెవిపి రామచంద్రరావు

### జగన్, చంద్రబాబు, పవన్ ఎందుకు తమ పార్టీలను బిజెపిలో విలీనం చేయడంలేదు

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పార్లమెంటు సభ్యులు ఒక అన్యాయాన్ని నిలదీయలేని స్థితిలో ఉండటాన్ని గమనించి తెలుగు వాడిగా సిగ్గుపడుతున్నానని మాజీ ఎంపీ,కాంగ్రెస్ సీనియర నాయకుడు డాక్టర్ కెవిపి రామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేసారు.జగన్,పవన్, చంద్రబాబులు ఎందుకు తమ,తమ పార్టీలను బీజేపీలోవ విలీనం చేయడం లేదో అర్ధం కావడంలేదన్నారు.విజయవాడలో ఏపీపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అధ్యక్షతన జైభారత్ సత్యాగ్రహ్ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా విజయవాడలో కేవీపీ రామచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటువంటి రాజకీయ దుస్థితి ఉంటుందని ఊహించలేదన్నారు.రాష్ట్రంలో ఎన్నికబుర్లు చెప్పినా వైకాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం,జనసేనలు బిజెపీ గూటి పక్షులన్నారు.అందుకే పార్లమెంటు ఉభయ సభల్లో 36మంది సభ్యుల బలం ఉన్న వైకాంగ్రెస్ పార్టీ,టీడీపీలు మోడీ,అమిత్‌షాల అప్రజాస్వామిక విధానాలపై నోరు మెదపని దుస్థితి ఉందన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలనుకున్నారన్నారు.ఆయన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రులుగా,ఇతర పదవుల్లో ఉంటే ఆత్మసంతోషించదని,రాహుల్ ప్రధానిగా బాధ్యతలు చేపడితేనే ఆనందపడుతుందన్నారు.రాజ్యసభలో రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం పనిచేసానని గుర్తుకు చేసుకున్నారు.రాహుల్ పార్లమెంట్‌లో చేసిన ప్రసంగాల్లో ఎలాంటి వివాదాలు ఇప్పటివరకు లేవన్నారు.రాహుల్‌పై ఇప్పుడు కక్షకు ప్రసంగంలో ఆదాని ఆస్తులమీద చేసిన వ్యాఖ్యలే కారణం అన్నారు.ఆదానీపై రాహుల్ ప్రసంగాలను తొలిగించడం చీకటి రోజుగా కెవిపి వ్యాఖ్యానించారు.మమత బెనర్జీ, స్టాలిన్, కేసీఆర్‌వంటి సీఎంలు తలుచుకుంటే ప్రధాని నరేంద్రమోడీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయగలరన్నారు.రాహుల్ సభ్యత్వాన్ని తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## 27న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

### పారదర్శకత కోసం అభివృద్ధి కమిటీ నియామకం


అభివృద్ధి కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందిస్తున్న ఎంఎల్‌ఏ బియ్యపు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్నప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాల భూమి పూజలను వైష్ణవ ఆగమ సిద్ధాంతం ప్రకారం ఈ నెల 27న నిర్వ హించుటకు నిర్ణయించినట్లు ఆలయాధికారి వికెసాగర్‌బాబు ప్రకటించారు. పురాతనమైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయం శిధిలమైంది. రాళ్ళు,కట్టడాలు కాలం చెల్లినట్లు గుర్తించిన దేవాదాయశాఖ స్థపతి కొత్త ఆలయంనిర్మించాలని సూచించారు.ఈ మేరకు రూ.4.కోట్లతో నిర్మించుటకు దేవస్థానం నిర్ణయించిందని వివరించారు.ఈ పనులకు సంబంధించి పలు వివాదాలు చోటు చేసుకోవటంతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి జీర్ణోద్దారణ పనులు పర్యవేక్షించుటకు ప్రత్యేకంగా అభివృద్ధి కమిటిని నియమించారు. ఈ కమిటి పరిపాలనా బాధ్యతలను ఆర్యవైశ్యులు,వ్యాపార రంగంలో నిష్ణాతులైన యువకులకు అప్పగించారు.

**వరదరాస్వామి అభివృద్ధి కమిటి ఇదే:** సోమవారం ప్రసన్న వరదరాజస్వామి ఆలయానికి నూతనంగా అభివృద్ధి కమిటిని నియమించారు.అభివృద్ధి కమిటి చైర్మెన్‌గా సుబ్బరామగుప్తా (అరుణామెడికల్స్ రాము) వైస్‌చైర్మెన్‌గా సురేంద్రబాబు అనే చిట్టి (హిందూస్థాన్ లివర్ లి.డీలర్) కమిటి సభ్యులుగా లీలా కుమార్, డిష్ ధర్మయ్య, కోళ్ళూరు జయ, ఇందిరా, మాతయ్య,కరుణాకర్, అంజూరు వెంకటేష్‌బాబు, బాలసుబ్రమణ్యం యాదవ్, దామోదర్‌రెడ్డిలను ఖరారు చేసినట్లు ఎంఎల్‌ఏ కార్యాలయం ప్రకటించింది.

# అట్టహాసంగా ఉగాది పురస్కారాలు

## తెలుగు, సంస్కృత అకాడెమీ ఆధ్వర్యంలో నిర్వహణ

### ఏడుగురు ప్రముఖులకు ప్రదానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్25, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమి నిర్వహించిన 2023 ఉగాది పురస్కారాల వేడుక అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖా మంత్రి తానేటి వనిత పాల్గొన్నారు. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు, సంస్కృత అకాడమీ నిర్వ హిస్తున్న ఈ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అకాడమీకి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ముఖ్య మంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యతిస్తున్నారని పేర్కొన్నారు. వెయ్యి రూపాయలు దాటిన వైద్యాన్ని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చి వైద్యానికి అయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వం చెల్లించే చట్టాని తీసుకొచ్చారని అన్నారు. ఇది ఎంతో ఆహ్వానించదగిన విషయమని రాష్ట్ర అభ్యున్నతికి సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా జరిగిన ఈ పురస్కారాల వేడుకకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. తెలుగు, సంస్కృత అకాడమీ చేపట్టిన కార్యక్రమాల నిర్వహణకు వర్సిటీ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. వర్సిటీలోని తెలుగు, సంస్కృత విభాగాలను కూడా అకాడమీలో భాగస్వామలును చేయాలని కోరారు. అకాడమీ అధ్యక్షురాలు డా॥నందమూరి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమికి చెందిన నిధులను సాధించుకోవడంలో అధికారుల కృషి అభినందనీయం అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డివిద్య, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని అన్నారు. వైద్యంలో ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు ఉత్తమసేవలు అందిస్తుందన్నారు. అకాడమీ ఆధ్వర్యంలో ఇటువంటి ఎన్నో పురస్కార కార్యక్రమాలను నిర్వమించి వివిధ రంగాలలోని ప్రముఖులను సత్కరిస్తున్నామన్నారు. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. ఈ సమయంలో అకాడమీ కూడా శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధి చెందాలని అభిలషించారు. రానున్న రోజుల్లో సైన్స్ పై అవగాహన కార్యక్రమా లను అకాడమి నుంచి నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది ఏడు ప్రత్యేక రంగాలకు చెందిన ప్రముఖులను గుర్తించి, వారి సేవలను కొని యాడుతూ ఉగాది పుర స్కారాలు అందజేస్తున్నామన్నారు. అకా డమీ డైరెక్టర్ వి.రామ కృష్ణ మాట్లాడుతూ విజభన తర్వాత పూర్తి స్థాయిలో కార్యక లాపా లు ప్రారంభించి, పోటీ పరీక్షలకు, టెట్, బి.ఎడ్, డిగ్రీ విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను సకాలంలో ముద్రించి విడుదల చేస్తోందన్నారు. త్వరలో ఈ పుస్తకాలను ఆన్‌లైన్‌లో విక్రయించడం ప్రారంభిస్తామని తద్వారా మారు మూల ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు సైతం పుస్తకాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అనంతరం పురస్కార గ్రహీతల సన్మానించి పుం స్కారాలు అందజేశారు.



పురస్కార గ్రహీతలతో హోంమంత్రి తానేటి వనిత, లక్ష్మీపార్వతి, ఎఎన్‌యు విసి రాజశేఖర్

**పురస్కార గ్రహీతలు:** విద్యా,శాస్త్ర సాంకేతిక రంగం- పి.గోపీకృష్ణ, వైద్య రంగం- డా॥ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే, లలిత కళలు- పసుమర్తి పావని, జానపద, నాటకరంగం- కురటి సత్యంనాయుడు, వ్యవసాయ రంగం- వి. గోపీచంద్, సేవారంగం- మాదిరెడ్డి కొండారెడ్డి, ప్రత్యేక విభాగం (చిత్రకళ)- ఆర్.సుభాష్‌బాబు.

## జగన్ జైత్రయాత్రను ఎవరూ అడ్డుకోలేరు

### వైఎస్సార్సీ ఎంపి గోరంట్ల మాధవ్

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమపథకాలు అందుతున్నాయని, గత నాలుగేళ్ళలో ఈ రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని వైసిపి ఎంపి గోరంట్ల మాధవ్ తెలిపారు.రాష్ట్రంలో ప్రతిపక్ష తెలుగుదేశం నాయకులు లోకేష్ పాద యాత్రచేసినా, చంద్రబాబు బస్సు యాత్ర చేసినా సిఎం జగన్ జైత్రయాత్రను ఎవరూ అడ్డుకోలేరన్నారు. అవినీతికి కేరాఫ్ చంద్రబాబు అని, 2024 తరువాత టిడిపి ఉండదన్నారు. టిడిపిలో లోకేష్ ఎక్స్‌ట్రా ప్లేయర్‌అని, సర్పంచ్‌గా కూడా గెలవకుండానే మంత్రి అయ్యాడని విమర్శించారు.2019లోనే జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు దీవించారని, 151 సీట్లిచ్చి తమ నాయకుడుగా గెలిపించారన్నారు. మళ్ళీ చరిత్ర తిరిగరాస్తామన్నారు. మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఎంపి గోరంట్ల మాధవ్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.




## అక్షయక్షేత్రానికి యేటా రూ.15లక్షలు టిటిడి ఆర్థిక సహాయం

### మానసిక వికలాంగులు, ప్రత్యేక అవసరాలున్నవారికి మెరుగైన సేవలు

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తరపున తిరుపతికి సమీపంలోని రేణిగుంటలో ఉన్న అక్షయక్షేత్రం మానసిక వికలాంగుల,ప్రత్యేక అవసరాలున్న పునరావాస కేంద్రానికి 15లక్షలు రూపాయలు ఆర్థిక సహాయం పునరుద్దరించేందుకు కృషి చేస్తామని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. రేణిగుంట వద్ద ఉన్న అక్షయక్షేత్రానికి టిటిడి తమవంతు సహాయంగా ఏటా 15లక్షలు ఆర్థికంగా ఆదుకునేది. కరోనా ప్రబలినప్పటి నుంచి ఈ సహాయాన్ని ఆపివేసింది. మళ్ళీ ఈ క్షేత్రంలో పరిస్థితులను పరిశీలించి టిటిడి ఇఒకు నివేదిక అందిస్తామని, ఆర్థిక సహాయం పునరుద్దరణకు సంబంధించి ఇఒ నిర్ణయం తీసుకుంటారని వివరించారు. రామచంద్రాపురం మండలంలోని దుర్గసముద్రం, రేణిగుంటలో ఉన్న అక్షయక్షేత్రాల మానసిక వికలాంగుల పునరావాసకేంద్రం, ప్రత్యేక అవసరాలు కల వారి సేవా కేంద్రాలను మంగళవారం టిటిడి డిఇఒ భాస్కర్‌రెడ్డి, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, బాలమందిరం ఎఇఒ అమ్ములుతో కలసి జెఇఒ సదాభార్గవి సందర్శించారు. సేవలు పొందుతున్న వారిని చూశారు. కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తిరుమల,తిరుపతిలోని మానసిక వికలాంగులు, ప్రత్యేక అవసరాలున్నవారిని ఈ కేంద్రాలకు తరలించి అవసరమైన సాయం అందిస్తున్నామన్నారు.

# 28,29న తిరుమలకు రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రాల సందర్శనతోబాటు తిరుపతిలోని ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి ఛాన్సెలర్ హోదాలో హాజరుకావడానికి రాష్ట్ర గవర్నర్ జస్టీస్ ఎస్.అబ్దుల్‌నజీర్ తొలి సారిగా 27వ తేదీ సాయంత్రం తిరుపతికి చేరుకుంటారు. 28,29తేదీల్లో రెండురోజులు తిరుపతి, తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగే స్నాతకోత్సవంలో పాల్గొని గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేస్తారు. 27వతేదీ మధ్యాహ్నం 3గంటలకు కడప జిల్లా ఒంటిమిట్ట టిటిడి గెస్టుహౌస్‌నుంచి రోడ్డు మార్గంలో 5గంటలకు తిరుపతికి చేరుకుంటారు. 28వతేదీ ఉదయం తిరుపతి పద్మావతి అతిధిగృహం నుంచి మహతి ఆడిటోరియంకు వెళతారు. స్నాతకోత్సవం అనంతరం మధ్యాహ్నం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. సాయంత్రం 4.30గంటలకు తిరుపతి నుంచి తిరుమలకు విచ్చేస్తారు. రాత్రికి తిరుమలలో బసచేయనున్న గవర్నర్ జస్టీస్ నజీర్ 29వతేదీ ఉదయం 7గంటలకు ఆలయం వద్దకు చేరుకుని శ్రీవేంకటేశ్వరుని దర్శించుకుంటారు. తిరిగి పద్మావతి అతిధిగృహం చేరుకుని అల్పాహారం స్వీకరించి రోడ్డు మార్గంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకుని ఉదయం 10.25గంటలకు విజయవాడకు బయలుదేరి వెళతారు. రాష్ట్రగవర్నర్ తొలిసారి తిరుపతి, తిరుమల పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం, టిటిడి అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.



## 30నుంచి పద్మావతి పరిణయోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగాఆవిర్భవించారని, భూలోకంలోకి వచ్చిన తరువాత వేటాడుతూ నారాయణపురంలోని పద్మావతిని చూడటం,ఆమెను వరించడం వంటి ఘట్టాలు తెలియజేస్తూ ఏడుకొండలపై పద్మావతి పరిణయోత్సవాలను వైశాఖ మాసంలో నవమి,దశమి, ఏకాదశి ఘడియల్లో మూడురోజులు వైభవంగా జరిపిస్తారు. వైశాఖామాసంలో ఏప్రిల్ 30వతేదీ నుంచి మే 1వతేదీవరకు పద్మావతిపరిణయోత్సవాలు తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలోని కల్యాణవేదికపై జరిపిస్తారు.తొలిరోజు స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఉద్యానవనంలోని కల్యాణవేదికకు చేరుకుంటారు. మలయప్పస్వామివారు గజవాహనంపై, అమ్మవార్లుపల్లకీలో, రెండవరోజు అశ్వవాహనంపై,మూడవ రోజు గరుడవాహనంపై కల్యాణానికి వేంచేస్తారు.ఇక్కడ ఆలయఅర్చకులు, అధికారులు స్వామి అమ్మవార్లకు ఎదుర్కోలు,పూలబంతులాటలు, కల్యాణ ఘట్టం, ప్రసాద నివేదన చేస్తారు.అనంతరం అక్కడనుంచి తిరిగిస్వామివారు ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా మూడురోజులు ఆలయంలో ఆర్జిత సేవలు రద్దుచేశారు.

# హృదయనేత్రంతో వెంకన్న దర్శనం

## టిటిడి ఏర్పాట్లపై అంధులు,దివ్యాంగులు ఆనందం

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** చూపులేకపోయినా మనోకాంక్షతో పవిత్ర హృదయ నేత్రాలతో ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శించుకున్నారు 160మంది అంధులు. అంతేగాక వివిధ రకాలుగా దివ్యాంగులుగా ఉన్న వాళ్ళు తమలోని లోపాన్ని మరచిపోయి ఏకంగా ఆలయంలోనికి చేరుకుని తిరుమలేశుని వీక్షించారు. మంగళవారం ఉదయం చెన్నై స్థానిక ఆలయ సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి సహకారంతో రాజస్థాన్ యూత్ అసోసియేషన్ , చెన్నై ఫుడ్‌బ్యాంకు ఆధ్వర్యంలో 1008మంది అనాధలు, అంధులు,దివ్యాంగులు తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించు కున్నారు.వీరిలో 160మంది అంధులు,100మంది దివ్యాంగులు, 108 మంది వృద్ధులు, 50మంది మానసిక వికలాంగులు,అనాధలు ఉన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సూచనలతో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ,విజిఒ బాలిరెడ్డి స్వామివారి దర్శనం చేయించి సకలసౌకర్యాలు కల్పిం చారు. వీరిలోఎక్కువమంది మొదటిసారిగా ఏడుకొండలస్వామిని దర్శించుకునిపులకించారు. చక్కటిదర్శనం కల్పించినందుకు టిటిడికి కృతజ్ఞతలు తెలిపారు.





## వెంకన్న బ్రహ్మోత్సవాల తరహాలో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర

**తిరుపతి,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అంగరంగవైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాల తరహాలో స్వామివారి చెల్లెలు తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాలను (వారంరోజులు)జరిపించేందుకు తిరుపతి నగరం సిద్ధమైంది. ఇందుకు స్వయంగా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలక మేయర్ డాక్టర్ ఆర్.శిరీష,ఉపమేయర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్‌రెడ్డి, కమిషనర్ హరిత స్వయంగా అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులు. మహా కుంబాభిషేకం పనులు, జాతర ఉత్సవాలు జరిపించేందుకు కార్యాచరణ సిద్ధంచేశారు. అమ్మవారి జాతర, మహాకుంబాభిషేక ఉత్సవాలకు సంబంధించి మంగళవారం గంగజాతర పోస్టర్లు ఆవిష్కరించారు. రాయలసీమ జిల్లాల్లోనే తిరుపతి తాతయ్యగుంట గంగమ్మజాతరను ఎంతో వేడుకగా జరిపించేందుకు తిరుపతి వాసులు కదలిరావాలని, భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గత ఏడాది గంగమ్మజాతరను ప్రత్యేకంగా నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారు. ఈ ఏడాది రాష్ట్రప్రభుత్వం కూడా రాష్ట్రపండుగగా నిర్వహించేందుకు సమాయత్తమైంది. సహాకారం అందించింది. తిరుపతి నగరానికి ముందుగానే జాతర కళ సంతరించుకుంది.

## పొగాకు చెక్కుల లారీ బోల్తా: ఆరుగురికి గాయాలు

**అద్దంకి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** అద్దంకి మండలంలోని శ్రీనివాసనగర్ సమీపంలో మంగళవారం తెల్లవారజామున జరిగిన ప్రమాదంలో 6గురు రైతులకు గాయాలయ్యాయి. అందిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా బోల్లాపల్లి మండలం కనమలచెరువు గ్రామానికి చెందిన 6గురు రైతులు పొగాకు చెక్కులను వేసుకొని అద్దంకి వైపు వస్తుండగా నార్కెట్ పల్లి - మేదరమెట్ల రహదారిపై అద్దంకి మండలంలోని శ్రీనివాసనగర్ వద్ద వాహన టైరు పంచరై అదుపు తప్పి డివైండర్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో వాహనం రోడ్డుపై అడ్డంగా పడిపోయి ఆరుగురికి గాయాలు అయ్యాయి. వీరిలో ఒకరికి తీవ్ర గాయాలు కాగ, మరో ఐదుగురుకి కూడ గాయాలయ్యాయి. 108 వాహనంలో క్షతగాత్రులను అద్దంకి వైద్యశాలకు తరలించి ప్రాధమిక చికిత్స అనంతరం పల్నాడు జిల్లా నరసరావు పేటలోని ఒక ప్రవేటు వైద్యశాలకు తరలించారు. గాయపడిన వారిలో కుంభా చినపోలయ్య, కొండవీటి అంజయ్య, మర్రి వెంకయ్య, కంభంపాటి మోషే, ఉన్నారు. మరో ఇద్దరు రైతుల పేర్లు తెలియాల్సి వుంది.

# కోటి కుటుంబాలను కలిసిన గృహసారధులు



**ద్వారకా తిరుమల - ప్రభాతవార్త :** గతంలో రాజకీయాలు ఓ లెక్క. ఇప్పటి రాజకీయాలు ఓలెక్క. ఎమ్మెల్యే గానీ, ఎంపిపి గానీ ఎన్నికయ్యాక ప్రజలను కలవాలంటే బహుశా మళ్లీ ఏదో ఓ ఎన్నికలు రావాల్సిందే కానీ ఇప్పటి పరిస్థితివేరు. నిత్యం ఏదోఒక కార్యక్రమంతో మంత్రైనా శాసన సభ్యుడైనా ప్రజల ముంగిట ఉండాల్సిందే. ఇంతవరకు మా నమ్మకం జగనన్నే కార్యక్రమంలో భాగం గా 15 రోజుల్లో కోటి కుటుంబాలను కలవడం జరిగిందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ద్వారకా తిరుమలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మండలంలోని మంగళవారం బుట్టాయిగూడెం గ్రామ పంచాయితీలో రైతు భరోసా కార్యక్రమం నారాయణపురం గ్రామ పంచాయితీలో సచివాలయ భవనం, గొల్లపాడులో మినరల్ వాటర్ ప్లాంట్ పనులకు ఆయన ప్రారంభోత్సవాలు జరిపారు. కొన్ని పనులకు పునాదిరాయి వేసారు. రాష్ట్రంలో ఇంతవరకు 79 లక్షల మంది జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విధానాలు సంక్షేమ కార్యక్రమాలపై సంతృప్తి వక్తంచేస్తూ మిస్డ్‌కాల్స్ చేసారన్నారు. వాలంటీర్లు గృహసారధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరైనా సరే ప్రజలను కలిసి ఈ కార్యక్రమం కింద వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు.

వార్త

ప్రతి వ్యక్తి కన్నీటిని తుడవటమే ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం.

-వివేకానంద

# మాటలు కాదు.. చేతలు కావాలి!

'ఇందుగలడందులేడని సందేహం వలదు చక్రి... సర్వోపగతుండెందెందు వెతికి చూసినా అందెందే గలడు'..అన్నట్టు సర్వాంతరయామి ఉన్నాడో లేడో కానీ అవినీతి మాత్రం సర్వత్రా వ్యాపించింది, వ్యాపిస్తున్నది. దేశవ్యాప్తంగా తెలుగురాష్ట్రాలతోసహా అనేకరాష్ట్రాలు పోటీపడి అభివృద్ధి కార్యక్రమాలవైపు నడుస్తూ లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ అభివృద్ధివైపు ముందుకు అడుగులు వేస్తున్న తరుణంలో అవినీతి కూడా అంతకు రెట్టింపుస్థాయిలో పెరుగుతున్నదేమోననే అనుమానం కలుగుతున్నది. దేశవ్యాప్తంగా పురోగాభివృద్ధికి పేద, బలహీనవర్గాల అభ్యున్నతికి ఇప్పటివరకు ప్రభుత్వాలు వెచ్చించిన లక్షలాది కోట్ల రూపాయల్లో దళారులు, అవినీతిపరులైన కొందరు అధికారులు, మరికొందరు రాజకీయనేతల ఖాతాల్లోకి చేరుకున్నాయో తెలియందికాదు. అవినీతి భరతం పడతాం, ఉక్కుపాదంతో అణచివేస్తాం, కూకటివేళ్లతో పెకిలివేస్తామని పాలకులు ఎంతఅరుస్తున్నా మాటలు తప్ప చేతలు లేవని, చేతకానితనాన్ని చాటి చెబుతూ అవినీతి ప్రబలిపోతున్నది. అప్పు తెచ్చుకుంటున్న లక్షలాది కోట్ల రూపాయలతోపాటు ప్రజల నుండి పన్నుల రూపేణ వసూలు చేస్తున్న ధనరాశులు సైతం ఏమేరకు ప్రజలకు ఉపయోగపడుతున్నాయోనన్నది భేతాళప్రశ్నగా మిగిలిపోతున్నది. అవినీతి విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని నాయకులు పదేపదే హెచ్చరిస్తూనే ఉంటారు. మాటలైతే కోటలు దాటుతున్నాయి. పరిస్థితుల్లో అంతగా మార్పులు కన్పించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో అయితే అవినీతి ఊహించని స్థాయిలో పెరిగిపోతున్నది.అసలు కష్టపడకుండా వీలైనంత త్వరగా లక్ష్మీపతులు కావాలనే దురాశ ఇటీవల విపరీతంగా పెరిగిపోవడం కూడా ఇందుకు కారణమవుతున్నది. ముఖ్యంగా కొందరు రాజకీయ నాయకుల్లోనూ, మరికొందరు అధికారుల్లోనూ ఇది మితిమీరడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగి కీలక పదవుల్లో ఉన్న కొందరు అధికారులు, మరికొందరు రాజకీయ నాయకులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవ మర్యాదల గూర్చి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు. రాబోయే ఎన్నికల కోసం రాజకీయ నాయకులు తపన పడుతుంటే వచ్చే ఎన్నికల్లో ఎవరు అధికారంలోకి వస్తారో, తమకు అనుకూలమైన లాభదాయకంగా ఉండే పోస్టింగులు వస్తాయోలేదోననే ఆలోచనలో కొందరు అధికారులు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సిద్ధాంతంతో రెండు చేతుల ఆర్జనకు ఎగబడుతున్నారు. ఇలాంటి ఆలోచనలే వారికి అడ్డమైన గడ్డి తినేందుకు ప్రోత్సహిస్తున్నాయి.దిగజారుతున్న మానవతా విలువలు, పరిస్థితుల పట్ల నిజాయితీపరులైన అధికారుల ఆవేదన మౌనరోదనగా మిగిలిపోతున్నది. నిఘా విభాగాలతోపాటు అవినీతిని నిరోధించేందుకు ఎన్ని శాఖలను ఏర్పాటు చేసినా అక్కడ కూడా నిజాయితీ, సమర్థత, అంకిత భావంతో పనిచేయగలిగిన అధికారులు కరవైపోతున్నారే మోననిపిస్తున్నది. అధికార పార్టీ నేతల పెదవుల కదలికలను బట్టే వారు పనిచేస్తున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. కీలకపదవుల్లో ఉన్న కొందరు అధికారుల అక్రమార్జనపై ప్రాథమిక దర్యాప్తు జరిపి ఆధారాలు లభించినా మరింత ముందుకు వెళ్లేందుకు అనుమతులు అంత సులభంగా రావడం లేదు. ఇలాంటి ప్రభుత్వ చర్యలు అవినీతిపరుల మనోధైర్యాన్ని మరింతగా పెంచుతున్నాయి. ఇందుకు రాజకీయాలు కూడా కొంత కారణం కావొచ్చు. తమ ఉనికిని కాపాడుకునేందుకు రాబోయే ఎన్నికల్లో అవసరమైన ఖర్చుల కోసం అవినీతిపరులైన కొందరు అధికారులను కొందరు రాజకీయ నాయకులు లాభసాటిగా ఉండే పదవుల్లో నియమించుకొని కాపాడు కుంటున్నారు. ఇటీవల రాజకీయ నాయకుల మధ్య కూడా అవినీతి ఆరోపణలు పరాకాష్ఠకు చేరుకున్నాయని చెప్పొచ్చు.అయినా రాజకీయ నాయకుల అండచూసుకొని ఈ అవినీతి అధికారులు బరితెగించిపోతున్నారు. రాజకీయ నాయకులపై ఆరోపణలు వస్తే రుజువు చేయండి, ఉన్న పదవులకు రాజీనామా చేస్తాం, రాజకీయ సన్యాసం చేస్తామంటున్నారు. కానీ అవినీతి రకరకాలుగా ఉంది. అందులో ఒక రకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఈ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణాలు, గత,ప్రస్తుత స్థితిగతులను బట్టి వనరుల తాహతులను బట్టి ఎవరికి వారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకానీ ఫొటోలతోనో, సాక్ష్యాలతోనో రుజువు చేయడం సాధ్యమయ్యే పనికాదు. ముడుపులు ఇచ్చిన వారు తాము ఇచ్చినట్లు, తీసు కున్నవారు తాము తీసుకున్నట్లు చెప్పరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి అధికారులు కొంత కష్టపడాల్సి వస్తుంది. కానీ మరొక రకం అవినీతి ప్రజలందరి ముందు వికృత రూపం ధరించి నాట్యం చేస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఏదిఏమైనా అప్పులతోపాటు అవినీతి కూడా పెరిగిపోతున్నది. ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి అప్పులు తెచ్చుకుంటున్న లక్షలాది కోట్ల రూపాయలు వడ్డీతోసహా ప్రతిపైసా ప్రజలే చెల్లించాల్సి ఉంటుంది. అప్పులు తెచ్చుకుంటున్న ఈ నిధులు, ప్రజల ముక్కుపిండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న డబ్బు దుర్వినియోగం అయితే భావితరాలు క్షమించరనే విషయం గుర్తుంచుకోవాలి.

చారిత్రాత్మక, విప్లవాత్మక సంఘటనలు ఏవీ రాతవల్ల సంభవించలేదు. నోటి మాట ద్వారానే అవి సాధ్యం.



హిట్లర్

ఎల్లప్పుడూ ప్రశాంతత లభించాలంటే అన్నివేళలా మనస్సును అదుపులో పెట్టుకో.



బార్టడోస్ అడ్వకేట్

## ప్రజావాక్కు



### పార్కులు ఏర్పాటు చేయాలి

గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడానికి నలుమూలల పచ్చదనం నింపుతూ ఎన్నో పార్కులు నిర్మించడం శుభపరిణామం. మరోవైపు హరితహారం ద్వారా కాలనీలు, బస్తీలలో పార్కులు అభివృద్ధి చేస్తున్నారు. పిల్లలకు కాలక్షేపానికైనా, ఉపశమానికైనా పార్కులే శరణ్యం. పిల్లలతో కలిసి పార్కులకు వెళ్లడం పెద్దలకు సరదానే. వృద్ధులు సేద తీరడానికి, ప్రశాంతమైన వాతావరణంలో గడపడానికి వీలవుతుంది.హైదరాబాద్ మహానగరంలో పార్కులను వివిధ పేర్లతో ఏర్పాటు చేసి, అన్నిరకాల సౌకర్యాలు, వసతులు కల్పించినట్లే మేడ్చెల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీలోని అన్నరాయిని చెరువు గట్టును ఆధునీకరించి, చుట్టూ పచ్చదనం నింపితే నాగారం ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించినట్లు అవుతుంది. ఈ దిశగా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

-కాయల నాగేంద్ర, నాగారం

### ప్రజాధనం దుర్వినియోగం

అధికారంలోకి వచ్చిన నాటినుంచి రాష్ట్ర ప్రభుత్వం లెక్కలేనంతమంది సలహాదారులను నియమించి వారికి కేబినెట్ హోదా, భారీ పారితోషికాలు చెల్లించడం జరుగుతున్నది. ఈ నియామకాలను న్యాయస్థానం తప్పుపట్టినా, ఇంకా నియమిస్తూనేఉన్నారు. అసలు ఎంతమంది సలహాదారులను నియమించారో వారి విధులేమిటో పాలకులకే తెలియని పరిస్థితి! వారు సలహాలు ఇచ్చింది లేదు. పాలకులు పాటించింది లేదు. ఈ విధంగా ప్రజాధనం దుర్వినియోగం చేయడం పాలకులకు తగదు. కొంతమంది సలహాదారులు రాజ్యాంగేతర శక్తులుగా ప్రతి విషయంలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటున్నారు. ఇది చాలా ప్రమాదకరం. రాష్ట్ర గవర్నర్ ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహించడం వారి రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ఉల్లంఘనగానే భావించాలి. ఇప్పటికైనా ఆర్థిక భారం దృష్ట్యా ఈ సలహాదారులందరినీ తక్షణం తొలగించాలి.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పోంజీలపై ఉక్కు పాదం

ఎంతో మంది మదుపర్ల సొమ్మును దోచుకున్న పోంజీ యాప్‌లపై రిజర్వుబ్యాంకు, ఆర్థిక శాఖలతో కలిసి ఉక్కుపాదం మోపనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించడం హర్షణీయం. మదుపుదారులు తమ సొమ్మును పెట్టుబడి పెట్టేముందు అధిక రాబడులు ఇస్తామంటూ చేసే ప్రకటనలకు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

-డిజె మోహన్ రావు, శ్రీకాకుళం జిల్లా

### పరిహారం ఏది?

రాష్ట్రంలో పిడుగుపాట్లకు అనేకమంది గ్రామీణ పేదలు ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో ముందస్తు హెచ్చరికలు ఉండేవి. ప్రతి ఒక్కరికి ఏయే ప్రాంతాల్లో పిడుగులు పడవచ్చో ముందుగానే సంక్షిప్త సందేశాల ద్వారా తెలియపరిచేవారు. ప్రస్తుతం అటువంటి హెచ్చరికలు జారీ చేయకపోవడంతో అమాయకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. జీవాలు కూడా మృత్యువాత పడుతున్న వార్తలువస్తున్నాయి. ప్రాణాలు పోగొట్టుకున్న, నష్టపోయిన వారి కుటుంబాలకు కనీసం ఆర్థిక సాయం కూడా అందించకపోవడం శోచనీయం. పాలకుల్లో మానవతా కోణం లేకపోవడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెన్షన్ కోత సరికాదు

సామాజికపెన్షన్లలో పెద్దఎత్తున కోతపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోందన్న వార్తలు పింఛనుదారుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తున్నాయి. ప్రస్తుతం రెవెన్యూ అధికారుల నుండి అనర్హతా నోటీసులు అందుకున్నవారిలో అత్యధికులు పోషణ కోసం ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడినవారే. ప్రభుత్వం ప్రతి నెలాఇస్తున్న కొద్దిపాటి మొత్తంతోవారి జీవనమంతా సాగిపోదు. కానీ వేన్నీళ్లకు చన్నీళ్లలా కొంత మేర ఊరట కలిగిస్తుంది. అయితే ప్రస్తుతం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దానికి అనుగుణంగా లేవు.అనర్హతా నోటీసులు అందుకుంటున్నవారిలో అత్యధికులు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, వృద్ధకళాకారులు. తప్పుల తడికలుగా చేసిన అనేక సర్వేలే తాజాఅనర్హుల జాబితాకు ఆధారమని పలు ఆరోపణలు వినవస్తున్నాయి. అదేనిజమైతే సామాజిక పెన్షన్లు ఇవ్వడంలోని అసలు లక్ష్యమే దెబ్బతింటుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం జిల్లా

### దరఖాస్తుల నిర్లక్ష్యం

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వకార్యాలయాలలో అధికారులు ప్రజలనుండి తీసుకున్న దరఖాస్తులను పరిష్కరించకుండా నెలల తరబడి నిర్లక్ష్యం చేస్తున్నారు. దరఖాస్తులోని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ విసిగిపోతున్నారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి.ప్రతిదరఖాస్తుకు రసీదులుఇవ్వాలి. ఫిర్యాదులను రిజిస్టర్‌లో నమోదుచేయాలి. పరిష్కరించాలి. పేదల మహిళలకు, వికలాంగులకు తగిన న్యాయం చేయాలి. మహిళ, వికలాంగుల చట్టాలను అమలుచేయాలి. వీరిపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

# అమెరికా, చైనా మధ్య నలిగిపోతున్న పేద దేశాలు!

**నూతన సాంకేతికతను అందుకోలేని దేశాలు వెనుకబడి పేదరికంలో మగ్గుతున్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా వాటిని ఆదుకోవాలి. చైనా క్రోని కేపిటలిస్టు పెట్టుబడులతో విస్తరణ విధానాన్ని అవలబించుతూ పేద దేశాలను దోచుకుంటుంది. చైనాపై నియంత్రణ లేకుండాపోయింది. రష్యా యుద్ధానికి దిగడంవల్ల ఎగుమతులు ఆగిపోయి పేదలు మరిన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇందుకు పరిష్కారం తృతీయ ప్రపంచ దేశాలు పర్యావరణ సమతౌల్యతను చాటుకొంటూ ఉత్పత్తులను పెంచుకొని కొరతలను తీర్చుకోవలసిన అవశ్యకత ఉంది. జి-20, జి-5 దేశాలు కూడా ఆహారోత్పత్తులను పేద దేశాలకు ఎగుమతిచేసి ఆదుకోవాలి. డ్రగ్ మాఫియా, ఆయుధ మాఫియాలను అంతర్జాతీయంగా కంట్రోల్‌చేసి పేద దేశాలను ఆదుకోవాలి. అందుకు ఐక్యరాజ్యసమితిని అమెరికా ప్రోత్సహించవలసిన అవసరం ఉంది.**

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

ప్రపంచ దేశాలు బహుళత్వం పరిధిలో నడుస్తున్నాయి. ఒకవైపు ఏకైక అగ్రరాజ్యం, మరోపక్క ఐక్యరాజ్య సమితి, ఇంకొకపక్క రష్యా,చైనాలు, తృతీయ పేద దేశాలు బహుళత్వం పరిధిలో నడుస్తున్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా ప్రపంచ దేశాలను అదుపు చేయలేకపోతుంది. దానితో ప్రపంచ దేశాలను ముఖ్యంగా పేద దేశాలను ఆదుకొనే వారులేకుండా పోయారు. దీంతో కొన్ని దేశాలు తమ ఆర్థిక సామర్థ్యాన్ని బట్టి ఆర్థిక, ప్రాజెక్టుల రూపంలో సహాయాన్ని అందించేందుకు ముందుకొస్తున్నాయి. అదే సమయంలో మొత్తం ప్రపంచ దేశాలను కొవిడ్-19 ఆవహించడంతో కోట్లాది మంది జనం 2020 నుంచి2022 వరకు ప్రాణాలుకోల్పోయారు. అనంతరం ఆయా దేశాలు పలు కొరతలతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో చైనా దాదాపు 15 ఆఫ్రికా,ఆసియా దేశాలకు ఆర్థిక సహాయం అందించింది. ప్రస్తుతం కూడా అందిస్తున్నది.ఐదు సంవత్సరాల తర్వాత చైనా తన అప్పులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తుంది. పేద దేశాలు తీసుకొన్న అప్పులు చెల్లించలేని నిస్సహాయక స్థితిలో ఉన్న దేశంలో భూమిని, ఆయా ప్రాంతాలను చైనా సహాయానికి బదులుగా ఆక్రమించుకొంటుంది. అలాంటి దేశాలలో ఆఫ్రికాలో కెన్యా, రువాండ, ఇతియోపియా లాంటి దేశాలు, ఆసియాలో శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, బర్మా లాంటి దేశాలలో చైనా తిష్టవేసి తమ యుద్ధ స్థావరాలను ఏర్పచటం, శిక్షణ పేరుతో చైనా శిబిరాలను నెలకొల్పడం చేస్తూ పేద దేశాలను పట్టిపీడిస్తుంది. గతంలో వలసవాదం, ప్రచ్ఛన్న యుద్ధాలు, ఆర్థికదోపిడీకి పాల్పడిన దేశాలు ఇప్పుడు చైనా క్రోనికేపిటలిజం విస్తరణ వాదానికి బలవుతున్నాయి.అమెరికా కూడా తన ఆధీనంలో ఉన్న దేశాలను పెంచి పోషించవలసింది పోయి ఆయా దేశాలను మధ్యలో వదిలేసి తనపని తాను చేసుకొంటూపోతున్నది. ఏకైక అగ్రరాజ్యం తృతీయ ప్రపంచ దేశాలను పోషించే స్థితిలో లేదు. అందుకే అఫ్ఘనిస్థాన్ నుండి అమెరికా వైదొలగింది. హాంకాంగ్ నుండి మధ్య ఆఫ్రికా దేశాల నుండి వైదొలగి ఆదేశాలను కష్టాలకడలిలో వదలి వేసింది.దానితో నియో-రిచ్ దేశాలు చేసే ఉగ్రవాదాన్ని, స్మగ్లింగ్‌ను, ఆయుధాల అమ్మకాలను ఆపలేకపోతూ వాటి మానాన వాటిని వదలివేయడంతో ఉగ్రవాద సంస్థల పరిపాలనలోకి అఫ్ఘనిస్థాన్ జారుకుంది. పాకిస్థాన్ దేశం డెన్ ఆఫ్ టెర్రరిజమ్‌గా మారి అన్నీ ఉగ్రవాద సంస్థలకుకేంద్రంగా మారింది. ఆఫ్రికా దేశాలలో ఉగ్రవాద వ్యవస్థలు ఐఎస్ఐఎస్‌లు రాజ్యమేలుతూ పీడించి వేస్తున్నాయి. మయన్మార్ వంటి దేశంలో చైనా మిలటరీ నియంత పాలన సాగిస్తూ సూకీని ప్రజాస్వామ్యయుత ప్రభుత్వాన్ని స్థాపించకుండా గత దశాబ్దకాలం పాటు నిరోధిస్తుంది. మారిషస్ లాంటి బలహీన దేశాలలోను, వియత్నాం లాంటి అమెరికా దెబ్బతిన్న దేశాలలో చైనా పెట్టుబడులు పెట్టి ప్రాబల్యాన్ని పెంచుకొంటుంది. చివరకు చైనా, రష్యాలు సౌదీ అరేబియా, ఇరాన్ లాంటి దేశాలకు ఆర్థిక, ఆయుధాల తయారీకి పెట్టుబడులు పెట్టి అదుపు చేస్తున్నాయి. అదే రీతిలో రష్యా తన ఆయుధ ఆధిక్య ప్రాబల్యంతో ఆయిల్ ఉత్పత్తిచేసే రష్యా ఫెడరేషన్ దేశాలను అదుపు చేయడానికి యుద్ధాలు చేసింది, చేస్తుంది. మరోవైపు అమెరికా బహుళత్వం పేరుతో ఉత్తర అట్లాంటిక్ దేశాలను కూడగట్టి తన ఆధిక్యతను చూపిస్తుంది. మరోవైపు ఇజ్రాయిలు అమెరికా మద్దతుతో సిరియా, లెబనాన్, ఈజిప్టుల మీద దాడులు చేస్తూ ఇజ్రాయిల్ తన సాంకేతికను చాటుకొంటూ ఇజ్రా



యిల్ క్రైస్తవ, ఇస్లాంమత కేంద్రంగా నున్న జెరూసలేమ్ ఆధిపత్యం కొరకు ప్రయత్నిస్తుంది. ఈ నేపథ్యంలో అమెరికా ఏకైక రాజ్యాంగా కొనసాగుతున్న మరో దేశాన్ని రెండో అగ్రరాజ్యంగా ఎదగనీయడం లేదు. అమెరికా ఆధిపత్యాన్ని చైనా అదుపు చేస్తూ రెండో అగ్రరాజ్యంగా ఎదిగేందుకు ప్రయత్నం చేస్తున్నది. ప్రపంచ దేశాల మధ్యశక్తి సమతౌల్యం ఏ ఒకవర్గ దేశాల చేతుల్లో లేకుండా బహుళత్వంతో నడుస్తుంది. ఈస్థితి వలన పేద తృతీయ ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందులు, ఇరుకులను ఎదుర్కొంటున్నాయి. వాటిలో అధిక ధరలు, ద్రవ్యోల్బణం, ఆయిల్ సరఫరా కొరత, ఆహారపదార్థాల కొరత, నిరుద్యోగిత, తలసరి ఆదాయం తరుగుదల, క్రోనికేపిటలిస్టు టెండెన్సీ, ఆయుధ పరికరాలు, స్మగ్లింగ్, సాంకేతికతలోపాలను ఎదుర్కొంటున్నాయి. ఇవి అన్నీ కూడా రష్యా, ఉక్రెయిన్‌పై గత సంవత్సర కాల యుద్ధం సాగించుట, అమెరికా, రష్యాపై ఆర్థిక ఆంక్షలు విధించి అష్ట దిగ్బంధనం చేయడంతో తృతీయ ప్రపంచ దేశాలు కష్టాలను ఎదుర్కొంటున్నాయి. అమెరికా, రష్యాతో ఉక్రెయిన్ పేరుతో యుద్ధం చేయడం వలన ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం రాకుండా ఆపగలిగింది. ఎప్పుడైతే ఐక్యరాజ్యసమితి అమెరికా ఆధీనం నుండి సడలిపోయిందో 31 దేశాల కూటమిని బలపరిచి అమెరికా తనకు రక్షణకవచంగా చేసుకొంటుంది. రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధం వలన ఆయుధపరంగా న్యూక్లియర్ ఆయుధాలు వాడుతానని పుతిన్ బెదిరిస్తున్నాడు.రష్యా చివరకు చైనాపై ఆయుధ దిగుమతుల కోసం ఆధారపడవలసి వచ్చింది. మరోవైపు ఉత్తర కొరియా న్యూక్లియర్ బాంబును ఉపయోగిస్తానని బెదిరిస్తుంది. తైవాన్ అమెరికా రక్షణలో కొనసాగుతుంటే తైవాన్‌ను ఆక్రమించుకోవాలని సైనిక విన్యాసాలు చేస్తుంది చైనా. తృతీయ ప్రపంచ దేశాలలో నిరుద్యోగం రోజురోజుకు అధికమవుతుంది. మైగ్రేషన్‌లు జోరుగా సాగుతున్నాయి. అదే విధంగా ఆహార కొరతతో అధిక జనాభా ఆకలి చావులను ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా ఆఫ్రికా దేశాలలో ఆకలి చావులు అధికంగా ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు తృతీయ ప్రపంచ దేశాలలోని వనరులను కొల్లగొట్టి వాటిని వదిలివేయడంతో ఆదేశాలను ఆదుకొనేవారు కరవైనారు. దానితో తృతీయ ప్రపంచ దేశాలలో ప్రజలు పాలకులపై తిరుగుబాటు చేస్తూ తమ కడుపు మంటను చల్లార్చుకుంటున్నారు. అగ్రరాజ్యమైన అమెరికా పేద దేశాల నుండి వనరులు వాడుకొని సహాయం అందించేది కానీ అధ్యక్షుడు ట్రంప్ కాలంలో చాలా దేశాల నుండి తన సైన్యాన్ని ఉపసంహరించుకోవడంతో అక్కడ పాలనాపరమైన సమస్యలు తీర్చేవారు లేరు. రష్యా అగ్రరాజ్యహోదా కోల్పోయిన అనంతరం ఇతర తృతీయ ప్రపంచదేశాలకు సహాయాన్ని అందించడం లేదు. దానితో పేద దేశాలు ఆయిల్ కొరతను ఎదుర్కొంటూ దిగుమతులకు తగిన విదేశీ మారకద్రవ్యం లేక ఎన్నో విధాలుగా ఇబ్బందులు పడుతున్నాయి. అగ్రరాజ్య సేనలను భరించలేక వాటిని ఆశ్రయించడం వదలుకున్నాయి. ఇలాంటి గడ్డు స్థితి డబ్ల్యూహెచ్ఓ, ఎఫ్ఎఓలు సహాయానికి ముందుకు వచ్చినా వాటికి నిధులు కొరత ఏర్పడడంతో ఏమీ చేయలేకపోతున్నాయి. నేడు పెద్ద రాజ్యాల మధ్య పోటీతత్వం కొరవడి ఆ దేశాలు పేద దేశాలకు సహాయాన్ని అందించడానికి వెనుకాడుతున్నాయి. ఇలాంటి బహుళత్వం గల ప్రపంచంలో తృతీయ ప్రపంచదేశాల స్థితి అగమ్యగోచరంగాఉంది. నూతన సాంకేతికతను అందుకోలేని దేశాలు వెనుకబడి పేదరికంలో మగ్గుతున్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా వాటిని ఆదుకోవాలి. చైనా క్రోనికేపిటలిస్టు పెట్టుబడులతో విస్తరణ విధానాన్ని అవలబించుతూ పేద దేశాలను దోచుకుంటుంది. చైనాపై నియంత్రణ లేకుండాపోయింది. రష్యా యుద్ధానికి దిగడం వల్ల ఎగుమతులు ఆగిపోయి పేదలు మరిన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇందుకు పరిష్కారం తృతీయ ప్రపంచ దేశాలు పర్యావరణ సమతౌల్యతను చాటుకొంటూ ఉత్పత్తులను పెంచుకొని కొరతలను తీర్చుకోవలసిన అవశ్యకత ఉంది. జి-20, జి-5 దేశాలు కూడా ఆహారోత్పత్తులను పేద దేశాలకు ఎగుమతి చేసి ఆదుకోవాలి. డ్రగ్ మాఫియా, ఆయుధ మాఫియాలను అంతర్జాతీయంగా కంట్రోల్ చేసి పేద దేశాలను ఆదుకోవాలి. అందుకు ఐక్యరాజ్యసమితిని అమెరికా ప్రోత్సహించవలసిన అవసరంఉంది.ఏదిఏమైనా తృతీయ పేదల దేశాలను సంక్షోభం నుండి బయటపడవేయాలి. ●

# జనావాసాల్లో సెల్‌టవర్లు అత్యంత ప్రమాదకరమా?

బి. మధుసూదన్‌రెడ్డి

శాస్త్ర సాంకేతిక ప్రగతి రథయాత్రలో నవ్య మానవుడు డిజిటల్ వలలో చిక్కి ఆధునిక జీవనశైలిలో మునిగి తేలుగుతున్నాడు. చరవాణి శరీరంలో మరో భాగమైంది. మొబైల్ లేకుండా క్షణమైనా గడవని దుస్థితికి చేరుకున్నాడు ఆధునిక నరుడు. సెల్‌ఫోన్ల వాడకం గ్రామీణ భారతావనికి కూడా పాకడంతో జనావాసాల నడుమ సెల్ టవర్లు వెలవడం సర్వ సాధారణమైంది. ఇండియాలో వాడబడే 1.2 బిలియన్ మొబైల్ వాడే వారు (ప్రపంచవ్యాప్తంగా 7.26 బిలియన్) 7.73 లక్షల మొబైల్ టవర్స్, 23.7 లక్షల బేస్ స్టేషన్లు ఉన్నట్లు అంచనా వేశారు. మొబైల్ వాడకం విపరీతంగా పెరగడంతో మరో లక్ష టవర్లు రాబోయే రోజుల్లో రానున్నాయని తేల్చారు. రేడియేషన్‌లలో ఎక్స్-రే లాంటి అయునైజింగ్ వికిరణాలే కాకుండా సెల్‌టవర్స్ విడుదల చేసే రేడియో తరంగాలు లాంటి నాన్-అయొనైజింగ్ వికిరణాలు కూడా ఉంటాయి. సమీపాల్లో నివసించే ప్రజలకు సెల్ టవర్లు ప్రమాదకరంగా మారుతున్నాయని హెచ్చరిస్తున్నారు. పిల్లలు, పెద్దల శరీరాలకు సెల్‌టవర్ వికిరణాలు ప్రమాదమని, కణజాలంపై దుష్ప్రభావ కారణం అవుతున్నాయని తేలింది. సెల్‌టవర్ విడుదల చేసే రేడియేషన్ అధికంగా సోకిన ప్రజలకు పలు అనారోగ్యాలతోపాటు గ్లియోమా (నాళపు జీవకణాల కంతి) వ్యాధితో మెదడు కేన్సర్ కూడా వచ్చే అవకాశం అధికమని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆరోగ్యసంస్థ పరిశోధనా విభాగం నిర్ధారించింది. టవర్‌కు 50 మీటర్లలోపు ఆవాసాలు కలిగిన వారి ఆరోగ్యం అతి ప్రమాదంలో పడుతున్నదని అంటున్నారు. సెల్ టవర్‌కు 50 మీటర్ల దూరంలో నివసించే ప్రజలు మైక్రోవేవ్ ఓవెన్‌లో 24 గంటలు ఉన్న దానితో సమానంగా రేడియేషన్ దుష్ప్రభావానికి లోనవుతారని నిర్ధారించారు. సెల్‌టవర్ల స్థాపనకు సంబంధించిన విషయాల్లో అభివృద్ధి



చెందిన దేశాలు పలు జాగ్రత్తలు తీసుకుంటూ జనావాసాలకు దూరంగా నెలకొల్పుటకు అనుమతులు ఇస్తున్నారు. సెల్‌టవర్లు విడుదల చేసే రేడియో తరంగాల తీవ్రతతో సమీప ప్రజల మెదడుతోపాటు ఇతర సున్నిత కణజాలం దెబ్బతింటుందని వివరించారు. మెదడు, కేన్సర్‌తోపాటుగా నిద్రలేమి, ఏకాగ్రత లోపం, చికాకు, చెవుల్లో శబ్దాలు, మతిమరుపు, తలనొప్పి, అజీర్ణం, తీవ్రమైన దురద, వేగంగా గుండె కొట్టుకోవడం, మైకం కమ్మడం, అలసట, తలపై జలదరింపు, శరీర ప్రతిచర్య మందగించడం, శారీరక బలహీనత, స్పెర్మ్‌కౌంట్, చలనశీలతలు పడిపోవడం లాంటి దుష్ప్రభావాలు కలుగుతాయని పరిశోధనా ఫలితాలు తెలుపుతున్నాయి. సెల్‌ఫోన్ వాడకం పెరిగినా మెదడువాపు, తలనొప్పి, వినికిడి సమస్య అనవసర ఆందోళన రుగ్మతలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు. బాలల్లో చిన్న సైజులో పుర్రె(స్కల్), మృదుకణజాలం ఉండడంతో రేడియేషన్ దుష్ప్రభావం అధికమని తెలుపుతున్నారు. టవర్ల రేడియేషన్ల కారణంగా చర్మ సమస్యలు కూడా వస్తాయి. విద్యాలయాలు, ఆస్పత్రులు, కార్యాలయాలు, నివాస ప్రాంతాలు, క్రీడా మైదానాలకు అతి సమీపంగా సెల్‌టవర్లు ఉండడం శాశ్వతంగా అనారోగ్యకరం, అతిప్రమాదకరం, అతి ప్రమాదకర రసాయనాలైన సీసం, డిడిటీ, క్లోరోఫామ్, పెట్రోల్ వాయువాసనలతో కలిగి అనారోగ్యాలకు సమానంగా సెల్‌టవర్ రేడియేషన్ హానిని కలిగిస్తుందన్న విషయాలు భయాన్ని కలిగిస్తున్నాయి. సెల్‌టవర్లను జనావాసాలకు దూరంగా నెలకొల్పడం, సెల్‌ఫోన్ మాట్లాడే సమయంలో బ్లూటూత్ లేదా ఇయర్‌ఫోన్లు వాడాలని సూచిస్తున్నారు. నిద్రించే సమయంలో సెల్‌ఫోన్లను దూరంగా ఉంచడం సదా ఆరోగ్యదాయకం. సెల్‌ఫోన్‌ను మాట్లాడడం కంటే కూడా ఎక్కువగా ఛానళ్లలో వచ్చే కార్యక్రమాలను చూడడానికి వినియోగిస్తున్నారు. మాట్లాడడం తక్కువ, చూడడం ఎక్కువైపోయింది. మన జీవనశైలి సరళతకు దోహదపడుతున్న చరవాణి వినియోగాన్ని తగ్గించుకోవాలి. జనావాసాల మధ్య టవర్ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వకూడదు. ఆవాసాలు దూరంగా టవర్లను ఏర్పర్చుకోవడం కనీస అవసరం అవుతున్నదని గుర్తుంచుకుందాం.●

# వారసత్వ కట్టడాల పరిరక్షణపై శ్రద్ధ ఏదీ?

డాక్టర్ గోవిందు సురేంద్ర

భారతదేశంలో వారసత్వ చారిత్రక కట్టడాలకు, ప్రాముఖ్యమైన స్థలాలకు కొదవలేదు. ప్రాచీన కాలంలోని చైనా, బౌద్ధ, హిందూ మతాలకు చెందిన వారసత్వ కట్టడాలు మధ్యయుగంలోని హిందూ ముస్లిం క్రైస్తవ మత కట్టాలను వైజ్ఞానిక, సాంస్కృతిక కోణంలో వారసత్వ సంపదగా గుర్తిస్తూ విశ్వ మానవీయతను చాటిన ఈ ప్రదేశాలను, వీటిలోని చారిత్రక విలువలను భావితరాలకు అందేలా చూడాలి. ప్రాచీన కాలానికి చెందిన ఎన్నో జైన, బౌద్ధ నిర్మాణాలు తమ ఉనికి కోల్పోయి అస్తవ్యస్తమైన చారిత్రక ఆనవాళ్లుగా ఇతర మతాలకు చెందిన నిర్మాణాలుగా గుర్తింపు పొందిన విధానం చరిత్ర సంస్కృతి పట్ల అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే.ఎన్నో చారిత్రక నిర్మాణాలు వివిధ కారణాలతో వివిధ రూపాలలో నేలమట్టం అయ్యాయని చరిత్ర ద్వారా తెలుస్తుంది. ప్రాచీన చరిత్ర పట్ల అవగాహన లేక ఎంతో ప్రాధాన్యం పొందిన కట్టడాలు, కళాఖండాలు కూడా కాలగర్భంలో కలిసిపోయాయి. విదేశీ దాడులలోని కొన్ని అన్యమతస్తుల పైశాచిక ఆనందంతో కొన్ని,వలస పాలనలో మన సంస్కృతి పట్ల గల నిర్లక్ష్యం వలన అనేక చారిత్రక కళాఖండాల రూపురేఖలు అస్తవ్యస్తమైనాయి. లార్డ్‌కర్జన్, విలియం బెంటింక్, చార్లెస్ విల్కిన్స్, విలియం జోన్స్, జేమ్స్ ప్రిన్సిప్, సి.పిబ్రౌన్ మొదలగు ఐరోపా వారు కొంతవరకు భారత చారిత్రక సంపదను కాపాడుటకు కృషి చేశారు.అయితే మధ్యయుగంలో భారతదేశంలో ఇస్లాం మతం ప్రవేశించి వ్యాప్తి చెందిన ఫలితంగా ముస్లిం చక్రవర్తులు, అధికారులు నిర్మించిన అనేక కట్టడాలు నేడు మనకు కనబడుతున్నాయి. అయితే ఈ నిర్మాణాల్లో కొంత హైందవ సాంప్రదాయం ప్రభావం కూడా కనిపిస్తున్నది. అందుకే ఈ శైలిని ఇండో-ఇస్లామిక్ వాస్తుకళ అని పేర్కొన్నారు. ఈ నిర్మాణాలను మతపరమైన కట్టడాలుగానే కాకుండా మౌలిక నిర్మాణాల దృష్టితో కూడా చూడాలి. మధ్యయుగ భారతదేశంలో వాస్తుశిల్ప కళలు ప్రాచీన భారతదేశ వాస్తుశిల్ప కళలను అనుసరించి నిర్మించినవి. అయితే 12వ శతాబ్దంలో మనదేశంలోకి వచ్చిన టర్కీలు నూతన పంథాలో నిర్మాణాలను మొదలు పెట్టారు. వీరు పర్షియా, అరేబియా, మధ్య ఆసియా శైలులను అనుకరించాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వీరి ముఖ్య నిర్మాణాలైన భవనాలలో, మసీదులలో, సమాధులలో డోమ్‌లు, కమానులు, మీనార్‌లను ఒక ప్రత్యేకతతో నిర్మించారు. ఈ నిర్మాణాలకు భారతీయత కూడా తోడుఅవడంతో నిర్మాణరంగ నిపుణులు, శిల్పుల, లేఖకుల మధ్య సాంస్కృతిక మార్పిడి జరిగి గొప్ప నిర్మాణాలకు అంకురార్పణ జరిగింది. ఢిల్లీ పాలకులు ఇక్కడ లభించే భారతీయ కళాకారులను, కూలీలను కట్టడాలకు విరివిగా ఉపయోగించుకొని ముస్లిం నిర్మాణాలలో వారి



సొంత శైలిని ప్రతిబింబింప చేశారు. ప్రాచీన భారతీయ జైన, బౌద్ధ, హిందూ కట్టడాల శిథిలాలను కూడా ఈ నిర్మాణాల కొరకు వాడుకొని ఉండవచ్చు. వీరితొలి నిర్మాణాల్లో ఢిల్లీలోని కువ్వత్, ఉల్ ఇస్లాం, కుతుబ్‌మీనార్ ముఖ్యమైనవి. అలాగే అజ్మీర్‌లోని అర్హై -దిన్-కా-జోన్ ప్రా మసీదు ముఖ్యమైనది. కుతుబ్‌మీనార్ సుమారు 72.5 మీటర్ల పొడవుతో ప్రారంభంలో 14 మీటర్ల వెడల్పుతో ఐదు అంతస్తుల ఎత్తైన భారీ నిర్మాణం. కుతుబ్ మీనార్ నిర్మాణానికి కుతుబుద్దీన్ 1200 సంవత్సరంలో ప్రారంభించి మొదటి అంతస్తును మాత్రం పూర్తి చేశాడు. ఈనిర్మాణాన్ని ఇల్ టుట్‌మిష్ 1230లో పూర్తి చేశాడు. ప్రపంచ వారసత్వ కట్టడాలలో చోటు సంపాదించుకొని భారతీయ కీర్తిని ప్రపంచం నలుదిశలా చాటుతున్న మన వారసత్వ సంపదను కాపాడుకోవడం మన ముందున్న పెద్ద సవాలు. భారతీయ వాస్తుకళా రంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని వారసత్వసంపద పరిరక్షకులు, చరిత్రకారులు, సాంప్రదాయ నిర్మాణరంగ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఎంతో చారిత్రక ప్రసిద్ధి, విశిష్టత కలిగిన మనదేశ నిర్మాణాలు యునెస్కోద్వారా ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు కొరకు, గుర్తింపు కొరకు కృషి చేయడం ప్రభుత్వాల నైతిక విధి. వారసత్వ చారిత్రక కట్టడాలను కూడా వివాదాస్పదం చేయడం దేశ సమగ్రతకు ఐక్యతకు చాలా ప్రమాదకరం. పాఠశాల, కళాశాల స్థాయిల నుంచే భారతదేశం వారసత్వం దాని విశిష్టత గురించి, ప్రాచీన కట్టడాల పరిరక్షణ కొరకు ఏర్పడిన సంస్థల గురించి, వాటి చట్టాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం ప్రభుత్వాల నైతిక బాధ్యతను విస్మరించకూడదు. విశ్వవిద్యాలయాల స్థాయిలో పరిశోధనలకు నిధులు మంజూరు చేసి సామాజిక శాస్త్రాల అధ్యయన ప్రాధాన్యతను గుర్తించి, కళాశాల స్థాయిలో వివిధ చారిత్రక కట్టడాలను, స్థలాలను సందర్శించే విధంగా సిలబస్ కరిక్యులంలో పొందుపర్చి అమలు చేయగలిగితే నేటి విద్యార్థులకు మన వారసత్వం మీద అవగాహనను కలిగించి వారిలో మానసిక వైజ్ఞానిక ఆలోచనలను పెంపొందించగలం. చరిత్రను ఊహాజనితమైన శాస్త్రంగా భావించి ఖచ్చితమైన సమగ్రమైన భారత దేశచరిత్రను అభ్యసించకపోవడం వలన మన మూలాలను మనం మరచి మత మౌఢ్యం తలకెక్కించుకొని దేశ సమగ్రతకు ఆటంకం కలిగించడానికి అవకాశం ఏర్పడుతుంది. ఎంతో ప్రకృతి సహజ వైవిధ్యభరితమైన మనదేశ వారసత్వ స్థలాలను, పార్కులను, జంతుసంరక్షణ ప్రదేశాలను, పర్వతశ్రేణులను సంరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలి. దేశంలోని కొన్ని వారసత్వ నగరాలు, కాలుష్య కోరలలో చిక్కుకొని జనజీవనం ఆరోగ్యంపై దుష్ప్రభావం కలిగి ఆరోగ్యకరమైన జాతి నశించిపోయే ప్రమాదం ఉన్నది. భారతదేశంలోని చారిత్రక కట్టడాలు, సందర్శన స్థలాలను, వాటి ప్రాముఖ్యతను వివిధ రూపాలలో ప్రజలకు చేరవేసే స్వచ్ఛంద సంస్థలకు, చరిత్ర సాంస్కృతిక ప్రేమికులకు వారసత్వ కళాకారులకు మరింత ప్రోత్సాహం కలిగించేలా ప్రభుత్వాలు నిధులు మంజూరుచేయాలి. అలాగే వారికి వివిధ మార్గాల ద్వారా ఉపాధి మార్గాలను కల్పించాలి. మన పూర్వీకులు మనకు ఎంతో ఘనమైన చారిత్రక, సహజ వారసత్వ సంపదను మనకు అందించారు. మనం కూడా మన భావితరాలకు వాటిని అందించాల్సిన అవసరం ఉన్నది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com




ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఎల్.శివశంకర్

# గుంటూరు వార్త



## యార్డుకు 1లక్షా 22వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు,ఏప్రిల్ 25,ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 1,22,359 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 1,18,616 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 85,389 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,500నుంచి 22,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.14,000నుంచి 21,000 వరకు, 273 నంబర్ రకం రూ.13,000 నుంచి రూ.19,000 వరకు, 341 నంబర్ రకం రూ.10,000 నుంచి 23,000 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.22,200వరకు, బాడిగి రూ.9,000 నుంచి 25,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.13,500 వరకు ధరపలికింది.

## ప్రపంచ మలేరియా దినోత్సవం

**నరసరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, మలేరియా అధికారి కె.రవీంద్ర రత్నాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ జి.శోభారాణి తదితరులు ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ పరిశోధన చేసి మలేరియా వ్యాధికి కారణాన్ని కనుగొనడం జరిగిందన్నారు. మలేరియా వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దోమల నియంత్రణతోనే వ్యాధిని అరికట్టవచ్చన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007 నుండి మలేరియా దినోత్సవాన్ని ప్రకటించిందని తెలిపారు. మలేరియా జ్వరానికి పరీక్షలు, మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలియజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, మలేరియా సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**బాపట్ల,ఏప్రియల్25,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైద్యకళాశాల భవన నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. పట్టణ శివారు ప్రాంతంలోని జమ్ములపాలెం రోడ్డులో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిర్మిస్తున్న వైద్య కళాశాలను నిర్దేశించిన సమయంలో పూర్తిచేయాలన్నారు. జిల్లా ప్రజలకోసం వైద్య కళాశాలను రూ.505 కోట్లనిధులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. మెగా ఇంజనీర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హైదరాబాద్ సంస్థకు భవన నిర్మాణ పనుల బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. 60 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల భవనం రూపుదిద్దుకుంటుందన్నారు. 330 పడకలతో వైద్యకళాశాల నిర్మాణం జరుగుతుందని 2024 సంవత్సరంలో వైద్య సేవలు ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. 2025లో వైద్య కళాశాలలు ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. 30 నెలల్లోనే వైద్య కళాశాల భవనాల నిర్మానాలు పూర్తి చేయాలని అ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందన్నారు. వైద్యశాలతో పాటు విద్యార్థుల తరగతి గదులు,విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా వసతి గృహాలు భోజన శాల విద్యార్థులకు బోధించే అధ్యాపకులకు వసతి గృహాలు నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. భవన నిర్మాణాల పునాది,భూమి చదును చేయడానికి అధిక వ్యయం అవుతుందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఇంజనీర్లు కలెక్టర్‌కు వివరించారు. అదే విధంగా భవన నిర్మాణాల సామాగ్రి పూర్తి స్థాయిలో అందుబాటులో కి రాలేదన్నారు. భవన నిర్మాణానికి అవసరమైన సామగ్రి త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణ పనులు వేగవంతంగా చెపట్టాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎస్ విజయమ్మ,ఎపిఎం ఐడిసి కార్యనిర్వాహాక ఇంజనీర్ బి.శ్రీధర్ ప్రసాద్,ఆర్‌డివో రవీంద్రర్,తహాశీల్దార్ సుధారాణి,డిపూ ్యటీ ఈఈ భాగ్యలక్ష్మి,సంస్ద ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎక్కడ చూసినా దోపిడి రాజ్యమే

**- నిరుపేదలకు తెదేపా జెండా అండగా ఉంటుంది - సంపద సృష్టించడం ఎంత ముఖ్యమో ఆ సంపదను వినియోగించడం కూడా అంతే ముఖ్యం**





అడుగడుగునా అవాంతరాలు సృష్టిస్తూ రోడ్ షో ను ఆపాలని వైకాపా పార్టీ ఎన్నో పన్నాగాలు పన్నిందని టిడిపి నాయకులు వారి పథకాలను తిప్పి కొట్టారని మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. చంద్రబాబునాయుడు రోడ్ షో వైకుంఠపురం నుంచి అమరావతి చేరుకొని ధరణికోటలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా బహిరంగ సభను ఏర్పాటు చేశారు.

మెయిన్‌లో

## నాజ్‌సెంటర్ నుండి బస్టాండ్ వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**గుంటూరు నగరపాలక సంస్థ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :**

నగరంలో ఏళ్ళ తరబడి పెండింగ్ సమస్యలకు పాలకవర్గం చర్యలు తీసుకుంటుందని నాజ్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు రోడ్డు అభివృద్ధి ప్రజల చిరకాల కోరిక అని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు.మంగళవారం కమీషనర్ కీర్తి చేకూరి,ఎమ్మెల్యే మహ్మద్ ముస్తాఫా,డిప్యూటీ




మేయర్ షేక్ సజీలాలతో కలసి నాజ్‌సెంటర్ నుండి బస్టాండ్ వరకు రూ.1.09కోట్ల అంచనాలతో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న బిటి రోడ్డు పనులకు గుంటగ్రౌండ్ పక్కన డిమార్టు వద్ద శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో పాలకవర్గం ఎన్నికైన నాటినుండి సుమారు 150నుంచి 160కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని,గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా కులమతాలకు పార్టీలకు అతీతంగా నగరంలోని 57వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.కమీషనర్ మాట్లాడుతూ నాజ్ సెంటర్ నుండి బస్టాండ్ కు 932మీ బిటి రోడ్డు ను డ్రైయిన్ టు డ్రైయిన్ కు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని పనుల్లో ఎక్కడా నాణ్యతా ప్రమాణాలకు లోపం లేకుండా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.నగర ప్రజల సౌకర్యార్ధం నగరంలో ఇప్పటికే ప్రధాన రోడ్లు పెద్దపలకలూరు,నందివెలుగురోడ్డు,కుగ్లర్ హాస్పటల్ రోడ్ల విస్తరణల పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు.ఎమ్మెలే ్య మాట్లాడుతూ అభివృద్ధిలో రాష్ట్రంలోనే గుంటూరు నగరం మొదటి స్థానంలో నిలిచేలా పనులు చేపడుతున్నామన్నారు.సీఎం సూచించిన విధంగా ప్రతి ప్రాంతం పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయడానికి నగరపాలక సంస్థ పాలకవర్గం కృషిచేసు ్తుందన్నారు.అలాగే నగరప్రజలు కూడా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం,పర్యావరణ హితంగా మొక్కలు పెంచడం చేయాలన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీలా,కారొ ్పరేటర్లు యాట్ల రవి,పోతురాజు సమత,నగరపాలక సంస్థ ఈఈ కోటేశ్వరరావు,డిఈఈ శ్రీనివాసరెడ్డి,ఏఈ సునీల్‌కుమార్,వైసీపీ నాయకులు నూరి ఫాతిమా,గులాం రసూల్,షేక్ షౌకత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక మైట్రా క్లిప్ విధానంతో వృద్ధుని ప్రాణాలు కాపాడిన వైద్యులు

**గుంటూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** దీర్ఘకాలిక హృద్రోగ సమస్యతో బాధపడుతూ మంచానికే పరిమితమైన 78ఏళ్ళ వృద్ధునికి ఏపిలో తొలిసారిగా కెరొటిడ్ రక్తనాళాల ద్వారా వాల్వ్ మార్పిడి చేసి రమేష్ హాస్పటల్ వైద్యులు ప్రాణాపాయం నుండి రక్షించారు.మంగళవారం స్థానిక రమేష్ హాస్పటల్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆస్పత్రి సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ పర ్వతనేని నాగ శ్రీహరిత వివరాలు వెల్లడించారు.గతంలో క్యాన్సర్ చికిత్స పొంది,గుండె రక్తనాళాలకు స్టెంట్ యాంజియోప్లాస్టీ శస్త్రచికిత్సలు జరిగిన వృద్ధుడు గత కొంతకాలంగా ఆయాసం,నిస ్సత్తువ వంటి లక్షణాలతో మంచానికే పరిమితమయ్యాడు.ఈ నేపథ్యంలో అతన్ని రమేష్ హాస్పటల్‌కు తరలించగా ఆస్పత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి గుండె కవాటమైన మైట్రల్ వాల్వ్ లీక్ అవుతున్నట్లుగా నిర్ధారించారు.రోగి వయస్సును పరిగణనలోనికి తీసుకొని ఓపెన్ హార్ట్ సర్జరీ నిర్వహిస్తే ప్రాణాపాయం తలెత్తవచ్చని నిర్ణయించుకొని అత్యాధునిక మైట్రా క్లిప్ విధానం ద్వారా ఎటువంటి కోత,కుట్టులేకుండా మినిమల్లి ఇన్వేసివ్ పద్దతిలో ఆదివారం రోగికి చికిత్స విజయవంతం చేశారు.కేవలం మెట్రో నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండే ఈ ఆధునిక చికిత్స విధానంతో ఏపిలో తొలిసారిగా ఈ తరహా వైద్యం అందించి గుంటూరు రమేష్ హాస్పటల్ వైద్యులు ఘనత సాధించారు.చికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకోవడంతో రోగి బంధువులు వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.డాక్టర్ హరిత మాట్లాడుతూ వైద్యరంగంలో వస్తున్న ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకొని తమ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని స్పష్టంచేశారు.



## ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం భవిష్యత్ తరాలకు నష్టం

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :**

స్వయం పోషకత్వానికి,ఉద్యోగ కల్పనకు,దేశాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించేందుకు స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం,లాభాలకోసం పాకులాడటం భవిష్యత్ తరాల వారికి నష్టం జరుగుతుందని అవగాహన సంస్థ నిర్వహించిన చరా ్చ కార్యక్రమంలో పాలొ ్గన ్న మేధావులు,విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.చర్చలో విశే ్లషకులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ పూర్వప్రధానులు నెహ్రు నుండి మనో ్మహన్‌సింగ్ వరకు కొత్తకొత్త ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి రిజర్వేషన్ల ద్వారా వాటిల్లో ఉద్యోగాలు కల్పించి సామాజిక సమతుల్యాన్ని అమలు చేశారన్నారు.అనాటి ప్రధానమంత్రి వాజ్‌పేయి 7అమ్మినా కొత్తగా 17సంస్థలను స్థాపించారన్నారు.మన్మోహన్‌సింగ్ 3అమ్మినా కొత్తగా 17సంస్థలను స్థాపించారని,పి.వి.నరసింహారావు 14 ప్రభుత ్వ రంగ సంస్థలను స్థాపించారన్నారు.నేటి ప్రధాని రెండో దఫా పదవిలో ఉన్నా ఒక్కటైనా స్థాపించలేదన్నారు.చర్చలో విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ళ ప్రసాదరావు,విద్యావేత్త ఎస్.రవిబాబు,ఆర్.వెంకటరత్నం, ఎల్.మురళీకృష్ణ,తదితరులు ప్రసంగించారు.

## ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు

**గుంటూరు విద్య, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** వేద ఉపనిషత్తుల సారాన్ని భగవద్గీత బ్రహ్మ సూత్రాలు సారాంశాన్ని ప్రస్థాన త్రయంగా భాష్యం రాసి దేహమే దేవాలయం ఆత్మయే పరమాత్మయని ఆధ్యాత్మిక సత్యాన్ని చాటిచెప్పిన ఆధ్యాత్మకవేత్త ఆత్మజ్ఞాని పండితులు జగద్గురువు ఆదిశంకరాచార్యులు జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గుంటూరు అరండల్‌పేట దేశీయ విశ్వ బ్రాహ్మణ సమాజంలో జయంతి మహోత్సం వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డ శ్రీనివాసరావు,మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు అంగలకుదురు సుశీల జిల్లా అధ్యక్షులు ఏదూరి శివ రామబ్రహ్మం,కార్యనిర్వహాక అధ్యక్షుడు నాగేశ్వరాచారి ప్రధాన కార్యదర్శి అద్దంకి భద్రయ్య కోశాధికారి కొండేపు వెంకటరావు,జాతీయ బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముంజేపల్లి శివకుమార్,విశ్వకర్మ పీఠం మల్లేశ్వరరావు,విశ్వహిందూ పరిషత్ పెద్దలు సదాశివరావు,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర వక్రీకరణ నేడు దేశం ఎదుర్కొంటున్న ఓ ప్రమాదం

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** చరిత్రను వక్రీకరించడం మారణాయుధం కంటే ప్రమాదకరమని, ఈ వక్రీకరణ నేడు దేశం ఎదుర్కొంటున్న ఓ ప్రమాదమని అవగాహన సంస్థ సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు.సమావేశంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ మనల్ని మనం తెలుసుకోవడం కోసం చరిత్రను అధ్యాయనం చేయాలని గతాన్ని అధ్యాయనం చేసినవారు మాత్రమే వర్తమానంలో చరిత్రను సృష్టించగలుగుతారన్నారు.విశ్రాంత అధికారి వికెడి మల్లేశ్వరరావు మాట్లాడుతూ అనేకమంది విద్యావేత్తలు చరిత్రకారులు ఏళ్ళతరబడి శ్రమించి రూపొందించిన చరిత్ర పాఠాలను తొలగించడం వక్రీకరించడం దేశప్రజలే తిప్పికొట్టాలన్నారు.సమావేశంలో జయకుమార్,సింగరయ్య, తదితరులు ప్రసంగించారు.

## తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణ ప్రభుత్వాల కర్తవ్యం

**-ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వేంకటేశ్వరరెడ్డి**

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**

సామాజిక విలువలతో కూడిన మానవీయ సమాజం ఏర్పడాలంటే ఆధునిక విద్యాబోధనలో రేపటి తరాన్ని తీర్చిదిద్దవలసిన ప్రభుత్వాలు,విద్యాసంస్థలు,తల్లిదండ్రులు,భాషా సంస్కృతుల పరిరక్షణకు తొలి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు.స్థానిక రాజీవ్‌గాంధీ నగర్ శ్రీవేంకటేశ్వర పబ్లిక్ స్కూల్లో ఆలిండియా ఘంటసాల చైతన్యవేదిక,జన విజ్ఞాన వేదిక,స్టెప్,ప్రగతి నారీ శక్తి, అవగాహన సంస్థల సంయుక్తాధ్వర్యంలో "మానవుడే మహనీయుడు" అంశంతో ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా "గ్లోబలైజేషన్ ప్రభావం,తెలుగుభాష,సంస్కృతుల పరిరక్షణ-ప్రజల,ప్రభుత్వాల కర్తవ్యం " తదితర అంశాలతో విద్యావంతుల,మేధావులతో చర్చాగోష్టి నిర్వహించారు.ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు,సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ వ్యవస్థాపకులు డాక్టర్ నూతలపాటి అరవింద్ మాట్లాడుతూ మంచిపాట సంగీతం,నృత్యం,సాహిత్యం విద్యార్ ్ధల మేధో వికాసానికి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు.విద్యాసంస్థ వార్షికోత్సవాల్లో తమ చిన్నారులచేత సినిమాల్లోని వికారపు సాహిత్యం,రణగణ ధ్వనులతో కూడిన పాటలు,నృత్యాల ప్రదర్శనలు,సమాజానికి ఏమాత్రం ఆరోగ్యకరం కాదని విద్యాసంస్థలు,తల్లిదండ్రులు గ్రహించాలని కోరారు.ఈ సందర్భంగా 100కు పైగా దేశభకి ్త,అభ్యుదయ,చైతన్య గీతాల సినీసంగీత విభావరి,సాంప్రదాయ నృత్యాలు విద్యార్థులను తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో చైతన్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి తనికెళ్ళ పార్ధసారధి,పొట్లూరి దేవి,అర్జా గజేంద్రరావు,ఏ.కళ్యాణి, సన్ శ్రీనివాసరావు,పాఠశాల డైరెక్టర్ బత్తిని మల్లికార్జునరావు,తదితరులు పాల్గొన్నారు.


## సౌత్ సెంట్రల్ రైల్వే జెడ్‌ఆర్‌యు సిసి సభ్యులుగా సీనియర్ బిజేపి నాయకులు గోరంట్ల

**గుంటూరు విద్య, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** సత్యనారాయణ నియమితులయ్యారు.ఈ సందర్భంగా గోరంట్ల సత ్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం బిజేపి రా ష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా కొనసాగుతున్న నేను గతంలో బిజేపి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉంటూ జిల్లా కార్యాలయం నిర్మాణంలో ముఖ్య భూమిక వహించానని వెల్లడించారు.పార్టీబలోపేతానికి అహరి ్నశలు పనిచేస్తున్న నన్ను రాష్ట్ర నాయకత్వం గుర్తించి సౌత్ సెంట్రల్ రైల్వే జెడ్‌ఆర్‌యు సిసి మెంబర్‌గా నియమించినందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రయాణీకుల అవసరాన్ని సమస్యలను,రైల్వే స్టేషన్ల అభివృద్ధిపై దృష్టి పెట్టి పని చేస్తానని నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర బిజేపి నాయకులు మెంబర్‌గా అవకాశం ఇచ్చిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుకి రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్‌కి మరియు రాష్ట్ర నాయకులు నలబోలు విష్ణుశ్రీకి జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్‌బాబుకి ధన్యవాదములు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.



## బాలానంద కేంద్రాల ఆధ్వర్యంలో వేసవి కళ శిక్షణ శిబిరం

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** స్థానిక బ్రాడీపేటలోని బాలానంద కేంద్రంలో వేసవి కళా శిక్షణ శిబిరం ఆహ్వానపత్రికలను,కరపత్రాలను విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ మే నెల1,2తేదీల నుండి కృష్ణనగర్ 1/1 బాలానంద కేంద్రం లోటస్ హైస్కూల్ బ్రాడీపేట2/2 బాలానంద కేంద్రంలో ఉదయం నుండి సాయంత్రం వరకు కూచిపూడి నృత్యం,గాత్ర సంగీతం,డ్రాయింగ్,చదరంగం,కీబోర్డు క్యాసియో,ఫ్లూట్ తదితర రంగాల్లో మూడు నుండి 8సంవత్సరాలు ఆపై పిల్లలకు శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు.వేసవి శిక్షణా శిభిరం అనంతరం సాధారణ విద్యాబోధనతో పాటు రెగ్యులర్‌గా కూడా ఆయా కళారంగాల్లో తరగతులు నిర్వహిస్తూ ఐఎస్‌ఓ సర్టిఫికేట్ అందజేయడంతో పాటు జాతీయ,అంతర్జాతీయ సంస్థలు నిర్వహించే వివిధ పోటీలకు శిక్షణ అందించినట్లు తెలిపారు.వివరాలకు కార్య క్రమాల కోఆర్డినేటర్ మాచిరాజు రాజేష్ ఫోన్ నం.91826 85890, 98855 29340లకు సంప్రదించాలని డాక్టర్ రాధాకృష్ణమూర్తి,గురుదత్‌లు తెలియజేశారు.కార్యక్రమంలో బండారుపల్లి శ్రీనివాసరావు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





దేవదాయ ధర్మదాయశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**బహిరంగవేలం సీల్డ్ టెండర్**

పల్నాడు జిల్లా, దుర్గి మండలం, అడిగొప్పల గ్రామంలో వెంచేసియున్న శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు ది.01.05.2023 నుండి ది.30.04.2024 వరకు దేవస్థాన ప్రాంగణంలోని ఖాళీ స్థలం నందు బొమ్మలు, ఇతర సామాగ్రిలు అమ్ముకొనుటకు ఖాళీ స్థలం అద్దెకు ఇచ్చు లైసెన్స్ హక్కునకు బహిరంగ వేలంపాట మరియు ఈ క్రింది తెలిపిన వివిధ రకాల ఐటములు సప్లయి చేయుటకు సీల్డ్ టెండర్లు ను నిర్వహించబడును. సీల్డ్ టెండరుదారులు షెడ్యూల్ కొరకు రూ.500/-లు చెల్లించవలసియున్నది. ది.26.04.2023 నుండి ది.28.04.2023 [illegible]

| క్ర.సం. | [illegible] | [illegible] | [illegible] |
|---|---|---|---|
| 1 | [illegible] | 10,000-00 | ది.01.05.2023 నుండి 30.04.2024 |
| 2 | [illegible] చేయుటకు | 10,000-00 | ది.01.05.2023 నుండి 30.04.2024 |
| 3 | ఆవుపాలు, గేదపాలు & పెరుగు సప్లయి చేయుటకు | 10,000-00 | ది.01.05.2023 నుండి 30.04.2024 |
| 4 | పూలు & పూలమాలలు వగైరాలు సప్లయి చేయుటకు | 10,000-00 | ది.01.05.2023 నుండి 30.04.2024 |
| 5 | శాలువాలు, కండువాలు & వస్త్రములు వగైరాలు సప్లయి చేయుటకు | 10,000-00 | ది.01.05.2023 నుండి 30.04.2024 |

పాటల వివరాలు మరియు షరతులు కొరకు 9390855670 ను సంప్రదించగలరు.

ఇట్లు / అమ్మవారి సేవలో / కార్యనిర్వహణాధికారి



**FORM NO.14**
**{See Regulation 33(2)}**

**OFFICE OF THE RECOVERY OFFICER-II**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**RC/186/2020** **20-03-2023**

**Canara Bank, Main Branch, Hindu College Compound, Guntur District**
**Versus**
**M/s. Balaji Cotton Traders & others**

To
**(CD 1) M/s Balaji Cotton Traders,** Rep by its Prop Sri Vanikuri Srinivasa Reddy, S/o Sambi Reddy, D.No.4-22-51/3/A, 2nd lane, Gowtham Nagar, Koritepadu, Guntur District.
**(CD 2) Sri Vanikuri Srinivasa Reddy, S/o Sambi Reddy,** D.No.149, Flat No.301, 2nd Floor, Raghava Towers, 3rd lane, Panduranga Nagar, Koritepadu, Guntur Corporation, Guntur District.
**(CD 3) Smt. Vanikuri Srilakshmi, W/o Srinivasa Reddy,** D.No.149, Flat No.301, 2nd Floor, Raghava Towers, 3rd lane, Panduranga Nagar, Koritepadu, Guntur Corporation, Guntur District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in OA/950/2017 an amount of Rs.2,67,15,700.00 (Rupees Two crore Sixty Seven Lakhs Fifteen Thousands Seven Hundred Only) along with pendentelige and future interest @ 12.00% p.a. with monthly rests from 12/10/2017 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **03/05/2023** at **10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

**Given under my hand and the seal of the Tribunal, on this date: 20/03/2023**
**(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer**



**OFFICE OF THE RECOVERY OFFICER-II**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

**FORM – 17**
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
**NOTICE FOR SETTLING A SALE PROCLAMATION**
**R.P. No.250 of 2019 in OA No. 485 of 2017**
**Canara Bank, Chandramouli Nagar Branch, Guntur**
**Versus**
**M/s Sai Maruthi Cotton Traders & others**

**(CD-1) M/s. Sai Maruthi Cotton Traders, Rep. by its Prop.** Sri Kompalli Madhu, D.No. 24-21-89, Workers Colony, Opp. Mini Lorry Stand, Etukuru Road, Guntur. OR D.No. 19-8-95, C/o SNR SSR Cotton Ginning Mill, Suryadevara Estate, Etukuru Road, Guntur.
**(CD-2) Sri Kompalli Madhu, S/o K. Malakondaiah,** D.No. 19-8-95, C/o SNR SSR Cotton Ginning Mill, Suryadevara Estate, Etukuru Road, Guntur.
**(CD-3) Smt. Kompalli Subbulu, W/o Malakondaiah,** D.No. 20-18-255, 8th Line, D.S. Nagar, Guntur.

Whereas in execution of Recovery Certificate dated 04.02.2020 in O.A. No. 485/2017 for Rs. 1,79,33,982/- with future interest @ 11.70% p.a. plus 2% penal interest with monthly rests from 16.06.2017 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.
You, the Certificate Debtors / Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

**SPECIFICATION OF PROPERTIES**
**Schedule of the property belongs to CDR-3**
All that part and parcel of the land measuring to an extent of 2420 sq.yds., covered by D.No.60/2 in Block no. 12, under patta no. 1053, situated at Ramachandrapura Agraharam, within the limits of Guntur District area, SRO Guntur, Guntur District bounded by: East: Site belongs to Yenuganti Chenchuprasad, South: Site belongs to Manikonda Kondaiah, West: Land belongs to Jagu Tiruvenngalam, North: Land belongs to Dasari Chittibabu.

**Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 22nd February, 2023)**
**(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer-II**
**Debts Recovery Tribunal, Visakhapatnam**

## నేడు స్వామివారి కానుకల లెక్కింపు

**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామివారి దేవస్థానం(పుట్ట)కు సంబంధించి స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను బుధవారం ఉదయం లెక్కించనున్నట్లు మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్, సభ్యులు, భక్తులు పాల్గొనాలని కోరారు.

## తిరుమలశెట్టికి సేవా పురస్కారం



**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న సేవలకు మెచ్చి అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్‌కు సేవా పురస్కారం విశ్వజనని ఫౌండేషన్ సంస్థ ఛైర్మన్ బొగ్గవరపు బ్రహ్మానందం అందజేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన ప్రథమ వార్షికోత్సవ సభలో టీవీ, సినీ, సేవా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులు చేతుల మీదుగా తిరుమలశెట్టి ఉమాశంకర్ అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా అవార్డు గ్రహీతను కార్యదర్శి గుడివాడ పవన్, పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

## ప్రభుత్వ మద్దతు ధరకు జొన్న, మొక్కజొన్న కొనుగోలు చేయాలి

**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు జొన్న, మొక్కజొన్నలను రైతులు, కౌలు రైతుల వద్ద నుండి తక్షణమే కొనుగోలు చేయాలని కోరుతూ టిడిపి నాయకులు ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవికి వినతిపత్రం అందజేశారు. స్థానిక ఎడిఎ కార్యాలయంలో టిడిపి నాయకులు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ జొన్న, మొక్కజొన్న కొనుగోలు చేసిన రైతుల ఖాతాల్లో తక్షణమే నగదు జమ అయ్యే విధంగా చూడాలన్నారు. ఖరీఫ్ సీజన్లో అకాల వర్షాలకు పొన్నూరు, పరిసర ప్రాంతాల్లో దెబ్బతిన్న వరిపొలాల రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి ప్రభుత్వం ఇంత వరకు అందించలేదన్నారు. మన చుట్టు ప్రక్కల మండలాల్లో చెల్లించినా పొన్నూరు మండలంలో మాత్రం ఇంత వరకు చెల్లించలేదన్నారు. తక్షణమే చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, నియోజకవర్గ పోల్ మేనేజిమెంట్ కో-ఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు,తమనం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయం కోసం-పుస్తకంతో నడక

**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** గ్రంథాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని మ్యాస్ట్రో గజల్ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జూలై 5వ తేదీ నుంచి గ్రంథాలయం కోసం-పుస్తకంతో నడక కార్యక్రమాన్ని నూతనంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు ముఖ్యమంత్రి ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చే విధంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దుతున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచడంతోపాటు డిజిటల్ గ్రంథాలయాలను కూడా ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. తరతరాల విజ్ఞానాన్ని అందించేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ గ్రంథాలయ వ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టాలమన్నారు. అందులో భాగంగానే వేసవి సెలవుల్లో గ్రంథాలయాల పట్ల మక్కువ కలిగించేందుకు యువతకు, విద్యార్థులకు వివిధ రకాల కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినప్పటికీ గ్రంథాలయాలకు, గ్రంథాలకు ఉన్న విశిష్టత ప్రత్యేకమన్నారు. జగన్మోహనరెడ్డి ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చే విధంగా, మంచి పేరు తెచ్చే విధంగా పనిచేస్తున్నామన్నారు. అన్ని జిల్లాల్లో ఉన్న గ్రంథాలయాల్లో అవసరమైన మౌలిక వసతులను కూడా కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రంథాలయాల అభివృద్ధిని బడ్జెట్ ప్రత్యేకంగా కేటాయింపులు చేశారని చెప్పారు. అనంతరం గజల్ శ్రీనివాస్‌ను శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు.



## రైల్వే కట్టపై ఉన్న కుటుంబాలను ఆదుకోవాలి

**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** రైలు పేట తొమ్మిదవ వార్డు, రైల్వే కట్టని ఆనుకొని యున్న 18కుటుంబాలకు రైల్వేశాఖ గుడిసెలను ఖాళీ చేయాలని నోటీసులను జారీ చేసింది. రైల్వే కట్టపై జీవనం సాగిస్తున్న 18కుటుంబాల వారు వైకాపా నాయకులు ఇరిగేషన్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి నారాయణరావు, యాదవ సంఘం అధ్యక్షుడు కొల్లేరు శ్రీనివాసరావులను వెంట బెట్టుకొని వచ్చి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. తాము ఇంటిని ఏర్పాటు చేసుకొనే వరకు గడువు ఇవ్వాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దృష్టికి కూడా తీసుకొని వెళ్ళినట్లు చెప్పారు. ఎమ్మెల్యే, తహశీల్దార్ రైల్వేశాఖాధికారులతో మాట్లాడి తమ సమస్య పరిష్కరించాలని కోరారు. తొమ్మిద వార్డు నాయకుడు జాలాది ఇస్సాకు తదితరులున్నారు.




## సేవా కార్యక్రమాలలో అంజుమన్ కమిటిదే అగ్రస్థానం

**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో అంజుమన్ కమిటీదే అగ్రస్థానమని ఆ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్ (మాము) అన్నారు. స్థానిక అంజుమన్ కమిటి కార్యాల యంలో అంజుమన్ కమిటి చేస్తున్న సేవా కార్యక్ర మాలకు ఆకర్షితులై కొంతమంది సభ్యత్వాన్ని తీసుకొ న్నారు. అంజుమన్ కమిటి చేస్తున్న సేవల్లో తాను కూడా భాగస్వామిని కావాలనే ఉద్దేశంతో షేక్ మహబూబ్ బాషా రూ.5వేలు చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని స్వీకరించారు. కమిటి సభ్యులు సభ్యత్వ రశీదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మొల్లా నసీరుద్దీన్‌బాషా,కోశాధికారి షేక్ కరీముల్లా,కార్యదర్శి షేక్ మస్తాన్ పాల్గొన్నారు.



## భూమిని ఆరోగ్యంగా ఉంచుకోవాలి

**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** రైతులందరూ పంటు పండే భూములను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సంగం డెయిరీ సీడ్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, నాబార్డు(నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్)ల సంయుక్త ఆధ్వర్యంలో పోస్ట్ హార్వస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ వాల్యూ అడిషన్ ఆఫ్ ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్ అనే అంశంపై ఐదు రోజులపాటు రైతులకు నిర్వహించనున్న ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడిని సాధించాలంటే నేలలో సేంద్రియ కర్బన పదార్థం ఎక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్పుడే పండిన పంటలు రుచికరంగా ఉండటంతోపాటు వాటిని ఎక్కువ రోజులు నిలువ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాబార్డు డెప్యూటీ జనరల్ మేనేజర్ ఎంఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ రైతుల కోసం ఇక్కడ నిర్వహిస్తున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతమైతే నాబ్ విజ్ఞాన్ పేరుతో ఇక్కడే ఒక ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులు ఎవరైతే కొత్త విషయాలను కనుగొనడానికి వెతుకుతారో...వారే సరికొత్త ఆవిష్కరణలను కనుగొంటారని చెప్పారు.అవకాశాలనేవి మన వద్దకు రావని, మనమే వాటిని వెతుక్కుంటూ వెళ్ళాలని తెలియజేశారు. ఆహార వనరులు ఎక్కువగా దుర్వినియోగం అవుతున్నాయని, ఇలాగే కొనసాగితే దేశంలో 2050నాటికి ఆహార కొరత ఏర్పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాబార్డు జిల్లా డెవలప్‌మెంట్ మేనేజర్ శరత్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## టిట్కో గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**బాపట్ల.ఏప్రియల్25,ప్రభాతవార్త :**

టిట్కో గృహాలు వేగంగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం టిట్కోగృహనిర్మాణాల పై సంబందిత శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిర్మించ తలపెట్టిన టిట్కో గృహాలను నిర్ణిత సమయంలో పూర్తి చేయాలన్నారు. బాపట్ల జిల్లా పరిదిలోని అద్దంకి పట్టణంలో 960 గృహాలు నిర్మిస్తుండగా రేపల్లె పట్టణంలో 1344 గృహనిర్మాణాలు వివిధ స్థాయిలో నిలిచిపోయాయన్నారు. రేపల్లె పట్టణంలో ఎస్‌పిసిఎల్ కంపెని నిర్మిస్తుండగా రూ.120 కోట్ల బిల్లులు పెడ్డింగ్‌లో ఉండటం పై ఆయన ఆరా తీసారు.అద్దంకి పట్టణంలో ఎల్‌అండ్‌టి కంపెనీ ఎజన్సీగా వ్యవహారిస్తుందని అ సంస్థకు రూ.100 కోట్ల బిల్లులు పెడ్డింగ్‌లు ఉన్నాయన్నారు. ప్రస్తుతం సంబందిత ఏజన్సీలకు నోటీలసులు జారీ చేసినప్పటికి పనులు ప్రారంబించకపోవడం పై అధికారుల పై ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. తరుపరి సమావేశానికి ఎజన్సీ ప్రతినిధులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. అద్దంకి పట్టణం మూర్జవారిపాలెం 1.5 ఏకరా భూమి కావాలని ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపించటం జరిగిందన్నారు. అదే విధంగా గుంజివారిపాలెంలో మరో మూడు ఎకరాల భూమిని సేకరించాలన్నారు. భూ సేకరణకోసం అవసమైన రూ.45లక్షల నిధులు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపిచామని ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతంలో ని జగనన్న కాలనీల్లో చేపట్టిన గృహాలు 3 నెలలోగా పూర్తి చేయాలని అధికారులను అదేశించారు.ఈ సమావేశంలో టిట్కో కార్యనిర్వాహాక ఇంజనీర్ జి.ప్రసాదరావు,ఎల్‌డిఎం కృష్ణానాయక్,మెప్మా పిడి పివి నారాయణ,మున్సిపల్ కమీషనర్‌లు,ఇంజనీర్‌లు,తదితరులు పాల్గొన్నారు.



## నాటు సారా తయారిచట్టరిత్యా నేరం

### -1000 లీటర్ల బెల్లం ఊట ద్వంసం,15 లీటర్ల నాటుసారా స్వాదీనం

**బాపట్లరూరల్,ఏప్రియల్25,ప్రభాతవార్త :**

ప్రభుత్వ నిషేదిత నాటుసారా తయారి చట్టరితా య నేరమనిజిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. మండల పరిదిలోని వెదుళ్ళపల్లి గ్రామంలో అక్రమంగా తయారు చేస్తున్న నాటు సారా స్థావరాలపై జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అదేశాల మేరకు మంగళవారం కార్టెన్‌సెర్చ్ కార్యక్రమాని ౖ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నాటు సారా తయారి చట్టరిత్యా నేరమన్నారు.మండల పరిదిలోని బేతపూడి గ్రామం లో స్టువార్టుపురం ఎదురుగా ఉన్న రైల్వే పోరంబోకు ప్రాంతంలో వెదుళ్ళపల్లి,బాపట్ల రూరల్,చందోలు,స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అద్వర్యంలో నాటు సారా తయారికి సిద్దంగా ఉంచిన 1000 లీటర్ల బెల ం ఊటను ద ్వంసం చేసి ,15 లీటర్ల నాటు సారా,మూడు కేజిల నల్లబెల్లం,1కెజి సూపర్‌పాస్పెట్,20 కేజిల కరక్కాయలను స్వాదీనం చేసుకున్నారన్నారు. నాటు సారా సేవించటం వలన అనేక రకాలైన ఆరోగ్య సమస్యలతో పాటు కొన్ని సందర్బాలలో మరణించే అవకాశం కూడా ఉందన్నారు. నాటుసారా తయారి,విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అటువంటివారిపై పిడి యాక్ట్ అమలు పరుస్తున్నామన్నారు. అవసరమైతే జిల్లా భహిష్కరణకు కూడా వెనకాడేదిలేదన్నారు.నాటుసారా తయారి దారులకు అవసరమైన ముడి సరుకులు అమ్మేవారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాటు సారాను జిల్లా నుంచి పూర్తిగా నిర్మూలించే వరకు దాడులు నిరంతరం కోనసాగుతూనే ఉంటాయన్నారు. ఏదైనా చట్టవ్యతిరేక కార్యక్రమాకలు సంబందించిన సమాచారం తెలిసిన యేడల వెంటనే సంబందిత పోలీస్ స్టేషన్‌కు లేదా 100,112 నెంబర్‌లకు సమాచారం అందించాలని ఆయన కోరారు.కార్టన్‌సెర్చ్‌లో వెదుళ్ళపల్లి ఎస్ఐ నాగశ్రీను,బాపట్ల రూరల్,కర్లపాలెం,చందోలు,పోలీస్‌స్టేషన్‌ల ఎస్ఐలు,స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో,సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల్లో కెఎల్‌యు విద్యార్థులకు అభినందనలు

**తాడేపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ఈనెల 22,23వ తేదీల్లో గుంటూరు జిల్లాలోని కారి్తకేయ డిఫెన్స్ అకాడమీలో జరిగిన 9వ ఏపి ఇంటర్ సీనియర్ జిల్లా స్థాయి వుషు ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని కెఎల్ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తున్న ముగ్గురు విద్యార్థులు వివిధ రకాల పతకాలు సాధించారు.దీంతో విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు విద్యార్థులను అభినందించారు.గుంటూరు కు చెందిన ఎం.గోపిచంద్ వర్శిటిలో సివిల్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా,కృష్ణా జిల్లాకు చెందిన డి.ఆదిత్య ఎంబిఏ మొదటి సంవత్సరం,ఎం.బ్రహ్మేంద్ర ట్రీపుల్‌ఈ తృతీయ సంవత్సరం చదువుతున్నారు.వీరు ఆత్మ వుషు అనే క్రీడపట్ల ఆసక్తితో నేర్చుకుని జిల్లా స్థాయిలో రజిత పతకాలు సాధించడంతో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర ్మ, ప్రొఫెసర్ విసి డాక్టర్ ఎన్.వెంకటరామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్,క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్,డాక్టర్ కె.సుజాత,వ్యాయామ అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## పౌరాణిక నటులు కాజా శివశంకరరావు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, ఏప్రియల్ 25, ప్రభాత వార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం పెమ్మసాని ధియేటర్‌లో ఎన్టీఆర్ నటించిన ఎర్రకోట వీరుడు చిత్రాన్ని ప్రదర్శించారు. జానపద చిత్రం కావడంతో విశేషంగా ప్రేక్షకులు చిత్రాన్ని తిలకించారు. శత జయంతి సత్కారాల పండుగలో భాగంగా ప్రముఖ పౌరాణిక, సాంఘీక, నాటక కళాకారుడు కాజా శివశంకరరావును ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, షేక్ మస్తాన్‌బాషా, ఆరాధ్యుల ఆదినారాయణ, కుమార్‌బాబు, షేక్ ఖాదర్‌బాబు, తాడిబోయిన శివనాగేశ్వరారవులు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, సోమవరపు సాంబశివరావు, పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, తదితర కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.



## పేరెంట్స్ కమిటీ ద్వారా సామాజిక తనిఖీ చేయించాలి

తెనాలి, ఏప్రియల్ 25, ప్రభాత వార్త : పాఠశాలల్లో విద్య ప్రమాణాలు మెరురయ్యే దిశగా పేరెంట్స్ కమిటీ బాధ్యతాయుతమైన పాత్రపోషించాలని సామాజిక తనిఖీలను చేపట్టాలని మండల విద్యాశాఖాధికారి ఎం.లక్ష్మీనారాయణ సూచించారు. మంగళవారం మారీసుపేటలోని నల్లమోతు చెంచురామానయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో తెనాలి, కొల్లిపర మండలలాకు చెందిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం మండల విద్యాశాఖారి ఎం.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ అమరావతి ఎస్‌పిడి ఆదేశాల మేరకు సపోర్టింగ్ ఆఫ్ ఆంధ్ర లెర్నింగ్ ట్రార్ఫ్‌మేషన్ శ్లాట్ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో చేపడుతున్న నాడునేడు పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో పాఠశాలల్లో సామాజిక తనిఖీ, తల్లిదండ్రుల ద్వారా నిర్వహించ వలసిన ముఖ్యమైన అంశాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శిక్షణను అందించడం జరిగింది. జిల్లా రీసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన ఎం.ఏడుకొండలు ఉన్నం ప్రసాద్, పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ ద్వారా సామాజిక తనిఖీ నిర్వహణ యాప్‌లో వివరాలు నమోదు చేయడం గురించి ప్రాధానోపాధ్యాయులకు సవివరంగా తెలియజేశారు. సామాజిక తనిఖీ ప్రశ్నాపత్రంలో మొత్తం ఆరు ప్రధాన అంశాలు ఉంటాయన్నారు. 42ఉప అంశాల గురించి 107ప్రశ్నల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల లెక్చరర్ పి.పోలేరు, కొల్లిపర పరిశీలకులు యోగేశ్వరరావు, ఎం.ఆర్‌సిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## శంకర నామంతో మార్మోగిన స్వర్ణపురి

**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** జయ జయ శంకర...హర హర శంకర....జయ జయ శంకర....హర హర శంకర నామస్మరణతో స్వర్ణపురి పట్టణం మార్మోగిపోయింది. బ్రాహ్మణ బజారులోని శంకర మఠంలో వేంచేసియున్న శ్రీ శంకరస్వామివారికి మంగళవారం జయంతి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్ఎస్‌వి ప్రసాద్ కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించారు. తొలుత స్వామివారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, రుద్రాభిషేకాలు తదితర పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. జానపాటి శివప్రసాద్ శాస్త్రి, చావలి పవన్‌కుమార్, మారుతీ శాస్త్రి, ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరిగింది. సాయంత్రి 6గంటలకు శ్రీ స్వామివారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆసనంపైకి వేంచేపుచేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవం బయలుదేరే ముందుబ్రాహ్మణ మహాసభ అద్యక్షుడు పివిఎస్ఎస్‌వి ప్రసాద్ కూష్మాండ హారతి, నారికేళ హారతి ఇచ్చి స్వామివారి గ్రామోత్సవానికి జెండా ఊపారు. గ్రామోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయ జయ శంకర...హర హర శంకర నినాదాలు చేశారు. శంకరమఠం నుండి బయలుదేరిన విజయ యాత్ర ఒన్‌వేలో నుండిపోలీస్ స్టేషన్, తాలూకా, గాంధీబొమ్మసెంటర్, కూరగాయల మార్కెట్, ఎస్పీపీపీ రోడ్డు మీదుగా దేవాలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో దేశిరాజు శ్రీనివాసరావు, డిబిజి తిలక్, రామశాస్త్రి, ఎఆర్‌కెఎస్టీ సాయి, తాండవకృష్ణ, మురళీ తదితరులు పాల్గొన్నారు.



## మామిడి భానుశ్రీకి డాక్టరేట్

**బాపట్ల.ఏప్రియల్25,ప్రభాతవార్త :**

బాపట్ల పట్టణంలోని దగ్గుమల్లివారిపాలెంకు చెందిన మ్యాథ్స్ లెక్చరర్ మామిడి భానుశ్రీ కి అచార య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.ఈ సందర్బంగా చీరాల సెయింట్ గ్రోగరీ బీఈడీ కళాశాలలో మ్యాథ్స్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న బానుశ్రీ మంగళవారం మాట్లాడుతూ తాను ఇంపాక్ట్ అఫ్ వెల్ బియింగ్ ఆన్ అకడమిక్ ఎచీవ్‌మెంట్ అఫ్ సెకండరీ స్కూల్స్ స్టూడెంట్స్ అనే అంశంపై తాను చేసిన పరిశోధనలకు గానూ అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రధానం చేయడం జరిగిందన్నారు. సెయింట్ జోసెఫ్ కాలేజ్ అఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ టి.స్వరూపారాణి అధ్వర్యంలో చేసినపరిశోధనకు ఈ గౌరవాన్ని అందుకున్నామని అమె తెలిపారు. డాక్టరేట్ అందుకున్న భానుశ్రీని పట్టణ ప్రముఖులు,స్నేహితులు,బందులు పలువురు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నియంత్రణ

### ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్

**తెనాలి, ఏప్రియల్ 25, ప్రభాత వార్త :** పరిసరాల పరిశుభ్రతతోనే ప్రాణాంతకమైన దోమలను నియంత్రించ గలుగుతామని మలేరియా, ఫైలేరియా వంటి అనారోగ్య సమస్యకు కారణమయ్యే ఎనాఫిలస్ దోమల నుండి రక్షణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళ వారం పురపాలక సంఘం పట్టణ మలేరియా, ఫైలేరియా యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆడ ఎనాఫిలస్ దోమ కాటు వలన ఒకరి నుండి మరొకరికి మలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుందని, దోమలు నీటిలో గుడ్లు పెడతాయి కాబట్టి మనం నివశించే పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడటం వలన మలేరియా వ్యాప్తిని అరికట్టవచ్చునన్నారు. మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు మాట్లాడుతూ సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమల ద్వారా వ్యాపించే అంటు వ్యాధులను నియంత్రించే విషయంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, హెల్త్ ఆఫీసర్ పిహెచ్ నిర్మల, వార్డు కౌన్సిలర్ గొడవర్తి సాయి హారేరామ్, శానిటనీ ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, అసిస్టెంట్ మలేరియా అధికారి వి.పున్నారెడ్డి, పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్.ఉమాకాంత్, ఫైలేరియా సబ్ యూనియట్ లక్ష్మీనరసయ్య, జూనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ సైదులు, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాసరావు, హెల్త్ సెక్రటరీలు, ఆర్‌పిలు గాంధీ చౌక్ వరకు ర్యాలీలో పాల్గొని ఆ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి దోమల నియంత్రణ ద్వారా మలేరియాని అరికడతామంటూ ప్రతిజ్ఞ చేశారు.




## వేసవి దాహార్తిని తీర్చే దిశగా చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

**తెనాలి,ఏప్రియల్ 25, ప్రభాత వార్త :** పట్టణ ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ కూడళ్ళలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటును ఓ కార్యచరణగా చేపడుతున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు మంగళవారం సూర్యశిల్పశాల ఎదురు వీధిలో ఎన్‌ఆర్‌కె శర్మ ఎలక్ట్రానిక్ షాపు ముందు 3వ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా హరిప్రసాద్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యుల కార్యచరణకు అనుగుణంగా తగు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆ దిశగా ఈ వేసవిలో పట్టణంలో 20వరకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సంకల్పాన్ని ముందుకు తీసుకువెళ్ళడం ముదావహమన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవి దాహార్తిని తీర్చే చలివేంద్రాల్లో ప్రారంభ సందర్భంగా మజ్జిగ పంపిణీకి తగు ప్రాధాన్యత కల్పిస్తున్నామని, చలివేంద్రాల ఏర్పాటుకు అవసరమైన కూలర్లు, సురక్షితమైన మంచినీటిని సంఘం ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల కో ఆర్డినేటర్ మద్దాలి శేషాచలం, తూనుగుంట్ల సుబ్బారావు, సి.వి.రమణ, కొల్లా గురునాధ గుప్తా, కె.రఘునాధ గుప్తా, చుండూరు సాయి, పాటిబండ్ల శ్రీనివాసరావు, షేక్ మీరావలి, కుర్రా శ్రీనివాస్, మునిపల్లె వంశీ, ఎం.ఎస్.ఆర్.గుప్తా, కొమ్మూరు నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## నేటి నుండి తెనాలిలో జాతీయ స్థాయి ఆహ్వాన నాటికల పోటీలు

**తెనాలి, ఏప్రియల్ 25, ప్రభాత వార్త :** కళలకు నెలవు కళాకారులకు కొలువు కళాభిమానుల కల్పతరువైన తెనాలి పట్టణంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నాటక కళాపరిషత్ జాతీయ స్థాయి ద్వితీయ ఆహ్వాన నాటికల పోటీలు ఈనెల 26నుండి 29వ తేది వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం వేదికగా ప్రారంభం కానున్న జాతీయ స్థాయి ఆహ్వాన నాటికల పోటీలను అతిరధ మహారధుల సారధ్యంలో ఘనంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిధిగా ఎపి సాంస్కృతిక, టూరిజం శాఖ మాత్యులు ఆర్.కె.రోజా సెల్వమణి, గౌరవ అతిధులుగా వైఎస్ఆర్‌సిపి నాయకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి, స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్‌లు ప్రారంభ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా ప్రారంభ సందర్భంగా తొలిరోజు హర్ష క్రియేషన్స్ విజయవాడ వారి స్వర్ణ కమలాలు సాంఘీక నాటికను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఇదే సందర్భంలో జిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు కొండా శివారెడ్డి, సినీ దర్శకులు జి.అశోక్‌కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బూరెల నాంచారమ్మలను వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ ఎచ్యూమెంట్ పురస్కారాలతో సత్కరించనున్నట్లు తెలిపారు. 27న సాయంత్రం 5.30గంటలకు హేలాపూరి కల్చరల్ అసోసియేషన్ ఏలూరి వారి మనసున మనసై సాంఘీక నాటిక రెండవ ప్రదర్శనగా అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి ఐదు పదులు సాంఘీక, నాటిక, మూడవ ప్రదర్శనగా నడింపల్లి వెంకట సుబ్బారావు మెమోరియల్ సాతులూరి వారి ఆనందం ఆనందమాయో సాంఘీక ప్రదర్శలు ఉంటాయని, 28న సాయంత్రం అమృతలహారి ధియేటర్ ఆర్ట్స్ గుంటూరు వారి నాన్న నేవచ్చేస్తా సాంఘీక నాటిక, రెండవ ప్రదర్శనగా కళాంజలి హైదరాబాద్ వారి రైతే రాజు సాంఘీక నాటిక, 3వ ప్రదర్శనగా ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారి ప్రక్షాళన సాంఘీక నాటిక ఉంటాయని చివరిగా 29వ తేదిన మైత్రీ కళానిలయం విజయవాడ వారి ఇతిహాసం సాంఘీక, అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా గిరిజా ఆర్ట్స్ అకాడమీ తెనాలి వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన అనంతరం ముగింపు సభ కార్యక్రమాలు ఉంటాయని ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న వైఎస్ రాజశేఖరరెడ్డి నాటక కళాపరిషత్ ద్వితీయ జాతీయ స్థాయి ఆహ్వాన నాటికల పోటీలను జయప్రదం చేయాలని నిర్వాహకులు కళాకారుల సంఘం అధ్యక్షులు ఎం.సత్యనారాయణశెట్టి, ప్రఖ్య చిల్డ్రన్స్ ఆర్ట్స్ ధియేటర్ వ్యవస్థాపకులు ఆరాధ్యుల కన్నాలు కోరారు.

# శిశుమందిర్ ప్రాంతంలో విద్యుత్ పోల్స్, లైట్లు ఏర్పాటు

: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



**నరసరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తూ గడపగడపకు కార్యక్రమంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక శిశుమందిర్ ప్రాంతంలో ఉన్న వార్డులలో విద్యుత్ పోల్స్, లైట్లు ఏర్పాటుకు సంబంధించి పనులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి-1 సెక్షన్ పరిధిలో ఉన్నటువంటి 31,32,33,34 వార్డులలో స్థానికులు గడపగడపకు కార్యక్రమంలో తెలియజేసిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీధిదీపాలు లేవని మహిళలు తమకు తెలియజేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పురపాలక సంఘాలపై భారం లేకుండా విద్యుత్ సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు చేయూతను అందిస్తుందన్నారు. గతంలో బాబాపేట ప్రాంతంలో ఇదే విధంగా విద్యుత్ సౌకర్యాలను, మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు వన్‌టౌన్ ఎస్.ఐ. నిమ్మకూరి వెంకటేశ్వరరావు మంగళవారం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ మృతుడు నల్ల చొక్కా ధరించి సుమారు 50-55 సంవత్సరాల వయస్సు కలిగి ఉంటారన్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం

**రొంపిచర్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని మండల కేంద్రమైన రొంపిచర్లలో మంగళవారం నిర్వహించారు. వి.రెడ్డిపాలెం, రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ కార్యక్రమాలు జరిగాయి. అవగాహన ర్యాలీలు, డిడిఓ డాక్టర్ ఎస్.రేవతిబాయి, వైద్య అధికారి డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ మురుగునీటితో దోమలు అధికంగా పెరుగుతాయన్నారు. త్రాగి పడవేసిన కొబ్బరిబొండాలు, టైర్లు, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. దోమ తెరలను వాడాలని సూచించారు. జ్వరం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, శ్రీనివాసరావు, సుజాతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు 350 సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు

**నరసరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న 350 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలియజేశారు. మొత్తం 420 మంది విద్యార్థులకు గాను 350 మంది



విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయని ఆయన తెలిపారు. 2022-2023 సంవత్సరంలో 350 మందికి ఉద్యోగాలు రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రముఖ సంస్థలలో రూ.29 లక్షల ప్యాకేజీ, రూ.26 లక్షలు అత్యధిక వేతనాలను తమ విద్యార్థులు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కళాశాలలో విద్యార్థులకు అందించే ప్రత్యేక శిక్షణ ఉద్యోగాల సాధనకు దోహదపడుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.సాంబశివరావు, శ్రీకాంత్ పాల్గొన్నారు. విద్యార్థులను ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, వైస్ ఛైర్మన్ బత్తిన నాగేశ్వరరావులు అభినందించారు.

# చంద్రబాబునాయుడు పర్యటనకు అనుమతి కోరుతూ టిడిపి వినతిపత్రం

**నరసరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పల్నాడు జిల్లాలో నిర్వహించే పర్యటనకు అనుమతి కోరుతూ జిల్లా కలెక్టర్, ఎస్పీలకు మంగళవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలలో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, బి.వందనాదేవి మాట్లాడారు. జిల్లాలోని పెదకూరపాడు, సత్తెనపల్లిలలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరుగుతుందన్నారు. పార్టీ అధినేత



నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. రోడ్‌షోలు, బహిరంగ సభలు జరుగుతాయన్నారు. గతంలో చంద్రబాబు పర్యటనకు సంబంధించి అధికారపార్టీకి చెందిన కొందరు అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారని, ర్యాలీపై దౌర్జన్యం చేశారని గుర్తు చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయాలని కలెక్టర్, ఎస్పీలను కోరామని డాక్టర్ అరవింద్‌బాబు తెలిపారు. ప్రతిపక్ష నాయకునికి రక్షణ కల్పించాలని, అల్లర్లు జరగకుండా చూడాలన్నారు. చంద్రబాబు పర్యటనలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే అందుకు పూర్తి బాధ్యత అధికార వైఎస్సార్‌సీపీ, పోలీసులు వహించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, భీమినేని వందనాదేవిలు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధీర్, కడియం కోటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఎడ్ల బలప్రదర్శన ప్రారంభం

**దాచేపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీవీర్ల అకమ్మతల్లి 23వ వార్శికోత్సవ కొలుపుల తిరునాళ్ళ మహోత్సవం మంగళవారంతో ప్రారంభమైంది. ఉదయం పట్టణంలోని బొడ్రాయికి జలబిందెల కార్య క్రమం మేళతాలాలతో నిర్వహించారు . మహిళలు పెద్ద ఎత్తున జలబిందెలతో బొడ్రాయికి అభిషేకంతో శ్రీవీర్ల అంకమ్మ కొలుపులు ప్రారంభమయ్యాయి. సాయంత్రం పాలపళ్ల విభాగంలో ఎడ్ల ప్రదర్శన బండలాగుడు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ



పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి 24 జట్లు పాల్గొన్నాయి. రాత్రి వెలలో కూడా విద్యుత్ కాంతుల నడుమ పోటీలు నిర్వహిస్తున్నారు. గెలుపొందిన ఎడ్ల జతలకు రేపు ఉదయం బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. బుధవారం నుండి మహాన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు.

# వడ్డెర సంక్షేమ సంఘం సభ్యత్వంతోనే కుటుంబ సంక్షేమం

**యడ్లపాడు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** అంధ్ర ప్రదేశ్ సమైక్య వడ్డెర సంక్షేమ సంఘం నిర్వహించుతున్న వడ్డెర సంక్షేమ సంఘం సభ్యత్వంతీసుకొని తమ కుటుంబ స ంక్షేమానికి ఉపయోగ కరంగా ఉంటుందని అంధ్రప్రదేశ్ సమైక్య వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు శివయ్య పేర్కొన్నారు. మంగళవారం యడ్లపాడు గ్రామంలో నిర్వహించిన వడ్డెర ఆత్మీయ సమావేశంలో అయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర సంక్షేమ సంఘం తరుపున సభ్యత్వ నమోదుకార్యక్రమాన్ని నిర్వహించుతున్నామని, ప్రతి వడ్డెర కులస్థుడు విధిగా సభ్యత్వం తీసుకుంటే వారి కటుంబాలకు అండగా ఉంటూ ప్రభుత్వం అందించే పెళ్లికానుక 5వేలు, ఎవరైనా కుటుంబంలో చనిపోతే మట్టి ఖర్చుల క్రింద 5వేలు మరియు లేబర్ యూనియన్ కార్డు కూడా ఉచితంగా కుటుంబానికి అందజేయటం జరుగుతుందని, సభ్యత్వం ఉన్నవారికి అనేక ప్రయోజనాలు అందుతాయన్నారు. మన హక్కుల సాధనకు మన సభ్యత్వం ఎంతగానో ఉపయోగ పడుతుందని, దీని ద్వారా ప్రభుత్వం నుండి మనకు అందవల్సిన అనేక పథకాలు సాదించుకోవటానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెం అంజమ్మ, గౌరవ అధ్యక్షులు దేరంగుల హనుమంతరావు, జనరల్ సెక్రటరీ తన్నెరు సురేష్‌బాబు, బాపట్ల జిల్లా కార్మిక అధ్యక్షుడు మల్లెల శ్రీను, అధికార ప్రతినిధి వేముల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# రంగారాయ మెడికల్ కాలేజి మెన్స్‌హాస్టల్‌కు శంకుస్థాపన



**చిలకలూరిపేట, ఏప్రిల్25, ప్రభాతవార్త:** కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజ్ మెన్స్ హాస్టల్‌కు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత విశ్వనాథ్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, మరియు కాకినాడు సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బండారుపల్లి భాస్కరరావు భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, ఏప్రిల్25, ప్రభాతవార్త:** సీనియర్ టిడిపి నాయకుడు సూరావారిపల్లి గ్రామ వాస్తవ్యుడు బండారుపల్లి భాస్కరరావు మంగళవారం మృతి చెందారు. కాగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు భాస్కరరావు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు పర్చూరు, యద్దనపూడి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 12వ వార్డులో ఇన్నర్ కనెక్షన్ పరిశీలన



**చిలకలూరిపేట, ఏప్రిల్25, ప్రభాతవార్త:** 12వ వార్డులో మంచినీటి పైప్‌ల ఇన్నర్ కనెక్షన్‌లను మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని పరిశీలించారు. వార్డునందు మంచినీటి సమస్య ఉందన్న సమాచారంతో వార్డులో ఛైర్మన్ పర్యటించి పలు సమస్యల ను పరిష్కరించారు. ఈ కార క్రమంలో 12వ వార్డు ఇన్‌చార్జి ఎడ్ల సురేష్, 14వ వార్డుకౌన్సిలర్ షేక్ జమీల తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా 13వ వార్డునందు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు. డ్రైనేజిస్ గ్యాంగ్ వర్క్‌ను మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ చుక్కల గోవిందరావు, శానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్ పోస్టర్ ఆవిష్కరణ



**చిలకలూరిపేట, ఏప్రిల్25, ప్రభాతవార్త:** జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్ సర్వేలోని తొలి 15 రోజులలో కోటి కుటుంబాలు పాల్గొనగా, ముఖ్యమ ంత్రి జగనన్న పాలనకు మద్దతుగా 79లక్షలకు పైగా మిస్‌డ్ కాల్స్ వచ్చిన సందర్భంగా మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, వైసిపి నాయకులు విడదల గోపి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, వైసిపి నాయకులు తోట బ్రహ్మాసా ్వములు, రాచమంటి చింతారావు, విడదల శ్రీనివాసరావు, పఠాన్ సుభాని, బండ్ల శ్రీనివాసరావు, బేరింగ్ మౌలాలి, గుంజి వీరాంజనేయులు, ఇక్కుర్తి పవన్, పఠాన్ దౌలత్‌ఖాన్, ఉస్మాన్, బాజీ, ఉదయగిరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి చలివేంద్రం ప్రారంభం



**చిలకలూరిపేట, ఏప్రిల్25, ప్రభాతవార్త:** వేసవికాలం ప్రజలు ఇబ్బంది పడకుండా మంచినీటి చలివేంద్రాలు ఎర్పాటు చేయాలన్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరు రోడ్‌లోని ఎయంజి ఎదురుగా ఉన్న చెక్‌పోస్ట్ వద్ద మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వైసిపి నాయకులు తోట బ్రహ్మస్వాములు, మద్దిరాల విశ్వనాథం,కోటానాయక్, శీను, మార్కెట్ యార్డ్ కమిటి మెంబర్స్, డైరక్టర్లు, మాజీ చైర్మన్లు, మాజీ డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇర్లపాడు సర్పంచ్ మంగు రమాదేవికి ఘనసత్కారం



**నాదెండ్ల, ఎప్రిల్25, ప్రభాతవార్త:** నేషనల్ పంచాయితీ డే సందర్బంగా ఉత్తమ అవార్డు అందుకున్న మంగు రమాదేవిని మండల కేంద్రమైన నాదెండ్ల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా ఎంపిపి తలతోటి రాణి, జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్, ఎంపిడిఓ జాకీర్ హుస్సేన్‌లు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా నీటి సమృద్ధి, జలవనరుల ఉపయోగంలో అవార్డులు పొందిన తూబాడు సర్పంచ్ కాశయ్య, పంచాయితీ సెక్రటరి మాధవి, జరీనాబేగంలను కూడా ఎంపిపి కార్యాలయంలో ఘనంగా సత్కరించి అభినందించారు.

# ఆదిత్య బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదిశంకరాచార్య జయంతి



**చిలకలూరిపేటటౌన్, ఏప్రిల్25, ప్రభాతవార్త:** ఆదిత్య బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం ఆదిశంకరాచార్యుల జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిశంక రాచార్యుల చిత్రపటానికి పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవాసమి తి గౌరవ అధ్యక్షులు చల్లా విజయ్‌కుమార్, అధ్యక్షుడు ఏకా మారుతీ రామశర్మ, కార్యదర్శి పోలూరి రామచంద్రమౌళి, పావులూరి శేషగిరి, కాజా వెంకటలక్ష్మీనారాయణ, జానపాటి నారాయణమూర్తి, ధూళిపాళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మలేరియాపై అవగాహన కార్యక్రమం

**చిలకలూరిపేట, ఎప్రిల్25, ప్రభాతవార్త:** ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని మలేరియా డిపార్డ్‌మెంట్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంగన్‌వాడీ సెంటర్లలో, ప్రభుత్వ పాఠశాలలలో, సచివాలయ పరిధిలో ఉన్న ప్రాంతాలలో మలేరియా సిబ్బంది మలేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, అదేవిధంగా మంచినీటిని కూడా కాచి వడగట్టుకొని త్రాగాలని, తదితర జాగ్రత్తలు ప్రజలకు, విద్యార్థులకు తెలియచేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమకాటుకు గురికాకుండా తగుజాగ్రత్తలు వహించాలని తెలిపారు. కార్యక్రమంలో మలేరియా సబ్‌యూనిట్ అఫీసర్ ఆర్‌సిహెచ్ నారాయణ, హెల్త్ సూపర్‌వైజర్లు చలమా రెడ్డి పాల్గొన్నారు.

# వరికపూడిశెల ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అటవీ అనుమతులు



**వినుకొండ, ఏప్రిల్25, ప్రభాతవార్త:** పల్నాడు ప్రాంత ప్రజల దశాబ్ధాల కల వరికపూడిశెల ప్రాజెకు ్ట నిర్మాణానికి కేంద్రం నుంచి అటవీ అనుమతులు లభించాయి. నర్సరావుపేట ఎంపి శ్రీ కృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అధికారుల కృషితో ప్రాజెక్టుకు అడ్డంకులు తొలగి ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత ్వం నుంచి పంపిన నివేదికలను కేంద్రం పరిశీలించి నేషనల్ బోర్డ్ ఆఫ్ వైల్డ్ లైఫ్ క్లియరెన్స్ నుంచి అనుమతులను మంగళవారం జారీ చేసింది. వెల్దుర్తి మండలంలోని గంగలకుంట సమీపంలో నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగాల్సి ఉంది. ప్రాజెక్టు పూర్తయితే మాచర్ల, వినుకొండ, బొల్లాపల్లి, వెల్దుర్తి, మండలాల్లో 70 వేల ఎకరాలకు సాగునీరు, 4.5 లక్షల మందికి తాగునీరు వసతి కల్పించవచ్చు.

# వేసవి జాగ్రత్తలు, వడదెబ్బ నివారణపై అవగాహన

**వినుకొండ, ఏప్రిల్25, ప్రభాతవార్త:** వేసవి జాగ్రత్తలు, వడదెబ్బ నివారణపై ఆయుష్ వైద్యులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. ఎండ తీవ్రతను అధికమించేందుకు బొబ్బరినీరు, మజ్జిగ, మంచినీరు అధికంగా తీసుకోవాలని, కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ఉదయం 9 తరువాత బయటకు రావద్దన్నారు. తలకు రక్షణగా గొడుగు, టోపీ, రుమాలు వాడాలన్నారు. రోగ నిరోదక శక్తి పెంచే ఆహార పదార్థాలు అధికంగా తీసుకోవాలని చెప్పారు. అనంతరం ఆయుష్ మందులు పంపిణీ చేశారు.

# రాష్ట్ర ప్రజల నమ్మకం జగనన్న



**నూజెండ్ల, ఏప్రిల్25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని రాష్ట్ర ప్రజల నమ్మకం, భరోసా జగనన్నే అని వినుకొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయియాదవ్ అన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలో మా భవిష్యత్-మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వినుకొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ చిన్నబ్బాయియాదవ్, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, నూజెండ్ల ఎంపిపి మేడం జయరామిరెడ్డి, జెడ్పిటిసి జడ్డా సుబ్బులు రామయ్య తదితర నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కన్వీనర్లు, గృహసారధులతో ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ పథకాలు వివరించారు.

# నకరికల్లులో ప్రపంచ మలేరియా దినోత్సవం

**నకరికల్లు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నకరికల్లులో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ బి.నాగమణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రజా ఆరోగ్యానికి దోమలు ప్రధాన శత్రువులని, దోమకాటు పెనుముప్పు అని, దోమలు కుట్టరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని వైద్యాధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.స్వామి, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆరోగ్య సహాయకులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సినీనటులకు, సేవా ప్రముఖులకు విశ్వజనని అవార్డుల ప్రధానం



**నరసరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** విశ్వజనని ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సినీతారలు, సేవా ప్రముఖులకు అవార్డులను అందజేశారు. ఛైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సినీనటులతో పాటు టీవీ రంగానికి చెందిన వారికి అవార్డులను అందజేశారు. నటులు రాజేంద్రకుమార్, పూర్ణిమ, బాలాజీ, రామ్‌దాస్‌తేజ, రాగిని, గీతాసింగ్, జబర్దస్త్ అప్పారావు, కాంచనపల్లి రాజేంద్ర, దౌపాటి అనీల్, రేణుక, విశ్వకార్తీకేయ, సత్యకృష్ణ కిరణ్‌ప్రసాద్, భానుప్రకాష్, త్రికోటేశ్వరస్వామి ఆలయ ఈఓ వేమూరి గోపి కార్యక్రమంలో పాల్గొన్నారు. కూచిపూడి నాట్యాన్ని రాగిని ప్రదర్శించారు. రాధానాయుడు ఆధ్వర్యంలో సంగీత విభావరి జరిగింది. రచయిత అభిరామ్‌తో పాటు శైలజ, నాగలక్ష్మి, సంధ్యరెడ్డి, సునీతారెడ్డి, సీతారామాంజనేయులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ పనులు పరిశీలన



**నరసరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** పట్టణంలో నిర్మాణంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ రూ.కోటి వ్యయంతో వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను నిర్మించడం జరుగుతుందన్నారు. పనులు తుది దశకు చేరుకున్నట్లు తెలియజేశారు. పట్టణంలోని 6వ వార్డులో అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైద్యసేవలపై ప్రత్యేక దృష్టి నిలిపారని తెలిపారు. ఇందులో భాగంగానే నాడు - నేడు కార్యక్రమం కింద ప్రభుత్వ వైద్యశాలలకు మెరుగైన వసతులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేగాక అవసరమైన చోట నూతనంగా అర్బన్ హెల్త్ సెంటర్లను సైతం నిర్మిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలో రూ.కోటి వ్యయంతో 6వ వార్డులో అర్బన్ హెల్త్ సెంటర్‌కు శ్రీకారం చుట్టామన్నారు. మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు, స్థానిక పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర సహాయక కార్యదర్శిగా రాకేష్



**నరసరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర సహాయక కార్యదర్శిగా పట్టణానికి చెందిన గూండాల రాకేష్ ఎన్నికయ్యారు. ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నియామక ఉత్తర్వులను రాకేష్‌కు అందించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలుగుభాష అభివృద్ధికి సేవలందిస్తున్న కళావేదికకు తనను రాష్ట్ర సహాయక కార్యదర్శిగా ఎంపిక చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తన శక్తివంచెన లేకుండా బాధ్యతలు నిర్వహిస్తానని రాకేష్ తెలియజేశారు.

# బుచ్చిపాపన్నపాలెంలో ఆల్ ఇండియా కళారంగం పోటీలు

**రొంపిచర్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**



మండలంలోని బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో ఆల్ ఇండియా కళారంగం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో రాష్ట్రస్థాయిలో పౌరాణిక, పద్య, ఏకపాత్ర పోటీలు జరగడం సంతోషమన్నారు. ప్రముఖ హార్మోనిస్ట్ మందలపు కేశవాలు వర్ధంతి సందర్భంగా ఈ పోటీలు ఏర్పాటు చేశారని తెలిపారు. విజేతలుగా నిలిచినవారికి అభినందనలు తెలిపారు. పోటీలు కళాకారులలోని ప్రతిభను వెలికితీస్తాయని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు రవితేజ, గ్రామ పెద్దలు, కళారంగం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మలేరియా దినోత్సవం సందర్భంగా గ్రామంలో అవగాహనా ర్యాలీ

**యడ్లపాడు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా యడ్లపాడు గ్రామంలో వైద్యాధికారి గోపి నాయక్ అధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరుగుతూ ప్రజలకు దోమ కాటువలన వచ్చే జ్వరాలు, నివారణా చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గోపి నాయక్ వివరిస్తూ ప్రజలు ఎవరు అయినా చలితో కూడిన జ్వరం, తలనొప్పి,




వికారం, వాంతులు ఉన్నట్లు అయితే వెంటనే పిహెచ్‌సికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్థానిక వైద్యశాలలో అన్ని రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించి తగు మందులు అందజేయటం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను విధిగా వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో పున్నారావు, హెచ్‌ఎస్‌లు కోటేశ్వరరావు, హెచ్‌వి గంగానమ్మ, పెర్సి, ఎఎన్‌ఎమ్‌లు, అరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కల్పతరువు స్పిన్నింగ్ మిల్లులో కార్మికుని మృతి

**యడ్లపాడు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ సమీపంలోని కల్పతరువు స్పిన్నింగ్ మిల్లులో విధులు నిర్వహించే కార్మికుడు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి స్దానిక ఎస్సై పి రాంబాబు వివరిస్తూ పవిత్రస్పైన్(42)ఇతనిది ఒరిస్సా రాష్ట్రము, గంజాం జిల్లా గోబిందసూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అని, అయితే ఇతను కుటుంబంతో కలసి గత అయిదు సంవత్సరాలుగా మిల్లులో విధులు నిర్వహించుతున్నాడని, కుటుంబంతో కలసి క్వార్టర్స్‌లోనే నివాసం ఉంటాడని, సోమవారం రాత్రి మృతుడు మద్యం సేవించి ఉన్నాడని, మద్యమత్తులో తను ఉండే రెండవ అంతస్తు నుండి ప్రమాదవ శాత్తు క్రింద పడిపోగా వెంటనే 108వాహనంలో గుంటూరు జీజీహెచ్‌కి తరలించి అక్కడ చికిత్స నిర్వహించుతరుణంలో మృతి చెందటం జరిగిందని భార్య కస్తూరి స్పైన్ ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. ఇతనికి భార్య ఇరువురు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నారని, భార్య ఇచ్చిన ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించటం జరుగుతుందన్నారు.

## మజ్జిగ, మంచినీటి చలివేంద్రం ప్రారంభం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక గడియారస్తంభం సెంటర్‌లో మంగళవారం వాసవి గంగా పేరుతో మజ్జిగ, మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్మన్ లక్ష్మీతులసి సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వేసవికాలం కావడంతో మజ్జిగ,



మంచినీటిని పంపిణీ చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షుడు సింగరి మధుసూదన్‌రావు మాట్లాడుతూ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో కొత్త రామకృష్ణ అధ్యక్షతన ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో దివ్య శ్రీనివాసరావు, పెరుమాళ్ళ శివన్నారాయణ, పులిపాటి సాయి, ఆతుకూరి హరేరామ చెంచయ్య, దేవరపల్లి కాశీ విశ్వనాథం, చిలకల వాసు, చెక్క రవి, దేవరపల్లి తేజ, 28వ వార్డు కౌన్సిలర్ గని, అన్నం రమణ, బవిరిశెట్టి హరికృష్ణ, కాకర్ల రమేష్, మద్ది వెంకటేశ్వర్లు, మాచర్ల సత్యనారాయణ, మద్ది అమర్,స్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా దినోత్సవ ర్యాలీలు, అవగాహన సమావేశాలు

**రాజుపాలెం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండలంలోని గణపవరం, బలిజేపల్లి, రెడ్డిగూడెం, మొక్కపాడు, అనుపాలెం, నెమలిపురి, కోటనెమలిపురం గ్రామ సచివాలయాలలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమ ంలో భాగంగా ర్యాలీలు, అవగాహన సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది రాజుపాలెంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఆరోగ్య కార్యకర్తల సమావేశంలో డాక్టర్ వెంకటకృష్ణకుమార్ మాట్లాడుతూ దోమల వల్ల వచ్చే వ్యాధులు, వాటి నివారణ పట్ల



ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. దోమ తెరలను వాడి దోమల నుండి రక్షణ పొంది ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఉదయలక్ష్మి, జీవన్‌రావు, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియ్ రమాదేవి, స్టాఫ్ నర్సు చందన, ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయం సెక్రటరీలు, ఆరోగ్య సిబ్బంది రాజ్యలక్ష్మి, లక్ష్మీ తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు రాధ, పద్మ, ప్రసన్నలక్ష్మి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు ర్యాలీ విజయవంతం

**క్రోసూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు మంగళవారం అమరావతికి చేరుకున్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ర్యాలీ సాగింది. పట్టణంలోని మద్దూరు డౌన్‌లో వేలాది మంది కార్యకర్తలు ర్యాలీగా వచ్చి బాబుకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి క్రోసూరు రోడ్డు మీదుగా ధరణికోట సభాస్థలికి చేరుకున్నారు. సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత వైకాపా పాలనతో ప్రజలు విసుగుచెందా రన్నారు. పథకాల పేరుతో సిఎం జగన్‌రెడ్డి ప్రజలు మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు మాటలను నమ్మే పరిస్థితిలో ఏపి ప్రజలు



లేరన్నారు. అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చేసి ఓర్వలేక వైకాపా వారు కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారన్నారు. వైకాపా పాలనలో అంతా దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. అక్రమ కేసులు, దౌర్జన్యాలతో తమను అడ్డుకోలేరన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో చంద్రబాబు వెంట మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

## దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

**కారంపూడి, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః** దోమల నివారణక ప్రజలు జాగ్రత్తలు పాటించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి బత్తుల దుర్గారావు అన్నారు. మంగళవారం కారంపూడి పీహెచ్‌సీ ఆధ్వర్యాన ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



నిర్వహించారు. పీహెచ్‌సీ వద్ద నుంచి బస్టాండ్ సెంటర్ వరకు వైద్య సిబ్బంది ర్యాలీ జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు నివారించేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల భారి నుంచి అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, సీహెచ్‌వో రామాంజనేయులు, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి మూలం గ్రామాభివృద్ధి

**విజయపురిసౌత్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** దేశాభివృద్ధికి మూలం గ్రామాభివృద్ధి అని నాగులవరం గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నానని సర్పంచ్ వెంకట్రావమ్మ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రత్యేక సర్టిఫికెట్‌ను తీసుకున్న సర్పంచ్ 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఏప్రిల్ 24న పంచాయితీరాజ్ దినోత్సవం జరిగిందన్నారు. నాగులవరం గ్రామం అభివృద్ధిలో మూడవ స్థానంలో నిలిచిందన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అంటేనే అభివృద్ధికి మరోపేరు అని ఆమె తెలిపారు. పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలని నమ్మి ముందుకు వెళ్తున్నామని, అభివృద్ధికి సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అధికారులు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వరికపూడిశెలకు వైల్డ్‌లైఫ్ అనుమతులు

### ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః** పల్నాటి ప్రజల వర ప్రధాయిని వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎట్టకేలకు వైల్డ్ లైఫ్ అనుమతులు మంజూరయ్యాయి.. ఏడు దశాబ్ధాలుగా ఎదురుచూస్తున్న ఈ ప్రాంత ప్రజల కల త్వరలోనే సాకారం కానుంది.. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది.. ఈ మేరకు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. పల్నాటి వాసుల ఏడు దశాబ్ధాల కల, అతిపెద్ద



నీటి ప్రాజెక్ట్ వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో కీలకఘట్టమైన వైల్డ్‌లైఫ్ అనుమతులకు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చిందన్నారు. క్లియరెన్స్‌ల కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన నివేదికలను కేంద్రం పరిశీలించి నేషనల్ బోర్డు ఆఫ్ వైల్డ్ లైఫ్ క్లియరెన్స్ నుంచి మంగళవారం అనుమతులను జారీ చేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్‌లు ముఖ్య భాగాలైన పంపుహౌస్, ప్రెజర్‌వెయిస్, బ్రేక్ ప్రెజర్ ట్యాంకు, ఇతర నిర్మాణాలు చేపట్టడానికి భూమి అటవీ ప్రాంతంలో ఉందన్నారు. అటవీ ప్రాంతంలోని 19.13 హెక్టార్ల భూమిని ప్రాజెక్ట్ నిర్మాణానికి తీసుకోవాల్సి ఉందన్నారు. దీనికి పరిహారంగా రెవెన్యూ భూమిని ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం తనతోపాటు నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలు ఎంతగానో కృషి చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పటికప్పుడు ఈ ప్రాజెక్ట్ అనుమతులపై ఆరా తీస్తూ అలుపెరగకుండా అనుమతులు మంజూరుకు శ్రమించారన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మాచర్ల, వినుకొండ నియోజకవర్గాల్లోని వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి మండలాల్లో 70 వేల ఎకరాలకు సాగునీరు, 4.5 లక్షల మందికి తాగునీరు అందుతుందన్నారు. వెల్దుర్తి మండలంలోని గంగలకుంట అటవీ సమీపంలో గల నల్లమల అటవీ ప్రాంతంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం జరపాల్సి ఉందన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని, అయితే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం అసాధ్యమని అసెంబ్లీ సాక్షిగా తెలిపారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, శ్రీనివాసశర్మ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో మలేరియా దూరం

### మున్సిపల్ కమిషనర్ రమణబాబు

**మాచర్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః** పరిసరాల పరిశుభ్రతతో మలేరియాను దూరం చేయవచ్చని మున్సిపల్ కమిషనర్ రమణబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని చెన్నకేశవ నగర్ కాలనీలో నిర్వహించిన ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీని



ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారుల ఇంటింటికి తిరిగి మలేరియా వ్యాధికి కారణాలు, నివారణ చర్యలను వివరించారు. పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఎప్పటి కప్పుడు పరిసరాలన పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, లక్ష్మయ్య, నాగేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపాతోనే రాష్ట్రాభివృద్ధి

### మున్సిపల్ మాజీ చైర్మన్ కిషోర్

**మాచర్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః** వైకాపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మున్సిపల్ మాజీ చైర్మన్ తురకా కిషోర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 13వ వార్డులో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లోనూ వైకాపాను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని



మరలా జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లా కాశయ్య, సచివాలయ కన్వీనర్ గుంజా రాంబాబు, చల్లా పెద్దిరాజు, మహంకాళి కన్నారావు, మేడబోయిన అంజయ్య, తురకా శ్రీకాంత్, శివారెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దోమ తెరలను వాడాలి

**మాచవరం, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః** దోమల నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దోమ తెరలను వాడాలని వైద్యాధికారులు చక్రవర్తి, ప్రసాద్‌రావులు సూచించారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించు కొని మండలంలోని మాచవరం ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల పలు గ్రామాల్లో ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగునీరు నిల్వ లేకుడా చూసుకోవాలన్నారు. చలి జ్వరంగా వ్యక్తులు తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ యాప్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు

### గురజాల డీఎస్పీ ప్రసాద్

**రెంటచింతల, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః** ప్రజలు మోసపూరితమైన ఆన్‌లైన్ యాప్‌లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని గురజాల డీఎస్పీ జయరా ప్రసాద్ అన్నారు. మంగళవారం రెంటచింతలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సైబర్ నేరాలు అధికమయ్యాయని, వీటి పట్ల అప్రమత్తత అవసరమన్నారు. సైబర్ నేరగాళ్లు పంపే లింక్లు, మెసేజ్‌లను క్లిక్ చేయవద్దని సూచించార. పెరిగిన టెక్నాలజీతో సైబర్ నేరగాళ్లు అధికవడ్డీ ఆశ చూపి ప్రజల చేత పెట్టుబడులు పెట్టిస్తున్నారన్నారు. పేరుపొందిన కంపెనీల్లో



ఉద్యోగాలిప్పిస్తాంటూ మోసాలు చేస్తున్నారన్నారు. ఇటువంటి మోసాలకు గురైన వారు పోలీసులను సంప్రదించాలన్నారు. ఆయన వెంట ఎస్‌ఐ సమీర్‌బాషా ఉన్నారు.

## గ్రామ కచేరీలో చలివేంద్రం ఏర్పాటు

**కారంపూడి, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః** ప్రజల మంచినీటి సౌకర్యార్థం స్థానిక గ్రామ కచేరీలో చలివేంద్రాన్ని తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ మంగళవారం ప్రారంభించారు. వేసవి కాలంలో చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మరీ ముఖ్యంగా బొల్లాపల్లి మండల ప్రజలు వారి స్వగ్రామాలకు వెళ్లేందుకు వాహనాల కోసం



కచేరీ ప్రాంతంలోనే ఎక్కువగా ఉంటారని, వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అక్బర్ జానీబాషా, వీఆర్వో కృష్ణ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కసిన్యా నాయక్, చింతల శ్రీనివాసరావు, సూరె అంకారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## 28న బహిరంగ వేలం

**విజయపురిసౌత్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ ఏపి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు, ఈ వేస్ట్, ఇనుప వస్తువులు ఈ నెల 28న వేలం వేస్తున్నట్లు తెలిపారు. రూ.500లు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు. వివరాలకు మండల అభివృద్ధి అధికారి, విద్యాధికారి, తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వేలంలో కనీసం పది శాతం అదే రోజు చెల్లించాలని ప్రిన్సిపాల్ వై.ఎన్.ఎస్.చౌదరి తెలిపారు.

## చంద్రబాబు రోడ్ షోలకు వస్తూ ప్రమాదానికి గురైన వ్యక్తి

**అమరావతి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అగస్టీన్ పాఠశాల సమీపంలో ద్విచక్ర వాహనంలో మంటలు ఎగసిపడి గ్రంథసిరి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బాల వెంకటస్వామి మంటల్లో కాలిపోయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. చంద్రబాబు రోడ్ షో కు వస్తూ మంటలు చెలరేగి 45 శాతం మేర ఒళ్లు కాలిపోయి ప్రాణపాయ స్థితిలో ఉన్నారు. సంఘటనా స్థలానికి సి.ఐ. వీరాస్వామి చేరుకొని క్షతగాత్రుడిని 108 సహాయంతో గుంటూరు జిజిహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు.

## ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

### : మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** నిరంకుశ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజల గొంతుకగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు అన్నారు. ప్రజాస్వామ్యంలో బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని ఆయన తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి నారా చంద్రబాబునాయుడు హాజరౌతున్నట్లు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యేలు ధూళిపాళ్ళ నరేంద్ర, కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులతో కలిసి వై.వి.ఆంజనేయులు మాట్లాడారు. ప్రభుత్వం, పోలీసుల పద్ధతులు సరిగా లేవన్నారు. చంద్రబాబు పర్యటనకు వస్తున్న ఆదరణ చేసి ప్రభుత్వం ఓర్చుకోలేకపోతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ

**సత్తెనపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

ఈ నెల 27న గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ జరుగుతుందని నియోజకవర్గ ఇన్‌చార్జి చుక్కా చంద్రపాల్ అన్నారు. ఈ కార్యక్రమానికి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విగ్రహావిష్కరణ చేస్తారని తెలిపారు. ముఖ్యఅతిథులుగా కేంద్ర మాజీ మంత్రి జె.డి.శీలం, నాయకులు మస్తాన్‌వలి, పద్మశ్రీ, గౌతమ్, వినయ్‌కుమార్, అలెగ్జాండర్ సుధాకర్, ఈశ్వరరావు తదితరులు హాజరౌతారని తెలియజేశారు. చుక్కా చంద్రపాల్‌తో పాటు కార్యక్రమంలో జ్యాన్‌రాజ్‌పాల్, కోట ఆనంద్, జెట్టి శేఖర్, శంకర్ పాల్గొన్నారు.

## నేడు జరిగే చంద్రబాబునాయుడు పర్యటనను జయప్రదం చేయాలి

**రాజుపాలెం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలో బుధవారం జరగనున్న చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి రైతు విభాగం రాష్ట్ర మాజీ కార్యదర్శి కొండ్రగుంట రంగారావు కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. పెద్ద సంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం పలకాలని కోరారు.

## చంద్రబాబు పర్యటన సందర్భంగా ఏర్పాట్లకు రూ.5 లక్షలు అందజేత

**సత్తెనపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు బుధవారం సత్తెనపల్లి పర్యటన సందర్భంగా వచ్చే నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండటం కోసం వాహనాల ఏర్పాట్లు, త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, భోజనం వంటి ఏర్పాట్ల కోసం యువనేత డాక్టర్



కోడెల శివరామ్ రూ.5 లక్షలను టిడిపి నాయకులకు అందించారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని శివరామ్ పిలుపునిచ్చారు.

## దగ్ధమైన మిర్చిని చూసి కన్నీరుమున్నీరవుతున్న వెంకట్రావు దంపతులు

**రాజుపాలెం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రెడ్డిగూడెం గ్రామ సమీపంలో ఉన్న కోల్డ్‌స్టోరేజ్ ఎదురు పొలాల్లోని కళ్ళంలో ఆరబోసిన మిర్చిపంటను సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దగ్ధం చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గౌతుకట్ల వెంకట్రావు తన పొలంలో మిర్చి పంటను సాగు చేసి కూలీల చేత కోత కోయించి ఆరుదల కోసం కళ్ళంలో ఆరబోశారు. రేటు వస్తే విక్రయించాలని బ్రోకర్లకు తెలియపరిచారు. క్వింటా రూ.18 వేలకు విక్రయించేందుకు నిర్ణయించుకున్నాడు. మంగళవారం గోతాలకు తొక్కేందుకు ఉదయం 6 గంటలకు కళ్ళం వద్దకు వచ్చారు. కళ్లంలో మిర్చి దగ్ధం అవ్వడం చూసి నిర్ఘాంతపోయారు. ఈ విషయాన్ని గ్రామ పెద్దలకు తెలియజేయడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఎవరో తెలిసినవారే ఈ చర్యకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. ఈ సంఘటనలో సుమారు రూ.1.50 లక్షల నష్టం నష్టం జరిగిందని వెంకట్రావు దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంకట్రావు ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్.ఐ. ఎం.నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివారావు పార్టీ సభ్యత్వానికి రాజీనామా

**సత్తెనపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు అలోకం సుధాకర్‌బాబుకు సత్తెనపల్లి పట్టణ బిజెపి అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, అనుబంధ సంఘాలకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు రాజీనామా లేఖను పార్టీ జిల్లా అధ్యక్షునికి పంపించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 24 ఏప్రిల్ 2023 వరకు పార్టీ అధ్యక్షునిగా కొనసాగి, పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేయడమే కాక పార్టీ పిలుపుతో అనేక సేవా కార్యక్రమాలు



సొంత నిధులతో విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. ఇటీవల పార్టీలో నెలకొన్న అనేక విషయాలు తీవ్రంగా కలిచి వేశాయన్నారు. వృత్తిరీత్యా న్యాయవాద వృత్తిలో ఉన్నందువల్ల వ్యక్తిగత కారణాలతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నానన్నారు. ఇక మీదట పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి వ్యక్తిగతంగా రాజీనామా చేస్తున్నట్లు, రాజీనామాను వెంటనే ఆమోదించవలసిందిగా పార్టీ జిల్లా అధ్యక్షుని కోరారు.

## దీనమ్మ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి జాతీయ సేవా పురస్కారాలు

**రాజుపాలెం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ద్వారా జాతీయస్థాయిలో సేవా కార్యక్రమాలలో విశిష్ట సేవలు అందించిన వారికి అవార్డులను అందించడం అభినందనీయమని సమగ్రశిక్ష ఏఎల్ఐసి పల్నాడు జిల్లా అధికారి కనిగిరి శ్రీనివాసరావు అన్నారు. రాజుపాలెం మండలంలోని కొండమోడులో మంగళవారం రాత్రి దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయస్థాయిలో వివిధ రంగాలో సేవలు అందించిన 14 మందికి జాతీయ ఉత్తమ సేవా పురస్కా రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సభ్యులు దొంతిరెడ్డి సునీతలక్ష్మిరెడ్డి మాట్లాడుతూ దీనమ్మ రూరల డెవలప్‌మెంట్ సొసైటీ సంస్థ వృద్ధులకు, అనాథ పిల్లలకు సేవలందించడంతో పాటు విద్యకు దూరంగా ఉన్న చిన్నారులకు చదువును అందించడంలో ముందున్నారన్నారు.



సంస్థ నిర్వాహకులు గరికపాటి శంకరరావు విజయలక్ష్మి దంపతులు స్వార్థాన్ని విడనాడి సమాజ సేవకు అంకితమై రెండు దశాబ్దాలుగా పని చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాజుపాలెం మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి మాట్లాడుతూ శంకరరావు దంపతులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరుతో 13 సంవత్సరాల నుండి నిరాదారులైన వృద్ధులకు, అనాథ పిల్లలకు ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి వారికి ఎటువంటి లోటు లేకుండా తల్లిదండ్రులుగా రక్తసంబంధీకులుగా ఉంటూ ఆఖరికి దహన సంస్కారాలు సైతం వారే నిర్వహిస్తూ ఆదర్శనీయులయ్యారన్నారు. ప్రభుత్వపరంగా చేయూతనందించేలా రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబుతో మాట్లాడి వారి ద్వారా సహకారం అందించే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఎంఓ పులిపాటి శ్రీనివాసరావు, మండల వైద్య అధికారి ఎం.రవిబాబు, ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి, అనుపాలెం సర్పంచ్ సానికొమ్ము వెంకటసుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి, అనుపాలెం సొసైటీ చైర్మన్ ఏపూరి శ్రీనివాసరావు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రజక జనసేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు, బోయకుల రాష్ట్ర ప్రధాన కార్యదరి ్శ ముప్పన్న వెంకటేశ్వర్లు, డ్వాక్రా, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వేంపాటి విజయలక్ష్మి, శరణు సపోర్ట్ ఫౌండర్ తాళ్ళూరి రమాదేవి, రాధాకృష్ణ, ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కె.సాల్మన్‌పాల్, వేములూరు మాలకొండయ్య, శ్రీకాంత్, లక్ష్మి, కృష్ణకుమారి, షేక్.సమీరా, రామాంజనేయులు, విజయ్‌బెన్నిబాబు, పేరయ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ ఏటిఎస్ అదుపులో గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్

**అహ్మదాబాద్, ఏప్రిల్ 25:** గుజరాత్ యాంటీ టెర్రర్ స్క్వాడ్ జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయిని అదుపులోనికి తీసుకుంది. అంతర్జాతీయ సరిహద్దులమీదుగా డ్రగ్స్ రవాణా కొనసాగుతున్నట్లు ఆధారాలు లభించడంతో బిష్ణోయ్‌ను విచారించేందుకు ఏటిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుజరాత్ కోస్తా తీరంలోని అరేబియా సముద్రంలో పాకిస్తానీ మత్స్యకారుల పడవనుంచి 20 కిలోల హెరాయిన్‌ను స్వాధీనంచేసుకున్న సంఘటనకు సంబంధించి బిష్ణోయ్‌ను విచారించనున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 200 కోట్లుగా ఉంటుందని అప్పట్లో అధికారులు ప్రకటించారు. కచ్‌జిల్లాలోని కోర్టులో హాజరుపరుస్తామని సీనియర్ ఏటిఎస్ అధికారి ఒకరు తెలిపారు. గత ఏడాది



సెప్టెంబరు 14వ తేదీ గుజరాత్ ఏటిఎస్ జాయింట్ ఆపరేషన్‌లో అరేబియా సముద్రతీరంలో నిలిచి ఉన్న పాకిస్తానీ చేపలుపట్టే పడవనుంచి సముద్రమధ్యలో జఖావు హార్బర్‌కు సమీపంలో 40 కిలోల హెరాయిన్‌ను స్వాధీనంచేసుకున్నారు. ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలకు వీటిని రోడ్డుమార్గంలో తరలించేందుకు ఈ గంజాయిని రప్పించారని చెపుతున్నారు. ఢిల్లీ నివాసితులు సర్తాజ్ మాలిక్, జగ్గీసింగ్ అలియాస్ వీర్‌పాలింగ్‌లు ఈ రవాణాకు సహరించినట్లు అభియోగాలు నమోదుచేసారు. ఒకవ్యక్తియా దేశస్తుడి సాయంతో ఈడ్రగ్స్ రవాణా అవుతున్నాయని, ప్రస్తుతం ఆతడిని పంజాబ్‌జైలులో ఉంచినట్లు తెలిపారు. ఈకేసులో ఎనిమిది మంది స్మగ్లర్ల మీరజ్ రెహమాని, అనిఫ్ ఒబిన్సా అలియాస్ చీఫ్ ఈ రాకెట్‌నిర్వహిస్తున్నారని, జైలునుంచే కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. రెహమానిని కపుర్తల జైలులోను, ఒబిన్సాను అమృత్‌సర్‌జైలులోను ఉంచారు. వీరిద్దరు కూడా బిష్ణోయ్ ఆదేశాలమేరకు పనిచేస్తున్నట్లు తెలిపారు. వాట్సాప్, వాయిస్ ఓవర్ ఇంటర్నెట్‌ప్రోటోకాల్ వివోఐపి వ్యవస్థలతో వీరు రాకెట్‌ను నిర్వహిస్తున్నట్లు తేలింది. 2021లో మార్చిలో భారీ ఎత్తున మాదకద్రవ్యాలను స్వాధీనంచేసుకున్నారు. గుజరాత్ పోలీసులు భారత్‌భూషణ్ అలియాస్ భోలా షూటర్ పాత్ర ఉన్నట్లు గుర్తించారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌లో భోలా షూటర్ సభ్యుడు. పంజాబ్‌జైలునుంచే నేరుగా కార్యకలాపాలు కొనసాగించాడు. అయితే భూషణ్ జైలులోనే ఇటీవల మృతిచెందినట్లు అధికారులుగుర్తించారు.

# తిరువనంతపురం నుంచి మరో 'వందేభారత్'

## జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ



**తిరు వనంత పురం, ఏప్రిల్ 24:** దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, నగ రాల మధ్య రాక పోకలు సాగి స్తోన్న అత్యాధునిక వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య ఇక మరింత పెరగనుంది. ప్రయాణికుల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోన్న సేవల్లో ఆ సర్వీసులను ప్రయాణీకులకు మరింత చేరువ చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఏపి-తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో రాకపోకలు సాగిస్తోన్న ఈ రైళ్లకు రోజురోజుకూ డిమాండ్ పెరుగుతోంది. ఇప్పటి వరకు 15 రైళ్లు పట్టాలెక్కాయి. తాజాగా మరో వందేభారత్‌ను మంగళవారం పట్టాలెక్కించారు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ. కేరళలో మొట్టమొదటి సారిగా ఈ రైలు పరుగులు పెడుతోంది. తిరువనంతపురం నుంచి కాసర్‌గోడ్ మధ్య రాకపోకలు మొదలుపెట్టింది. మొత్తం 11 జిల్లాలు- తిరువనంతపురం, కొల్లం, కొట్టాయం, ఎర్నాకుళం, త్రిశూర్, పథనంథిట్ట, మళప్పురం, కోజికోడ్, కన్నూర్, కాసర్‌గోడ్ జిల్లాల ప్రజలకు ఈ రైలు ఎంతో ఉపయోగపడుతుంది. తిరువనంతపురం నుంచి బయలుదేరే ఈ రైలుకు కొల్లం, కొట్టాయం, ఎర్నాకుళం టౌన్, త్రిశూర్, షోరనూర్ జంక్షన్, కోజికోడ్, కన్నూర్‌లల్లో హాల్ట్ సౌకర్యం కల్పించారు. దీని కోసం తిరువనంతపురం సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్, రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్, తిరువనంతపురం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పాల్గొన్నారు. రైలులో కొందరు విద్యార్థినులతో ప్రధాని ముచ్చటించారు. స్వచ్ఛభారత్‌పై ఓ విద్యార్థిని తాను రాసిన కవితను ప్రధానికి చదివి వినిపించారు. ఆ విద్యార్థినిని మోడీ ప్రశంసించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారాయన. రైల్వేలు దేశాభివృద్ధికి ప్రధాన సూచికలుగా పనిచేస్తాయని గుర్తు చేశారు. రవాణారంగంలో స్వయం సమృద్ధిని సాధించామని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన వందే భారత్ రైలే దీనికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. వందే భారత్ రైలు కేరళ పర్యాటకానికి మరింత ఊపు ఇస్తుందని పేర్కొన్నారు. అలాగే డిజిటల్ సైన్స్ పార్క్‌కు కూడా శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కోచిలో వాటర్ మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభాల్లో భాగంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. 'ఈ రోజు కేరళకు మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వచ్చింది. అలాగే కోచిలో వాటర్ మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేరళ విద్యావంతుల రాష్ట్రం. ఇక్కడి ప్రజల కృషి, వినయం వారి గుర్తింపులో భాగం. దేశ రైల్వే నెట్‌వర్క్ వేగంగా మార్పు చెందుతోంది. అధిక వేగం కలిగిన రైళ్ల రాకపోకలకు సిద్ధం అవుతోంది. రాష్ట్రాల అభివృద్ధే దేశ ప్రగతికి మూలమని మా ప్రభుత్వం నమ్ముతోంది' అని ప్రధాని తెలిపారు. దేశంలో దక్షిణాసియాలోనే తొలి వాటర్ మెట్రో ఇదేనని, కేరళ రాష్ట్రం కలల ప్రాజెక్ట్ అని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అభివర్ణించారు. కోచి మెట్రో రైల్ లిమిటెడ్ దీని నిర్వహణ బాధ్యతలను చూసుకుంటుంది. కోచి వాటర్ మెట్రో సర్వీస్‌లో బ్యాటరీ సాయంతో నడిచే 78 ఎలక్ట్రిక్ హైబ్రిడ్ బోట్లు ఉంటాయి. వీటి కోసం 38 టెర్మినళ్లు నిర్మించారు. కోచి చుట్టుపక్కల ఉండే 10 ద్వీపాలను కలుపుతూ ఈ వాటర్ మెట్రో రాకపోకలు సాగిస్తుంది. వాటర్ మెట్రో ప్రాజెక్టును రూ.1136.83 కోట్ల వ్యయంతో నిర్మించారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం, జర్మనీకి చెందిన ఫండింగ్ సంస్థ కెఫ్‌డబ్ల్యూ కలిసి సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. ఇది పూర్తిగా విద్యుత్ సాయంతో పనిచేస్తుండడంతో పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. అలాగే దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వాటర్ మెట్రో సర్వీస్‌తో కోచి పరిసర ప్రాంతాల్లో పర్యాటక రంగానికి మరింత ఊతం లభిస్తుందని కేరళ ప్రభుత్వం భావిస్తోంది. దశల వారీగా ఈ సర్వీసుల సంఖ్య పెంచనున్నట్లు సిఎం విజయన్ తెలిపారు. ప్రస్తుతం రోజుకు 12 గంటల పాటు ఈ మెట్రో సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఇందులో ఎసి, వైఫై సౌకర్యం అందిస్తున్నారు. ఒక్కో బోటులో 50 నుంచి 100 మంది ప్రయాణించవచ్చు. ఇవి కనిష్టంగా గంటకు 15 కిలోమీటర్ల వేగంతో, గరిష్టంగా 22 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. అత్యాధునిక భద్రత, సమాచార వ్యవస్థ వీటిలో ఉన్నాయి. కోచి వాటర్ మెట్రో సర్వీస్‌లో టిక్కెట్ ప్రారంభ ధర రూ.20 కాగా, గరిష్ట టిక్కెట్ ఖరీదు రూ.40. టిక్కెట్లతో పాటు పాస్‌ల సౌకర్యాన్ని కూడా కేరళ ప్రభుత్వం తీసుకొచ్చింది.

## యూపి సిఎంకు బెదరింపులు!

**లక్నో, ఏప్రిల్ 25:** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ప్రాణహాని చేస్తామంటూ బెదిరింపులు రావడం రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. దీంతో ఆ రాష్ట్ర పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ బెదిరింపులు '112' నంబరుకు వచ్చాయని పోలీసులు తెలిపారు. ఈ నంబరును ఆ రాష్ట్ర పోలీసు విభాగం అత్యవసర సర్వీసులకు వినియోగిస్తోంది. దుండగుడు ఈ నంబరుకు కాల్ చేసి త్వరలో సిఎంని హత్య చేస్తానని బెదిరించాడు. ఈ బెదిరింపుతో 112 ఆపరేషన్ కమాండర్ సుశాంత్ గోల్ఫ్ సిటీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. రిహాన్ అనే వ్యక్తి ఫోన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. రాష్ట్రంలో యోగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాఫియా, గ్యాంగ్‌స్టర్‌పై ఉక్కుపాదం మోపారు. 2017 నుంచి ఇప్పటి వరకు 178 మంది క్రిమినల్స్‌ను యుపి పోలీసులు ఎన్‌కౌంటర్‌లో చంపేశారు. గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ కుమారుడు అసద్‌ను ఇటీవల ఝాన్సీ వద్ద ఎన్‌కౌంటర్ చేసిన విషయం విదితమే. ఈ ఘటన జరిగిన 48 గంటల్లోపే దాదాపు 100కిపైగా కేసుల్లో నిందితులైన అతీక్, అతడి సోదరుడు అష్రాఫ్ హత్యకు గురయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో సిఎంకు హత్యాయత్నం బెదిరింపులు రావడం విశేషం. ఇదిలా ఉండగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేరళ పర్యటన సమయంలో ఆత్మాహుతి దాడులు జరుపుతామంటూ ఓ బెదిరింపు లేఖ రావడంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. కేరళవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించారు. జేవియర్ అనే వ్యక్తిని నిందితుడిగా గుర్తించి అరెస్టు చేసిన విషయం విదితమే.



## ఉత్తరాఖండ్ సరిహద్దులోని మొదటి గ్రామం 'మనా'




**డెహ్రాడూన్, ఏప్రిల్ 25:** ఉత్తరాఖండ్‌లోని సరిహద్దు గ్రామం మానా గ్రామానికి భారత్ మొట్టమొదటి గ్రామంగా బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ పేరుపెట్టి బోర్డులు కూడా వేలాడదీసింది. ఇపుడు మనా గ్రామం మన దేశంలోకి వచ్చే మొట్టమొదటి గ్రామంగా పేర్కొనబడుతుందని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి వెల్లడించారు. గత ఏడాది అక్టోబరులో ఛమోలి గ్రామాన్ని సందర్శించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ సరిహద్దుగ్రామాలే మొట్టమొదటి గ్రామాలని, చివరి గ్రామాలుగా వాటిని పేర్కొనవద్దని సూచించారు. సరిహద్దుప్రాంతాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడిపనిచేస్తుందని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ఈసందర్భంగా వెల్లడించారు. మనా గ్రామం బద్రీనాథ్ సమీపంలో ఉంటుంది. హిమాలయ పర్వతశ్రేణుల్లో ఉన్న ఈ ఆధ్యాత్మిక కేంద్రానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. వారంతా ఈ గ్రామాన్ని కూడా మొట్టమొదటిగ్రామంగా సందర్శించేందుకు ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు. దీనితో బోర్డర్‌రోడ్స్ సంస్థ ఈగ్రామానికి మొట్టమొదటి గ్రామంగా పేరుపెట్టి బోర్డులు వేలాడదీసింది.

## రాయిగంజ్ పోలీస్‌స్టేషన్ దగ్ధం దళిత మైనర్ హత్యకేసులో హింసాకాండ

**కోల్‌కత్తా, ఏప్రిల్ 25:** రాష్ట్రంలోని కాలిగంజ్ ప్రాంతంలో దళిత బాలికపై హత్యాచారంకేసులో ఎలాంటిచర్యలు చేపట్టకపోవడంపై ఆప్రాంత వాసులు ఆగ్రహావేశాలతో చెలరేగిపోయారు. సంబంధిత పోలీస్ స్టేషన్‌ను దగ్ధంచేసారు. ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని కాలియాగంజ్‌ప్రాంతంలో మైనర్ బాలికను అత్యాచారంచేసి, హత్యచేసిన సంఘటనపై స్థానికులు కోపోద్రిక్తులైన సంగతి తెలిసిందే. కాలియాగంజ్‌కు 25 కిలోమీటర్ల దూరంలోని రాయ్‌గంజ్‌ప్రాంతంలో ఈ ఉద్రిక్తతలు చెలరేగాయి. బిజెపి ఎస్‌పి ఆఫీస్‌వద్దఘెరావ్ నిర్వహిస్తుండటంపై టిఎంసి కార్యకర్తలు ప్రతిగా నిరసనకు దిగారు. ఆందోళన కారులను చెదరగొట్టేందుకు పోలీసులు భాష్పవాయుగోళాలను విసిరారు. లాఠీఛార్జి నిర్వహించి పరిస్థితిని అదుపులోకితెచ్చారు. టిఎంసిఈ సంఘటనపై స్పందిస్తూ బిజెపి ఈప్రాంతంలో హింసను రెచ్చగొడుతున్నదని ఆరోపించారు. రాష్ట్రపోలీసులు, పోస్టు మార్టం నివేదికలో విషపూరిత ద్రవాలు సేవించినట్లు ధృవీకరించినా బిజెపి కావాలనే హింసను రెచ్చగొడుతున్నదని పేర్కొన్నారు. పదోతరగతి చదువుతున్న ఒక బాలికను అత్యాచారంచేసి హత్యచేసిన సంఘటన మరోటి నమోదయింది. రాజ్‌భోంగ్షి కులానికి చెందిన ఇదే ప్రాంతానికి చెందిన బాలికపై సామూహిక అత్యాచారంచేసి హత్యచేసినట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈకేసుకు సంబంధించి నలుగురు ఎఎస్‌ఐలను సస్పెండ్‌చేసామని ఎస్‌పి తెలిపారు. ఎస్ఎస్‌పి ఎండి సనా అక్తర్ మాట్లాడుతూ పోస్టుమార్టం నివేదికను రప్పించామని, కేసుప్రాధాన్యత దృష్ట్యా దర్యాప్తుకు ముగ్గురుసభ్యుల కమిటీని నియమించినట్లు తెలిపారు. సీనియర్ వైద్యులతోకూడిన ముగ్గురిని మెడికల్‌బోర్డులోనియమించినట్లు తెలిపారు. మొత్తంప్రక్రియను వీడియోగ్రఫీ చేసామన్నారు. ప్రాథమిక పోస్టుమార్టం నివేదికప్రకారంచూస్తే విషపూరిత లేపనాలను సేవించడంవల్లనే మృతిచెందినట్లు తేలిందని తెలిపారు. ఎలాంటి బోగస్ వార్తలను ప్రచారంచేయవద్దని, నిష్పాక్షిక విచారణ జరుగుతోందని ఎస్‌పి ప్రకటించారు. రాయ్‌గంజ్ పోలీస్ స్టేషన్‌పరిధిలోని దళిత బాలిక మరణంపై ఎలాంటి లైంగిక దాడి జరగలేదని పోస్టుమార్టం నివేదికలో తేలిందన్నారు.



## మళ్లీ బరిలోకి జో బైడెన్, కమలాహారిస్

**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** అమెరికా అధ్యక్ష ఉపాధ్యక్షులు జోబైడెన్, కమలా హ్యారిస్‌లు 2024 ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. తన ప్రచారానికి సంబంధించిన మొదటి విడియో విడుదలచేసారు. సోషల్‌మీడియా ఖాతాల్లో వైరల్ అయిన వీడియోలో బైడెన్ మాట్లాడుతూ తాను అమెరికా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు మరోసారి సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. 80 ఏళ్ల అధ్యక్షుడు జోబైడెన్ తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని, ప్రజాస్వామ్యవ్యవస్థలో తన బాధ్యతలను సంపూర్ణంగాపనిచేసేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. వయసుమీరుతున్నా తన పాలనా సామర్థ్యంలో ఎంతమాత్రం శక్తితగ్గలేదని అన్నారు. జోబైడెన్ వచ్చే ఏడాది పోటీచేసే అభ్యర్థిగా ముందుకువచ్చారు. రిపబ్లికన్ల ఉగ్రవాదంపై పోరాడేందుకు బైడెన్ సరైన వ్యక్తి అని ఆయన అనుయాయులు పేర్కొంటున్నారు. నాలుగేళ్లక్రితం అధ్యక్ష రేసుకువెళ్లిన తాను అమెరికా స్వీయసమర్థతకు పరీక్ష వంటిదని అన్నారు. 2019లో శ్వేతసౌధానికి వచ్చిన సందర్భంగా బైడెన్ మాట్లాడుతూ అమెరికాను డొనాల్డ్‌ట్రంప్ కాలం నాటి సమస్యలనుంచి గట్టెక్కిస్తామని ప్రకటించారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ కూడా ఇదే నిర్ణయాన్ని ప్రకటించారు. అమెరికన్ల పరంగా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు ప్రాధాన్యతనిస్తామని, మన ప్రజాస్వామ్యం మన స్వేచ్ఛ, సమానత్వ పరిరక్షణకు మళ్లీ పోటీచేస్తున్నట్లు కమలా హ్యారిస్‌ప్రకటించారు. రెండో సారి ఎన్నికయి పదవీకాలం పూర్తయితే జోబైడెన్‌కు 86ఏళ్ల వయసుకు చేరతారు. మొదటిసారి ఎన్నికైన పాలన కాలంలో ఆయన సాధించిన విజయాలు ఈసందర్భంగా బైడెన్ తన విడియోలో వివరించారు. రెండోసారి అధ్యక్షపదవికి ఎన్నిక కావడానికి జోబైడెన్‌కు డెమొక్రాట్లనుంచి ఎలాంటిపోటీలేదు. సులువుగానే ఆయన నామినేషన్‌కు ఆమోదం లభిస్తుందని డెమొక్రాట్ పాలకవర్గాలు చెపుతున్నాయి.





## మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి విరుద్ధం

### బాగల్‌కోట్‌లో కేంద్ర మంత్రి అమిత్‌షా

**బాగల్‌కోట్, ఏప్రిల్ 25:** కర్ణాటకలో వచ్చేనెల 10వ తేదీ జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అధికార బిజెపి ప్రచార హోరును పెంచింది. మతపరమైన రిజర్వేషన్లను బిజెపి ఎప్పటికీ ప్రోత్సహించదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెల్లడించారు. కర్ణాటకలో నాలుగుశాతం ముస్లిం రిజర్వేషన్ కోటానురద్దుచేసే నిర్ణయంపై కేంద్ర మంత్రి స్పందించారు. అయితే ఎన్నికలయ్యేంత వరకూ ఈ రద్దునిర్ణయం అమలు కాదని అటు కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నాలుగుశాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని ప్రకటించడంపై అమిత్‌షాస్పందిస్తూ ఇదంతా ఓటుబ్యాంకు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ దిగజారుడు వైఖరిని అవలభిస్తోందన్నారు. ఓటుబ్యాంకు రాజకీయాలకు విరుద్ధంగానే బిజెపి ప్రభుత్వం సర్వమత సమానత్వం కోరుతోందని, అందుకే కేవలం మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని వాటిని రద్దుచేసినట్లు షా వెల్లడించారు. బిజెపని ప్రభుత్వం ఎస్‌సి, ఎస్టీ, వొక్కలిగాలు, లింగాయత్‌లకు రిజర్వేషన్లను పెంచిన అంశాన్ని గుర్తుచేసారు. బసవరాజ్ బొమ్మై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ ఎస్‌సి రిజర్వేషన్‌ను 15నుంచి 17శాతంకు పెంచడంపై అంతర్గతంగా రిజర్వేషన్లు వివిధ ఎస్‌సికులాలకు ఆరుశాతం, ఎస్‌సి ఇతర వర్గాలకు 5.5శాతం, ఇతర ఎస్‌సిలకు 5.5శాతంగా ఉంటాయని అన్నారు. కర్ణాటక పిసిసి చీఫ్ ముస్లిం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామన్న వ్యాఖ్యలపై స్పందిస్తూ ఎవరి రిజర్వేషన్లలో కోత విధిస్తారో కూడా చెప్పాలని పట్టుబట్టారు. కర్ణాటకలో వొక్కలిగాలు, లింగాయత్‌లే రాజకీయంగా అత్యంత ప్రభావితం అయ్యే కులాలుగా చెపుతున్న సంగతి తెలిసిందే. ముస్లింరిజర్వేషన్లను రద్దుచేస్తామన్న బొమ్మై ప్రభుత్వ నిర్ణయంపై సుప్రీం కోర్టు తాజాగా ఈనెల 9వ తేదీ వరకూ రద్దునిర్ణయం అమలుచేయకూడదని ఆదేశాలు జారీచేయడంతో ఎన్నికలయ్యేంత వరకూ ఇపుడు రిజర్వేషన్ల అమలు కొనసాగుతుందని అమిత్‌షా చెప్పారు.

## రెజ్లర్ల పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం ఢిల్లీ ప్రభుత్వం, పోలీసులకు నోటీసులు జారీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌పై కేసునమోదుచేయాలని, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు వచ్చిన అభియోగాలపై దాఖలయిన పిటిషన్‌ను సుప్రీం విచారణకు స్వీకరించింది. అంతేకాకుండా ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఏడుగురు మహిళా రెజ్లర్లు దాఖలు చేసిననిటిషన్‌ను విచారించిన సుప్రీం బెంచ్ చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై ఎందుకు కేసులునమోదు చేయాలేదని ప్రశ్నిస్తూ నోటీసులు జారీచేసింది. పిటిషనర్లు తమ అభ్యర్థనలో తీవ్రస్థాయి ఆరోపణలుచేసారని, చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహలతోకూడిన బెంచ్ ఆగ్రహం వ్యక్తంచేసింది. అంతేకాకుండా పిటిషనర్ల గుర్తింపును కూడా గోప్యంగా ఉంచాలని ఆదేశించింది. సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ పిటిషనర్ల తరపున వాదించారు. సింగ్ వారిపై కొనసాగిస్తున్న లైంగిక వేధింపులను అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఇప్పటివరకూ ఎఫ్ఐఆర్‌నమోదుచేయాలేదన్నారు. పోలీస్ అధికారులను కూడా ఈ కేసుకు సంబంధించి కేసులు ఎందుకు నమోదుచేయలేదో ప్రాసిక్యూట్‌చేయాలని సూచించారు. లైంగిక హింస వంటి ఆరోపణలపై ఇప్పటివరకూ ఎలాంటి ఎఫ్ఐఆర్‌లు దాఖలుచేయాలేదని సిబాల్ పేర్కొన్నారు. భారత్‌లోని ప్రముఖ రెజ్లర్లు వినేష్ ఫొగట్, బజ్రంగ్‌పూనియా, సాక్షి మాలిక్‌లు తమపై రెజ్లింగ్ సమాఖ్య చీఫ్, కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, తమపైనే కాకుండా ఇతర మహిళా ట్రైనీ అథ్లెట్లపైనా ఈ వేధింపులు కొనసాగిస్తున్నారని, లేనిపక్షంలో వారిని పోటీలకు అనర్హులుగాప్రకటిస్తున్నట్లు వారు ఆరోపణలుచేస్తున్నారు. దేశంలోని అత్యున్నతస్థాయిలో ఉన్న ఏడుగురు రెజ్లర్లు ఒలింపిక్ పతక విజేతలు మరిన్నిసార్లు ఛాంపియన్‌షిప్ సాధించినవారు, పతక విజేతలు వీరిలో ఉన్నారు. వారిలో ఒక మైనర్‌కూడా ఉన్నట్లు రెజ్లర్లు వెల్లడించారు.




## ప్రపంచదేశాల్లో 68.65కోట్లకు పెరిగిన కేసులు 68.60 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 25:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కరోనా ఉపవేరియంట్ ఒమిక్రాన్, బిఎక్స్ వేరియంట్లు ఇపుడు సర్వత్రా కలవరపెడుతున్నాయి. వీటికితోడు ఇన్‌ఫ్లుయెంజా కేసులుసైతం ఆందోళన కలిగిస్తున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచదేశాల్లో 68.65 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.60 లక్షలమందిచనిపోయారు. మరో 39,418 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.91 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.86 కోట్లమందికి వైరస్‌సోకి 20.49 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 24.44 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.906 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కరోనా సోకి వారిలో 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6580 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా 26.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.63 కోట్లకపైగా నమోదుకాగా మరో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,629 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.03 కోట్లకుపైగా నమోదుకాగామరో 1.44 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,155 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,15,649 మందిపరిస్థితి మరింత కలవరం కలిగిస్తోంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కేసులు నమోదుకాగా వారిలో 2,58,705 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,392 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.41 కోట్లకుపైగా కేసులునమోదుకాగా మరో 27,119 మందిచనిపోయారు.



## సూడాన్ భారతీయులతో జెడ్డాకు బయలుదేరిన ఐఎన్ఎస్ సుమేధ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** సూడాన్ అంతర్గతపోరులో నలిగిపోతున్న భారతీయులను స్వదేశానికి తరలించే ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఆపరేషన్ కావేరి పేరిట చేపట్టిన ఈ తరలింపులో మొట్టమొదటి నౌక భారత్‌కు బయలుదేరింది. ఐఎన్ఎస్ సుమేధ ఆపరేషన్ కావేరిలో భారతీయులను తరలించేందుకు ఏర్పాటుచేసారు. విదేశాంగ ప్రతినిధి అరిందమ్ బాగ్చి మాట్లాడుతూ 278 మందిని పోర్ట్‌సూడాన్‌నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డా నగరానికి తరలిస్తున్నట్లు వెల్లడించారు. మొదటి బ్యాచ్ భారతీయులను ఐఎన్ఎస్ సుమిధలో జెడ్డాకు చేర్చి అక్కడినుంచి భారత్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. రెండు రవాణా విమానాలను కూడా జెడ్డాలో సిద్ధంచేసింది. నావికా దళానికి చెందిన ఐఎన్ఎస్ సుమేధను పోర్ట్ సూడాన్‌వద్దకు తెచ్చి అక్కడినుంచి తక్షణ కార్యాచరణను అమలుచేస్తోంది. సూడాన్‌లో ఉన్న మూడువేల మంది భారతీయ పౌరులందరినీ భారత్‌కు సురక్షితంగా తీసుకువచ్చే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. సూడాన్ ఆర్మీ, పారామిలిటరీగ్రూప్‌లమధ్య ఆధిపత్య పోరు గడచిన 12 రోజులుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో 400 మందివరకూ చనిపోగా మూడు వేలకుపైగా తీవ్రగాయాలపాలయ్యారని ప్రభుత్వం ప్రకటించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 6,925, మృతులు 15 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,05,827

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6925 కేసులు నమోదయ్యాయి. మృతి 15 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,05,827కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,11,078మంది కోలుకోగా 63,380మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,369 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో మరణాలరేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో పాజిటివ్ 81,62,120గా ఉంది.



## తండ్రి కోరిక మేరకే వస్తున్నా: ప్రిన్స్ హ్యారీ!

**లండన్, ఏప్రిల్ 25:** రాజకుటుంబం గురించి ఇటీవల ప్రిన్స్ హ్యారీ వెల్లడించిన విషయాలు సంచలనాన్ని కలిగించాయి. అప్పటి నుంచి తన కుటుంబంతో సంబంధాలు బెడిసికొట్టాయి. ఈ క్రమంలో బ్రిటన్ రాజుగా చార్లెస్-3కి వచ్చే నెల 6న పట్టాభిషేకం జరగనుంది. దీనికి ఆయన చిన్నకుమారుడు హ్యారీ హాజరవుతున్నారు. రాచరిక విధులను వదులుకొని అమెరికాలో స్థిరపడిన ఆయనకు ఈ వేడుకలో తగిన ప్రాధాన్యం దక్కకపోవచ్చని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో ఆయన రాజకుటుంబానికి 10 వరుసల ఆవల కూర్చుంటారని తెలిసింది. తాజాగా యుకే ట్రిప్‌లో హ్యారీ తన కుటుంబంతో రాజీపడే అవకాశాలు ఉండకపోవచ్చని రాజకుటుంబ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. వారి మధ్య రాజీకి అవకాశాలు కనిపించదు.

## 4 రాష్ట్రాల్లోని 16 కేంద్రాల్లో ఎన్ఐఎ సోదాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:**దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాల్లో నిషేధిత విప్లవ సంస్థ పిఎఫ్ఐకు సంబంధించి ఎన్ఐఎ సోదాలు దాడులునిర్వహించింది. మొత్తం బీహార్‌లో 12 చోట్ల, యుపిలో రెండు, పంజాబ్‌లోని లూథియానా, గోవాల్లో చెరొక ప్రాంతంలో ఈ సోదాలు దాడులునిర్వహించింది. పాపులర్‌ఫ్రంట్ ఆఫ్ ఇండియా వివాదాస్పద కార్యాచరణపైనే ఇపుడు ఈసోదాలునిర్వహించింది. బీహార్‌లోని దర్భంగా ఉర్దూ మార్కెట్‌లో విస్తృత సోదాలునిర్వహించింది. మొత్తం 16 కేంద్రాలను ఎంపికచేసి ఆకస్మిక దాడులునిర్వహించినట్లు తేలింది. ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్, గోవాల్లో లభించిన కీలక ఆధారాలమేరకు ఈ సోదాలునిర్వహించినట్లుప్రకటించింది. ఎన్ఐఎకు చెందిన వివిధ రాష్ట్రాల బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నాయి. హోంశాఖ ఇటీవలే పిఎఫ్ఐ సంస్థతోపాటు ఆసంస్థ ఉన్నతస్థాయి నాయకులను కూడా నిషేధించి వారిని జైలుకు పంపించిననేపథ్యంలో ఉగ్రవాద మూలాలున్నఈ సంస్థ దేశంలో తన మూలాలను విస్తరిస్తున్నదన్న ఆరోపణలు, అభియోగాలపై ఎన్ఐఎకు కీలక సమాచారం అందడంతో విస్తృత స్థాయి సోదాలునిర్వహించింది. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున 2022 సెప్టెంబరులోనే పిఎఫ్ఐను కేంద్రం నిషేధించింది. మహారాష్ట్రలోని పూణెలో రెండంతస్తుల భవనాన్ని జప్తుచేసిన తర్వాత ఈ సోదాలు మరింతపెరిగాయి. ఎన్ఐఎ బ్లూబెల్స్ స్కూలుభవనంలోని నాలుగు, ఐదు అంతస్తులను జప్తుచేసింది. పిఎఫ్ఐ ఈ భవనంలో ఉగ్రవాద కార్యకలాపాలకు కార్యాచరణను సిద్ధంచేస్తున్నట్లు గుర్తించింది. అంతేకాకుండా పిఎఫ్ఐ అమాయక ముస్లిం యువకులను నియమించుకుని వారికి శిక్షణ ఇచ్చి ఉగ్రవాదంవైపు మళ్లిస్తోందన్న ఆరోపణలున్నాయి. సాయుధ, నారాయుధ శిక్షణ కార్యక్రమాల్లో వారికి తర్ఫీదునిస్తోంది. ఎవరైతే ఇస్లామిక్ పాలనను వ్యతిరేకిస్తారో వారందరినీ నిర్మూలించాలని, దాడులు చేయాలని, దేశంలో 2047 నాటికి ఇస్లామిక్‌పాలనను తీసుకువచ్చే లక్ష్యంతో పనిచేస్తుందని ఎన్ఐఎ అభియోగాలున్నాయి. భారత్‌లో తాము యుద్ధంచేయడంద్వారా ఇస్లామిక్‌పాలనను ఏర్పాటుచేసేందుకు కుట్రలుచేస్తున్నారన్న అభియోగాలు ఎన్ఐఎ నమోదుచేసింది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కాదని ఇస్లామిక్ వ్యవస్థలతో దేశంలో పాలన తీసుకురావాలని పిఎఫ్ఐ లక్ష్యంగాపనిచేస్తున్నట్లు తేలింది.




## పాక్‌లో భారీ పేలుళ్లు, 17మంది మృతి

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 25:** వాయువ్య పాకిస్థాన్‌లోని స్వాత్ లోయలో ఉగ్రవాద నిరోధక దళ కార్యాలయంలో రెండు భారీ పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 17మంది చనిపోగా, దాదాపు 50మంది గాయపడ్డారు. మృతుల్లో 9మంది పోలీసులు, ఐదుగురు ఖైదీలు, ముగ్గురు పౌరులని అధికారులు తెలిపారు. పేలుడు ధాటికి భవనం మొత్తం కుప్పకూలిపోయింది. అయితే, ఈ ఘటనలో ఉగ్రవాదుల ప్రమేయం లేదని అధికారులు తెలిపారు. తాము దాచిపెట్టిన పేలుడు పదార్థాలు విద్యుత్‌ఘాతానికి గురై ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. పేలుళ్లు జరిగిన భవనం అఫ్ఘాన్ సరిహద్దున ఉంది. అక్కడ పాకిస్థాన్‌కు చెందిన తాలిబన్ల కార్యకలాపాలు చురుగ్గా ఉంటాయి. తాలిబన్లు పలుమార్లు పోలీస్ అధికారులపై బాంబు దాడులు జరిపారు. పేలుళ్లను మొదట ఉగ్రదాడిగా భావించారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా తొలుత ఈ పేలుళ్లను ఆత్మాహుతి దాడిగా ప్రకటించారు. ఆ తర్వాత తప్పును సరిదిద్దుకొని మరో ట్వీట్ చేశారు.



# బాల్యవివాహాలకు అడ్డుకట్ట - బాల కార్మిక చట్టాల అమలు

## - జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆర్‌జి ఆనంద్



**చిత్తూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** బాల్య వివాహాలను అడ్డుకట్ట వేయడం, బాల కార్మిక చట్టం అమలు చేయడం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ముఖ్య ఉద్దేశమని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు డాక్టర్ ఆర్‌జి ఆనంద్ అన్నారు. చిత్తూరు ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులఉ డాక్టర్ ఆర్‌బి ఆనంద్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు డాక్టర్ ఆర్‌జి ఆనంద్ మాట్లాడుతూ దేశంలో మొత్తం 51 దేవాలయాలు, చర్చిలు, మసీదుల వద్ద చైల్డ్ లేబర్, చైల్డ్ బెగ్గింగ్ వంటివి పూర్తిగా నిర్మూలించాలని కమీషన్ నిర్ణయించిందన్నారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలను రూపొందించడం జరిగిందన్నారు. ఏపి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన దిశ పోలీస్ స్టేషన్‌ను సందర్శించనున్నారు. భవిష్యత్తులో కమీషన్‌కు సంబంధించి బెంచ్‌లను ఏర్పాటు చేసి ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్‌పై నిరంతర పర్యవేక్షణ వుంటుందని ఆయన స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలో గత ఏడాది సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లాలో బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్ తదితర అంశాలకు సంబంధించి సంబంధిత శాఖల అధికారుల నుండి నివేదికలు స్వీకరించి కమీషన్‌కు నివేదించడం జరుగుతుందన్నారు. తద్వారా కమీషన్ బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్‌పై రూపొందించి నిర్ణయాలను జిల్లా అధికార యంత్రాంగానికి అందించడం జరుగుతుందన్నారు.

# టిడిపి హయాంలోనే రాష్ట్రాభివృద్ధి

## రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే

## యువగళం పాదయాత్ర కోసిగిలో నారా లోకేష్



**కోసిగి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోకి వచ్చాక ఈ నాలుగు సంవత్సరాల సమయంలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, ముఖ్యంగా ప్రతి సామాజిక వర్గాన్ని మోసం చేసిన వ్యక్తిగా జగన్‌మోహన్‌రెడ్డి ఘనత సాధించారని, రాష్ట్రంలో సంక్షేమపాలన కొనసాగుతుందని, టిడిపి హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిదని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు..నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం కోసిగికి చేరుకుంది.. పెద్దతుంబలం క్రాస్‌రోడ్డు నుండి పాదయాత్రను కొనసాగిస్తూ మధ్యాహ్నం కోసిగికి చేరుకున్నారు.. అనంతరం సాయంత్రం శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం మైదానంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడారు.. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ తిక్కారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నారాలోకేష్ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని విధ్వంసకర రీతిలో పాలిస్తున్నారే తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం ఎక్కడ కూడా తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు.. రాష్ట్రంలో ఇసుక, మట్టి, మద్యం, మైన్స్ మాఫియాలుగా మారి రాష్ట్రాన్ని వైసీపీ నేతలు పంచుకుంటున్నారే తప్ప రాష్ట్రా అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేసిన పాపాన పోలేదన్నారు.. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో దాదాపుగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నుంచి వివిధ బ్యాంకుల ద్వారా రూ.పది లక్షల కోట్లు అప్పులు చేసిన ఘనుడన్నారు.. రాష్ట్రంలో ఏ మూల చూసిన అభివృద్ధి కనిపించదని, కానీ అరాచకాలు మాత్రం కనిపిస్తాయని ఆరోపించారు..ముఖ్యంగా తాను ముఖ్యమంత్రి అయిన తరువాత బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలు, దళితులపై దాడులు చేయడం వారి ఆస్తులు ఆక్రమించడం పరిపాటిగా మారిందన్నారు.. తన డ్రైవర్ అయిన దళితుడిని హత్య చేసి డోర్ డెలివరి చేసిన ఎంఎల్‌సిని ఊరేగించి సన్మానాలు నిర్వహించిన ఘనత వైసీపీ నాయకులకే దక్కుతుందన్నారు.. తెలుగుదేశం పార్టీ రాష్ట్రానికి ఇదేం ఖర్మ పేరుతో చేస్తున్న కార్యక్రమాలకు వస్తున్న జన స్పందన చూసి వైసీపీకి దడపుట్టిందన్నారు.. రాష్ట్రంలో ఇప్పటిప్పటికి ఎన్నికలు జరిగినా టీడీపీ అధికారంలోకి వస్తుందని, వైసీపీ పట్ల, జగన్ విధ్వంసరకర పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు.. తెలుగుదేశం హయంలో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్డు, గ్రామగ్రామాన ఎల్ఈడీ బల్బులు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేసిన ఘనత టీడీపికే దక్కుతుందన్నారు..ముఖ్యంగా వివేకానందరెడ్డి హత్య కేసును తెలుగుదేశం పార్టీపైన వేసి పబ్బం గడుపుకున్న జగన్‌కు వాస్తవాలు బయటపడుతుండడంతో పునాదులు కదులుతున్నాయన్నారు..ప్రతిరోజు జగన్ చెప్పే అబద్దాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.. టీడీపీ అధికారంలో ఉంటే రాష్ట్రాభివృద్ధి, యువతకు ఉపాది, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన ఉండేదని, కానీ ప్రస్తుత జగన్ ప్రభుత్వం స్వప్రయోజనాలే ధ్యేయంగా చేస్తున్న పాలనకు ప్రజలు విసిగి వేసారి పోయారని దీంతో రాష్ట్ర ప్రజలు అందరు టీడీపి వైపు మొగ్గు చూపుతున్నారన్నారు..కోసిగి పక్కనే పులికనుమ ప్రాజెక్టును పూర్తి చేసింది తమ ప్రభుత్వమేనని, ఈ ప్రాజెక్టు ద్వారా కోసిగికి నీరు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి నిద్రపోతున్నాడని ఎద్దేవవేసారు.. మండలంలో గురురాఘవేంద్ర ప్రాజెక్టుల నిర్మాణం, ఆర్డీయస్ కుడికాలువ నిర్మాణాన్ని సాధించిన ఘనత తన తండ్రి చంద్రబాబునాయుడేనన్నారు.. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా వేధిస్తూ పీడిస్తోందని, వీరి పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని, ప్రజల కోసమే టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నిత్యం ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రశ్నిస్తూ ప్రజల మధ్య ఉంటూ వారికి అండగా ఉంటున్నారన్నారు..జగన్‌రెడ్డికి తన యువగళం పాదయాత్రతో భయం పట్టుకుందని, అందుకే ఫేక్ వీడియోలు రిలీజ్ చేసుకునే దుస్థితికి దిగజారిపోయాడన్నారు.. దళితులకు జగన్ పీకింది, పొడిచింది ఏమి లేదని నేనంటే దళితుల్ని నేను అవమానించానని ఒక ఫేక్ వీడియో వదిలారన్నారు..రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అఖండ విజయం సాధించి మరోసారి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమ వ్యక్తం చేసారు.. ఈ కార్యక్రమంలో టీడీపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, జిల్లా నాయకులు పాలకుర్తి శ్రీనివాసరెడ్డి, నియోజక వర్గ నాయకులు ఉలిగయ్య, ముత్తారెడ్డి, రామిరెడ్డి, జ్ఞానేష్, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు ఘోరంగా విఫలమయ్యాయి

## చంద్రబాబు పల్నాడు పర్యటనలో శాంతిభద్రతలకు డిజిపినే బాధ్యుడు

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**మంగళగిరి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** జగన్ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు ఘోరంగా విఫలమయ్యాయని, కొందరు పోలీస్ అధికారులు అధికారపార్టీకి ప్రైవేట్ సైన్యాంలా పనిచేస్తూ, వైసీపీ వారి సేవలో తరిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. స్థానిక పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యర్రగొండపాలెంలో శాంతిభద్రతల నిర్వహణలో విఫలమైన పోలీస్, మంగళవారం చంద్రబాబు పల్నాడు పర్యటనలో కూడి విఫలమైతే డిజిని రాజేంద్రనాథ్‌రెడ్డి బాధ్యుడవుతాడని అన్నారు. ఇదే డిజిపి కి అఖరి అవకాశం. ఎలాంటి ఇబ్బంది లేకుండా చంద్రబాబు పల్నాడు పర్యటన సజావుగా, సక్రమంగా జరిపించాల్సిన బాధ్యత రాజేంద్రనాథ్‌రెడ్డిదే నని స్పష్టంచేశారు. చంద్రబాబు నాయుడు పల్నాడు పర్యటనను నిరసిస్తూ అధికార పార్టీ ఎమ్మెల్యే అవినితి సొమ్ముతో అడ్డగోలుగా బ్యానర్లు, ప్లెక్సీలు కడుతుంటూ అక్కడి పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కొందరు పోలీస్ అధికారులు వారి బాధ్యతల్ని విస్మరించారు. చట్టపరంగా, న్యాయబద్దంగా ఏపి పోలీస్ మాన్యువల్ ప్రకారం పనిచేయడం మర్చిపోవడం చాలా బాధాకరం అన్నారు. యర్రగొండపాలెంలో చంద్రబాబును అడ్డుకోవడానికి మంత్రి సురేష్ చేసిన విచిత్ర విన్యాసాలు పోలీసులకు కనిపించలేదా? మంత్రిపై ఫిర్యాదు చేస్తే ఎఫ్‌ఐఆర్ లో ఆయన పేరు తీసేస్తారా? అని మండిపడ్డారు. యర్రగొండపాలెంలో జరిగిన దానిపై గవర్నర్ కు ఫిర్యాదు చేయబోతున్నామన్నారు. చంద్రబాబుకు రక్షణా ఉన్న భద్రతాధికారి తల పగిలిందని ఢిల్లీలోచెబితే, ఏపి డిజిపికి తలవంపులు కాదా? అని రామయ్య ఎద్దేవ చేశారు. చంద్రబాబు పల్నాడు పర్యటనలో శాంతిభద్రతలకు సంబంధించి చిన్న అపశృతి తలెత్తినా డిజిపి హైకోర్టుకు సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. చంద్రబాబును వైజాగ్ విమానాశ్రమంలో ఎలా అడ్డుకున్నారో...అనపర్తిలో 7కిమీ ఎందుకు నడిపించారో, యర్రగొండపాలెంలో ఎలా ఫెయిల్ అయ్యారో అన్నింటినీ ఆధారాలతో సహా కోర్టు ముందు ఉంచుతామని చెప్పారు. పరిస్థితి హైకోర్టు వరకు తెచ్చుకోవద్దని కూడా డిజిపిని హితవు పలుకుతున్నామని తెలిపారు. డిజిపి ఇలాంటి ముఖ్యమంత్రికి కాకుండా చట్టానికి, ప్రజలకు సేవచేస్తే బాగుంటుందని హితవు పలికారు. డిజిపి చట్టానికి, ప్రజలకు సేవచేస్తే బాగుటుందని హితవు పలికారు. యర్రగొండపాలెంలో కూడా పోలీసులు ప్రతిపక్షనేతకు రక్షణగా ఉన్న టిడిపి వారిని కంట్రోల్ చేస్తున్నారుకానీ, చొక్కావిప్పిన మంత్రిని, చంద్రబాబును అడ్డుకోవడానికి వచ్చిన అల్లరిమూకల్ని కట్టడి చేయలేదని విమర్శించారు. డిజిపితో పాటు, పల్నాడు జిల్లా ఎస్పీకి కూడా చంద్రబాబు పర్యటనకు సంబంధించి సమాచారం ఇస్తున్నామని తెలిపారు. చంద్రబాబు పల్నాడు మూడు రోజుల పర్యటనలో శాంతిభద్రతలకు సంబంధించి చిన్న సమస్య తలెత్తినా, పర్యటనకు చిన్న ఆటంకం కలిగినా డిజిపిపై హైకోర్టులో రిట్ వేస్తామని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య స్పష్టంచేశారు.

# తాడిపత్రిలో మున్సిపల్ కార్యాలయం ముందు దీక్ష కొనసాగిస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో** టీడీపీ నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రిలోని మున్సిపల్ కార్యాలయం వద్దే దీక్ష కొనసాగిస్తున్నారు. డిమాండ్లను పరిష్కరించే వరకు దీక్ష కొనసాగిస్తానని జిల్లా కలెక్టర్ వచ్చి చర్చలు జరిపే వరకు దీక్షను కొనసాగిస్తానని ప్రభాకర్‌రెడ్డి చెబుతున్నారు. మంగళవారం కూడా మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్ష కొనసాగించారు. వివరాల్లోకి వెళితే.. మున్సిపల్ కార్యాలయం వద్ద వివిధ సమస్యలపై వివిధ సమస్యలపై వంటా వార్పు కార్యక్రమం నిర్వహించాలని జెసి ప్రభాకర్‌రెడ్డి సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటికి రాగానే పోలీసులు బలవంతంగా ఆయన ఇంటికి తీసుకెళ్లి హౌస్ అరెస్టు చేశారు. సోమవారం రాత్రి జెసి ప్రభాకర్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద డివైడర్ల మధ్య రాత్రి నిద్ర చేశారు. అర్ధరాత్రి సమయంలో పోలీసులు ఆయనను బలవంతంగా మళ్లీ ఇంటికి తీసుకెళ్లారు. అయితే జెసి ప్రభాకర్‌రెడ్డి మళ్లీ బయటకు వచ్చి మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం రాత్రి బస చేసి మంగళవారం ఉదయం స్నానాలు కూడా అక్కడే కొనసాగించారు. జిల్లా అధికారులు వచ్చి తమ డిమాండ్లను పరిష్కరించే వరకు దీక్షను కొనసాగిస్తానని జెసి ప్రభాకర్‌రెడ్డి చెబుతున్నారు. తాడిపత్రిలో ఇసుక అక్రమ రవాణా చేస్తే ట్రాక్టర్లు, టిప్పర్లు కాల్చేస్తామని జెసి ప్రభాకర్‌రెడ్డి ఇటీవల ప్రకటన చేశారు. ఆ ప్రకటన వల్లే సోమవారం రోజు మున్సిపల్ కార్యాలయం వద్ద జెసి ప్రభాకర్‌రెడ్డి ఆందోళనకు పిలుపునివ్వడంతో నిరసనకు అనుమతులు ఇవ్వడం లేదని పోలీసు అధికారులు చెబుతున్నారు. 12 డిమాండ్లకు మున్సిపల్ కమిషనర్ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జెసి ప్రభాకర్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకుంటున్నా దీక్షను కొనసాగిస్తుండటం గమనార్హం.

# సులభ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

## - టిటిడి యాజమాన్యానికి డా॥పసుపులేటి హరిప్రసాద్ డిమాండ్



సులభ్ కార్మికులతో మాట్లాడుతున్న డా॥పసుపులేటి హరిప్రపసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్లుగా ఆ శ్రీవారిని నమ్ముకుని, తక్కువ వేతనాలు ఇస్తున్నా భరించి స్వామివారి భక్తులకు సేవ చేస్తున్న సులభ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు, అలాగే వారి సమస్యలు పరిష్కరించాలని జనసేన పిఏసి సభ్యుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ టిటిడి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. టిటిడిలో విధులు నిర్వహిస్తున్న సులభ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత మూడు రోజులుగా విధులను బహిష్కరించి గత మూడు రోజులుగా ధర్నా చేస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో మూడవ రోజుమంగళవారం ధర్నా చేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లి ఆయన జనసేన తరపున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి యాజమాన్యం, అధికారులు కార్మికుల విన్నపాలు నెరవేర్చాలని, తక్షణం వారికి జీతాలు పెంచడంతో పాటు, సంవత్సరం ఇచ్చే బోనస్‌లు ఇవ్వాలన్నారు. అదేవిధంగా వారికి టైం స్కేల్ వర్తింప చేసి గుర్తింపు ఇవ్వాలన్నారు. భక్తుల మల మూత్రాలు శుభ్రపరిచే వారు కూడా మనుషులేనని, వాళ్లను అంటరాని వారిగా చూడకూడదన్నారు.

# జెఇఇ మెయిన్స్‌లో నెల్లూరు విద్యార్థి లోహిత్ ఆదిత్యకు పూర్తి మార్కులు



**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** జేఈఈ మెయిన్ చివరి విడత పరీక్ష తుది కీని జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) సోమవారం రాత్రి విడుదల చేసింది. ఈ నెల 6వ తేది నుంచి 15 వరకు బీటెక్ సీట్ల కోసం పేపర్-1 పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రాథమిక కీని కొద్దిరోజుల క్రితం వెల్లడించిన ఎన్‌టీఏ దానిపై అభ్యంతరాలను స్వీకరించింది. ఈ క్రమంలో సోమవారం రాత్రి తుది కీని ఎన్‌టీఏ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. ప్రాథమిక కీలో ఇచ్చిన జవాబుల్లో మొత్తం 24 ప్రశ్నలకు సమాధానాలను మార్చినట్టు నారాయణ విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ పి ప్రమీల తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షను రాశారు. గత జనవరిలో వచ్చి స్కోర్, తాజా పరీక్షల్లో వచ్చిన స్కోర్‌లలో ఉత్తమమైన దాన్ని ఎంచుకొని ర్యాంకులను ఇస్తారు. నెల్లూరుకు చెందిన పి లోహిత్ ఆదిత్య సాయి 300కి 300 మార్కులు సాధించారు. ఆయన మొదటి 10 ర్యాంకుల్లో నిలిచే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు. లోహిత్ పాఠశాల విద్య నుంచి ఇంటర్ వరకు నెల్లూరులోని నారాయణ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించాడు. జూన్ 4వ తేదిన జరిగే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించి ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ చదువుతానని లోహిత్ తెలిపారు. 30 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు రిజిస్ట్రేషన్ జేఈఈ మెయిన్‌లో కనీస కటాఫ్ మార్కులు నిర్ణయించి మొత్తం 2.50 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. వారు ఈ నెల 30వ తేది నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.

# ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపకుంటే ఉద్యమానికి సిద్ధం

## - జెఎసి అమరావతి సెక్రటరీ పలిశెట్టి దామోదరరావు

**ఒంగోలు, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగుల సహనాన్ని అలుసుగా తీసుకుని సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారంలో ఇంకా జాప్యంచేస్తే మరో ఛలో విజయవాడ ఉద్యమానికి దారితీస్తుందని ఏపిజేఎసి అమరావతి రాష్ట్ర సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు అన్నారు. ఒంగోలు కలెక్టర్ వద్ద జిల్లా జేఎసి అధ్యక్షులు కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పలిశెట్టి దామోదరరావు పాల్గొని మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై ప్రభుత్వం వైఖరి వెల్లడించాలన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవాలన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు ఎప్పటిలోగా పరిష్కారిస్తారో చెప్పాలన్నారు. సిపియస్ రద్దుపై ప్రభుత్వవైఖరి స్పష్టంచేయాలన్నారు. ఆర్టీసి ఉద్యోగులకు విలీనం అనంతరం వస్తున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. షెడ్యూల్ 2 ద్వారా పిఆర్‌సి కమిషనర్ ప్రతిపాదించిన స్కేలును అమలుచేయాలని డిమాండ్ చేశారు.

మరో ఛలో విజయవాడ ఉద్యోగుల మదిలో రానివ్వకుండా చూడాలన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమానికి దారితీస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు ఆల్ఫ్రెండ్, జిల్లా అధ్యక్షులు విశ్వరూపచారి,
కలెక్టరేట్ అధ్యక్షులు వూతకోలు శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి డేనియల్, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య, విఆర్ఏ అధ్యక్షులు బ్రహ్మయ్య, తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు - అపూర్వ స్పందన

## - అమలాపురానికి రాష్ట్రస్థాయిలో రెండో స్థానం

## - మంత్రి పినిపే విశ్వరూప్



**అమలాపురం, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త ):** జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంకి అపూర్వ స్పందన లభించిందని ఇందుకు మద్దతుగా నిలిచిన వారందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. సమిష్టి కృషికి ఇది నిదర్శనమని ప్రజల్లో పార్టీ పట్ల విశ్వాసం, లబ్ధిదారులకు అందిస్తున్న సహాయ సహకారాలని, ఈ కార్యక్రమంలో 70శాతం జగనన్నపై సానుకూల స్పందన లభించిందన్నారు. స్టిక్కర్లు అంటించడం, ఇంటింటికి వెళ్ళి వారితో మమేకం, మెగా సర్వేలో పార్టీ ప్రభుత్వం పట్ల , సీఎం జగన్మోహనరెడ్డికి తమ మద్దతును ప్రకటించారన్నారు. పార్టీ అధ్యక్షులు, వాలంటీర్లు, కార్యకర్తలు, జేసిఎస్ కన్వీనర్లకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెగా సర్వేలు సంపూర్ణ మద్దతు ప్రకటించారని కృతజ్ఞతలు తెలిపారు. దళితులకు ప్రభుత్వ కార్యక్రమాలు పూర్తిగా అందడం లేదని ఎంపీ చింతా అనురాధ చేసినట్లుగా వచ్చిన ఆరోపణలపై మంత్రి స్పందిస్తూ అది వాస్తవం కాదని ఖండించారు. రెండు లక్షల ఏడు వేల కోట్ల రూపాయలను డిబిటి ద్వారా లబ్ధిదారులకు తమ ప్రభుత్వం చెల్లిస్తే అందులో దాదాపు 52వేల కోట్ల రూపాయలు దళిత లబ్ధిదారులకు వెళ్లిందని మంత్రి స ్పష్టం చేశారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అవినీతికి తావు లేకుండా ఏ కమిటీలు లేకుండా ఇది అమలు జరుగుతోందన్నారు. ఎంపి ఏ ఉద్దేశ్యంతో అలా, ఎందుకన్నారో గాని అది వాస్తవం కాదని ఖండించారు. అయినా ఎస్సీలకు ఇంకా చేయవలసి ఉందని అందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశారన్నారు. పేదరికమే ప్రామాణికం కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రాబోవు సంవత్సరం కాలంలో తప్పనిసరిగా అవన్నీ పూర్తిచేస్తామని తెలిపారు. నిష్పక్షపాతంగా పనిచేస్తున్నాం, ఏవిధమైన అవినీతికి అవకాశం లేకుండా కనీసం లబ్ధిదారుల నుంచి గాని ఎక్కడ అక్రమాలకు, విభేదాలకు తావు లేకుండా నిష్పత్తిపాతంగా నియోజకవర్గంలో అందరికీ ఆమోద యోగ్యమైన పాలన జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఎక్కువగా లబ్ధి పొందేది ఎస్సీలేనని ఎంపి వ్యాఖ్యలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎక్కువ సంక్షేమం అందుతోందని మంత్రి విశ్వరూప్ వెల్లడించారు. మెగా సర్వేలో జగన్ నాయకత్వంలో పిల్లలు భవిష్యత్తు బాగుంటుందని వారి మద్దతు పలికేరని, ఆయన ప్రారంభించిన ఈ పథకాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాలంటే మరో పదిహేనేళ్ళు సీఎంగా జగన్‌ని కోరుకుంటున్నారన్నారు. వాగ్దానాలు విస్మరిచే ప్రభుత్వం తమది కాదని, ఫీజు రియంబర్స్మెంట్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెడితే కోత విధించింది చంద్రబాబు అని, అలా ఎన్నో పథకాలను మసిపూసి మారేడు కాయ చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు.

సీఎం జగన్ మోహన్‌రెడ్డి ని పరిపాలన చూడకుండానే ఏకపక్షంగా 151 సీట్లు ఇచ్చిన ప్రజలు ఇప్పుడు ఆ పాలను చూసి ఎంతో ముచ్చట పడుతూ మరలా జగనే సీఎం కావాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన పేర్కొన్నారు. 248 మంది సచివాలయం కన్వీనర్లు 2973 మంది గృహసారథులు ఎంతో ఉత్సాహంగా కార్యకర్తలు పాల్గొన్నారన్నారు. ఇందులో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యన్నారాయణరావు, బొమ్మి ఇజ్రాయెల్, మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, పార్టీ నాయకులు సంసాని బులినాని, బద్రి బాబ్జీ, చెల్లుబోయిన శ్రీనివాస్, కుడుపూడి బాబు, కొల్లాడి దుర్గాభాయి, షేక్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# నార్పలకు సిఎం జగన్ రాక

**అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 26వ తేదిన అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పలకు వస్తున్న నేపథ్యంలో ఒకవైపు అధికారులు, మరోవైపు వైసీపీనేతలు భారీ జనసమీకరణకు సిద్దమయ్యారు. వసతి దీవెన, కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి ఇక్కడికి వస్తున్నారు. వసతి దీవెనకు సంబంధించి లబ్దిదారులైన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులను అనంతపురం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి జిల్లా అధికారులు తరలిస్తున్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సభకు రప్పించేందుకు భారీ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో శింగనమల నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వైసీపీ క్యాడర్‌ను పెద్ద ఎత్తున తరలించేందుకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో మండల వైసీపీ నాయకులు భారీ సన్నాహాల్లో మునిగిపోయారు. సీఎం సభను సక్సెస్ చేయాలని పట్టుదలతో ఉన్నారు. ఇదే సమయంలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంతపురం ఎమె ్మల్యే అనంత వెంకటరామిరెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి తదితరులు కూడా వైసీపీ క్యాడర్‌ను సీఎం సభకు తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. సీఎం సభ ఏర్పాట్లను మంగళవారం నార్పలలో మంత్రి ఉషాశ్రీచరణ్, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌లతో ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తలసీల రఘురామ్, అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, ఆర్డీఓలు మధుసూధన్, నిశాంత్‌రెడ్డి, జె.రవీంద్ర, ఆర్ అండ్ బి ఎస్‌ఈ ఓబులరెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రావు, హౌసింగ్ పిడి కేశవనాయుడు, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

సిఎం సభకు సర్వం సిద్ధం : జిల్లా కలెక్టర్ గౌతమి నార్పలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఎలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు సీఎం కాన్వాయర్ ట్రైల్ రన్‌ను ఎస్పీతో కలిసి పర్యవేక్షించారు. సభ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను సంబంధిత ఇన్‌చార్జ్ అధికారులతో కలిసి మరోసారి పరిశీలించారు. వసతి దీవెన లబ్ధిదారులు, తల్లిదండ్రుల కోసం సభ ప్రాంగణంలో 38 గ్యాలరీలు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులకు, తాగునీరు, మజ్జిగ తదితర సౌకర్యాలు చూసేందుకు సిబ్బందిని నియమించామన్నారు.

# విలువలతో కూడిన విద్యకు పెద్దపీట వేయాలి

## యువతే దేశ భవిష్యత్తు

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయడు



**వెంకటాచలం(నెల్లూరు) ఏప్రిల్ 25 ప్రభాతవార్త** విలువలతో కూడిన విద్యకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందిని, ఈ దిశగా పాఠశాలలు మన భారతీయ సంస్కృతిని విద్యలో భాగంగా రేపటి పౌరులకు అందించాలని భారత దేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయడు పిలుపునిచ్చారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని సరస్వతి నగర్ వద్ద ఉన్న అక్షర విద్యాలయ వార్షికోత్సవ వేడుకలకు వెంకయ్యనాయడు పాల్గొన్నారు. వెంకయ్యనాయడు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రాదాయలను కాపాడుకుంటూ విలువలతో కూడిన విద్యను అందించాలని సంకల్పంతో ఏర్పాటైన అక్షర ఆ స్ఫూర్తి కాపాడుకోవటం అభినందనీయమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక విద్య విదానాలను అద్యనం చేస్తూ అందులో ఉత్తమమైన వాటిని స్వీకరిస్తూ బావి బారత పౌరులను భవిష్యత్ భాగ్య విదాతలుగా తీర్చిదిద్దుతున్న అక్షర పాఠశాల యాజ్యమానాన్ని అభినందించారు. అక్షర గొప్పతాన్ని నారయణ సూక్తంతో తెలియజేస్తున్నారు. పేదలకు సాయం చేయటం అందరు కలిసి జీవించడానికి తోడ్పడే జాతరలు, ఉత్సవాలు నిర్వహణ వంటి ఉన్నతమైన విలువలను బోదిస్తాయని పేర్కొన్నారు. మన అట మన పాట మన భాష, యాస గోశ కట్టు బోట్టును ప్రతి ఒక్కరు అలవరుచుకోవలన్నారు. మాతృభాషను కాపాడుకోని పిల్లలన్ని అమ్మభాష వైపు పేరేపించాలసిన భాద్యతలను తల్లి దండ్రులు తీసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులు మ్రాతృ భాషలో మాట్లడేల్లా పోత్సహిస్తే అంతకు మించిన ఆనందనం లేదన్నారు. విద్యార్దులు దేశ భక్తి ఉట్టిపడేల్లా దేశ నాయకులు వేషదారణలతో నృత్యాలు చేసి అలరింపజేశారు. ఇండియా ఐడియల్ ప్రముఖ సింగర్ శ్రావణ్, తల్లి సుదాను ఎం వెంకయ్యనాయడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సన్మానించి మోమోంట్ అందజేశారు. ఈకార్యక్రములో దీపావెంకట్, శ్రీసిటి ఎండి సన్నారెడ్డి రవీంద్రరెడ్డి అక్షర ప్రిన్సిపాల్ కుముద, వాకాటి నారయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా జగ్గయ్యపేట మల్లిఖార్జునరావు నియామకం



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణానికి చెందిన కొంకిమళ్ళ మల్లిఖార్జునరావు (మల్లు)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు విజయ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఐదేండ్లపాటు ఈపదవిలో కొనసాగుతూ రాష్ట్ర అసోసియేషన్ పటిష్టతకు కృషిచెయ్యాలని ఉత్తర్వుల్లో ఆయన ఆకాంక్షించారు. ఈసందర్భంగా మాజీమున్సిపల్ చైర్మన్, జగ్గయ్యపేట బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాం సుబ్బారావు, గౌరవాధ్యక్షులు శ్రీరాం రామకృష్ణ, కోశాధికారి యర్రం శివప్రసాదు, ఉపాధ్యక్షులు కొత్తమాసు మల్లిఖార్జునరావు, జెఆర్‌సి విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు, శ్రీరాం సీతారామ్మూర్తి హర్షం వ్యక్తంచేస్తూ మల్లిఖార్జునరావును అభినందించారు.

# కృష్ణాజిల్లా సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో సహకార సంఘాల అభివృద్ధి

## -కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో సహకార సంఘాల అభివృద్ధి పరుగులు తీస్తోందని కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో 30 సహకార సంఘాలకు గాను 30 పిఏసిఎస్‌లలో రూ.12 కోట్లతో అభివృద్ధి సాధించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభానుదేనన్నారు. జిల్లాలో 425 సహకార సంఘాలకు కేవలం 20 నెలల కాల వ్యవధిలో 190 సొసైటీలకు రూ.45 కోట్లతోఅభివృద్ధి చేసి చూపించిన ఘనత కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సాధించిందన్నారు.

## బాజీ కుటుంబాన్ని పరామర్శించిన సురేష్‌కుమార్

**తెనాలి, ఏప్రియల్ 25, ప్రభాత వార్త :** మండలంలోని కంతేరు గ్రామంలో ఇటీవల అకాల మృతి చెందిన వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు షేక్ బాజీ కుటుంబాన్ని మంగళవారం తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ పరామర్శించారు. ఆ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాజీ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, పిల్లల చదువులకు తగు సహకారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## అర్హులైన లబ్ధిదారుడికి సంక్షేమం అందించాం

### కత్తెర సురేష్‌కుమార్

**తెనాలి, ఏప్రియల్ 25, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు చేరువ చేశారని అందు వల్లే సంక్షేమం పొందిన ప్రజలు తమ విశ్వాసాన్ని ప్రకటిస్తున్నారని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కత్తెర సురేష్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కంతేరు గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాల్లో సురేష్‌కుమార్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గ్రామాల్లోని సమస్యలకు అధికారులతో మాట్లాడి పరిష్కారాలు చూపుతూ రానున్న రోజుల్లో జగనన్న మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు ప్రజలు సంసిద్ధులు ఉన్నారని సురేష్‌కుమార్ దీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళామని ఆయన సానుకూలంగా స్పందించారని జీవన బృతి క్రింద నిరుపేదలకు రూ.2,500లు పెన్షన్ పెంచాలని కోరినట్లు సురేష్‌కుమార్ గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు వైసిపి నాయకులు ఎంపిపి, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, గ్రామ సర్పంచ్, మండల జెసిఎస్ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



## సిఎం చేపట్టే కార్యక్రమాలు విజయవంతం చేయాలి


**తెనాలి, ఏప్రియల్ 25, ప్రభాత వార్త :** గడప గడపకు మన ప్రభుత్వం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయ వంతం చేసే కార్యచరణలో అధికారులు, స్ధానిక ప్రజాప్రతినిధులు వార్డు స్ధాయి నుండి సంఘటితంగా పని చేయాల్సిన అవసరం ఉందని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ వివరించారు. నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో కత్తెర సురేష్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం గురించి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పూర్తి స్ధాయిలో సమీక్షించారు. అన్ని గ్రామాల్లో కూడా జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి రూపొందించిన కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్ళాల్సిన అవసరాన్ని వివరించారు. అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు గుర్తు చేయాలన్నారు. తాడికొండ నియోజకవర్గంలో నిర్మాణ దశలో ఉన్న పలు అభివృద్ధి పథకాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమిష్టి భాగస్వామ్యంతోనే అనుకున్న లక్ష్యాన్ని చేరగలుగుతామని సూచించారు. సమావేశంలో ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కళాశాల లక్ష్యం

### ఎమ్మెల్యే శివకుమార్

**తెనాలి, ఏప్రియల్ 25, ప్రభాత వార్త :** పాఠశాల విద్య పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులకు డిగ్రీ తరగతులు పూర్తి చేసుకునే సమయానికి ఉద్యోగ అవకాశాన్ని చేరువ చేయడమే లక్ష్యంగా ఎఎస్ఎన్ డిగ్రీ కళాశాల ఓ నిర్ధిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతుందని తద్వారా



మెరుగైన ఫలితాలను విద్యార్థులకు అందిస్తోందని ఆ కళాశాల ఛైర్మన్‌స్ధానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. స్ధానిక ప్రకాశం రోడ్డులోని ఎఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో బిఎస్‌సి, బికాం, బిసిఎ గ్రూపుల విద్యార్థులు ఆకరి సంవత్సరం చదువుతూ ఇటీవల నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మంగళవారం విద్యార్థులను ఎమ్మెల్యే శివకుమార్ ప్రత్యేకంగా అభినందించారు. రాధారామం మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన క్యాంస్ ఇంటర్వ్యూల్లో 151మంది తమ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని వారికి నెలకు రూ.19,250లు వేతనం లభిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ రామ్‌చంద్ తెలిపారు. ఉద్యోగాలు సాధించిన వారిని ఎమ్మెల్యే శివకుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విజేతలైన విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వెయ్యాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి

**కొల్లిపర,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని రసాయక ఎరువుల నుండి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వెయ్యాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జె.రాజకుమారి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దావులూరులో గొట్టిముక్కల శ్రీధర్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని జెడిఏ నున్న వెంకటేశ్వర్లు,తెనాలి ఏడిఏ వెంకట్రావుతో కలసి సందర్శించారు.ఈ సందర్భంగా జెసీ రాజకుమారి మాట్లాడుతూ మన పెద్దలు మనకు అందించిన సారవంతమైన నేలను మనం కూడా భావి తరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నారు.ఒక్క వ్యవసాయంలోనే కాకుండా ప్రతి ఒక్కరూ ఇంటి దగ్గర..పొలం గట్లపై రసాయన రహిత కూరగాయలు పండించుకోవాలని ఆమె తెలియజేసారు.జేడిఏ నున్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రసాయానికి వ్యవసాయం విధానాలను తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయంలోకి రావాలన్నారు.కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు,తహశీల్ధార్ నాంచారయ్య,డీసీఎంలు సుభాషిని,ప్రకాశం,బాపట్ల,పల్నాడు జిల్లాల ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు,కొల్లిపర ప్రకృతి వ్యవసాయం సిబ్బంది,జిల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జగ్గయ్యపేట క్రీడాకారుడు సురేష్ ప్రతిభ

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :**
రాష్ట్రస్థాయిలో విశాఖపట్నం ఆంధ్రా విశ్వవిద్యాలయం ఇండోర్ స్టేడియంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో యువ క్రీడాకారుడు గొట్టే సురేష్ రజిత పతకం సాధించాడు. ఈసందర్భంగా మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని తన నివాసంలో అభినందించారు. ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించిన ఈపోటీల్లో 83 కిలోల విభాగంలో ద్వితీయ స్ధానంతో రజిత పతకాన్ని సాధించిన సురేష్ తండ్రి గొట్టే నాగరాజు జగ్గయ్యపేట మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ కాగా రాజగోపాల్ తండ్రి కుమారులను అభినందిస్తూ, సురేష్‌కు అన్ని విధాలుగా సహాయ, సహకారాలను అందిస్తానని, జగ్గయ్యపేటకు ఖ్యాతి తెచ్చేలా జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీలకు కూడా శిక్షణ పొందాలని సూచించారు. అనంతరం రాజగోపాల్ మంగళగిరి ఎంఎస్ఎస్ భవన్‌లో జరిగిన నియోజకవర్గ సమన్వయకమిటి సమావేశంలో పార్టీ పరిశీలకునిగా పాల్గొని ఈనెల 27 నుండి పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు పాల్గొనే గుంటూరు ఫార్లమెంట్ తాడికొండ నియోజవర్గంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

## క్షయ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే నివారణ సుభతరం

### మండల వైద్యాధికారి లక్ష్మీసుధ

**కొల్లిపర,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** క్షయ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే వ్యాధి నివారణ సుభతరం అవుతుందని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయంవ్యాధి గ్రస్తుల పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా లక్ష్మీసుధ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు వైద్యుని సూచనలు,సలహాలు తప్పని సరిగా పాటించాలన్నారు.క్షయవ్యాధి పట్ల నిర్యక్ష్యం చేస్తే ప్రాణాంతకం అవుతుందన్నారు.అనంతరం వైధ్యాదికారులు పౌష్టికాహారాన్ని క్షయ వ్యాధి గ్రస్తులకు పంపిణీ చేసారు.తదనంతరం మండల పరిధిలోని వల్లభాపురంలో ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు,టీబీ సూపరవైజర్ రవికుమార్,ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## పాఠ్యాంశాలను ఇష్టపడి చదివితే మంచి మార్కులు

### వివేకా విద్యాసంస్ధల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ

**కొల్లిపర,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** విద్యార్థులు పాఠ్యాంశాలను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే




మంచి మార్కులు సాధించవచ్చని వివేకా విద్యాసంస్ధల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర వివేకా స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీరనారాయణ మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యనభ్యసించాలన్నారు.అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాల కోశాధికారి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ పిల్లలను తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ ఉండాలన్నారు.కార్యక్రమంలో వివేకా విద్యాసంస్ధల ఎడ్మిన్ అక్షయ,విద్యార్థులు తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పేదలకు మేలు చేసే ప్రభుత్వమిది

### బలహీన వర్గాల హృదయాలలో నిలిచిన సిఎం జగన్: ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**సంబేపల్లె, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామంలో మూడో రోజు ఉదయం 5.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు విరామం లేకుండా సుమారు 600 పైఆ ఇళ్లను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సందర్శించారు. ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా ప్రేమ, ఆప్యాయతలతో ఇంటింటా అందరినీ పలకరిస్తూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వెళ్లారు. స్తానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమస్యలపై ప్రజలతో మమేకమైన ఆయనకు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. బడుగు, బలహీన వర్గాల హృదయాలలో సీఎం జగన్ నిలిచారని ఈ సందర్భంగా వివరించారు. ఆయన వెంట డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మీ, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రారెడ్డి, గొర్ల రమేష్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ నాయక్, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ రాష్ట్ర కార్యదర్శి వడ్డీ వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ రామరాజు, లయన్ ఎర్రపురెడ్డి బ్రహ్మానందరెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, వాయల్పాటి ఆనంద్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, శివారెడ్డి, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ బుల్లి వెంకటరమణలతో కలిసి ఆయన గడప గడపకు మన ప్రభుత్వాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గాండ్లపల్లె, కొండ్రువాండ్లపల్లె, బండకాడ మాలపల్లె, నరసారెడ్డిగారిపల్లె, ఒంటిల్లు బిడికి, వడ్డెపల్లె, బలిజపల్లె, కొత్తపల్లె బిడికి, దండూరు వాండ్లపల్లె, రఘుపతిఇండ్లు, కొత్తవడ్డెపల్లె, బుర్రావాండ్లపల్లె, గాలివీటి ఇండ్లు, తాటిగుంట హరిజనవాడ, నాగిరెడ్డిగారిపల్లెలలో శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటా పర్యటన చేపట్టారు. గాండ్లపల్లెలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి అపూర్వ ఆదరణ లభించింది. ఈ సందర్భంగా పలువురు జగన్ ప్రభుత్వం తమకు లబ్ధి ఎంత మేరకు చేకూరిందో వివరించారు. గాండ్లపల్లె, సప్తగిరి, నేతాజీ, లక్ష్మీ, ఆంజనేయ డ్వాక్రా సంఘాలకు ఒక్కో విడతలో రూ.5.40లక్షల చొప్పున మూడు విడతలుగా మొత్తం కలిపి రూ.16.20లక్షలు లబ్ధి వైఎస్ఆర్ ఆసరా కింద ఆర్థిక సహాయం అందిందని అక్క చెల్లెమ్మలు శ్రీకాంత్‌రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. కొండ్రువాండ్లపల్లె శివాలయంలో శ్రీకాంత్‌రెడ్డి పూజలు నిర్వహించి గడప గడపకు ప్రారంభించారు. అలాగే బండకాడమాలపల్లె ప్రజలు శ్రీకాంత్‌రెడ్డిని అక్కున చేర్చుకొని సంతోషం వ్యక్తం చేశారు. నరసారెడ్డిపల్లె సమీపంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్వరి భాయి, ఎంపీడీవో నరసింహులు, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, కిశోర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివయ్య, రమణారెడ్డి, శంకరయ్య నాయుడు, డీలర్ వెంకటేశ్వరనాయుడు, తిరుపాల్ నాయక్, ఆనంద్‌రెడ్డి, మహేశ్వర, నాగరాజు, సర్పంచ్ దండు నాగభూషణ్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జగద్గురువు ఆదిశంకరాచార్య

**హైదరాబాద్(చిక్కడపల్లి), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** భారతీయ సనాతన ధర్మసారధి ఆది శంకరాచార్య అని, ఆయన వేద భాష్యాలు పరమ ప్రామాణీకమని అధికార భాషా సంఘం ఛైర్మన్ మంత్రి శ్రీదేవి అన్నారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో శతాబ్ధి పూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా తత్వవేత్త జగద్గురువు ఆది శంకరాచార్య జయంతి కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి శ్రీదేవి మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాలినడక పర్యటించి శంకరాష్టకం, కనకధారస్తోత్రం వంటి పలు దేవతల ప్రార్ధనా శ్లోకాలను తన 12 యేళ్ల వయస్సులోనే అందించిన ఆది గురువు అని ఆమె వివరించారు. తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పూర్వ ఛైర్మన్ గుండవరపు దేవీప్రసాద్ మాట్లాడుతూ సర్వజీవులలోనూ ఆత్మ ఒక్కటే అని భేదాలు లేవన్న ఆదిశంకరుని మార్గం అనుసరణీయమని అన్నారు. కళా విఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ ఆదిశంకరాచార్య దేశంలో నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలు సనాతన ధర్మపరిరక్షణకు స్థాపించారని, ఆ పిఠంలో ఒక్కటైన శృంగేరి పీఠాధిపతి నియంత్రణలో ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయానికి తాను ధర్మాధి కారిగా కావడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ, సిపిఎం సమరశంఖం

### - మోడీని గద్దె దింపండి దేశాన్ని కాపాడండి - సిపిఐ, సిపిఎం నేతల పిలుపు

**అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో** ప్రధాని మోదీని గద్దె దింపాలని దేశాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిస్తూ సిపిఐ, సిపిఎం ఉభయ కమ్యునిస్టు పార్టీలు ఈ నెల 14 నుంచి 30 వరకు దేశ వ్యాప్తంగా నిరసనలు, ప్రచార భేరి కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలో ఉమ్మడి కమ్యునిస్టు పార్టీలు భారీ బహిరంగ సభ నిర్వహించాయి. సిపిఐ, సిపిఎం నగర కార్యదర్శిలు శ్రీరాములు, రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు బాబురావ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, సిపిఎం రాష్ట్ర నాయకుడు ఓబులు, సిపిఐ, సీపీఎం జిల్లా కార్యదర్శిలు జాఫర్, రాంభూపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నేతలు కె.రామకృష్ణ, బాబురావులు మాట్లాడుతూ.. భారతదేశానికి నరేంద్ర మోదీ మరోసారి ప్రధానమంత్రి అయితే దేశంలో ప్రజాసా వ్యామ్యానికి మనుగడ ఉండన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్‌కు భారత రాజ్యాంగంపై నమ్మకం లేదని 1950 జనవరి 26న అది అమలైన రోజేవారు వ్యతిరేకించారన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయన్నారు. 9 ఏళ్లగా అధికారంలో ఉన్న ప్రధాన మోదీ దేశానికి ఏమి చేశాడో.. చెప్పాలన్నారు. 70 ఏళ్ల భారతదేశ చరిత్రలో 2014 వరకు ఉన్న ప్రధాన మంత్రులు 47 లక్షల కోట్లు అప్పు చేస్తే నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక కేవలం 9 ఏళ్లలో 150 లక్షలకు పెరిగిందని విచారం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ దేశాన్ని అప్పుల్లో




బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఐ నేత కె.రామకృష్ణ, చిత్రంలో సిపిఎం రాష్ట్ర నేతలు బాబురావు

ముంచేశాడని నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. రెండేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పి మోదీ కనీసం వారి ఆత్మహత్యలు నిలువరించలేకపోయాడన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం 32 మంది బలిదానమయ్యారని ఆనాటి కమ్యునిస్టు ప్రజా ప్రతినిధులు తరిమెల నాగిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, శివాఖ ఉక్కు కోసం రాజీనామాలు చేసి పోరాడారని గుర్తు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే అటు దేశం ఇటు రాష్ట్ర రాజకీయాల్లో మార్పు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, సీపీఎం జిల్లా నాయకుడు నల్లప్ప, ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సూడాన్‌లో చిక్కుకున్న తెలుగువారు స్వస్థలాలకు చేరే వరకూ అండగా నిలవాలన్న సిఎం జగన్

**సచివాలయం. ఏప్రిల్ 25. ప్రభాతవార్త.** సుడాన్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా వెనక్కి రప్పించి, వారి స్వస్థలాలకు చేరేంత వరకూ అండగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అంతర్యుద్ధం కారణంగా సుడాన్‌లో ఉన్న తెలుగువారిని రక్షించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని తెలుగువారిని సురక్షితంగా వెనక్కి రప్పించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలనా న్నరు. స్వదేశానికి రాగానే తెలుగు ప్రజలను వారి స్వస్థలాలకు పంపించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం సమయంలో వ్యవహరించిన మాదిరిగానే తెలుగు వారికి విమాన టిక్కెట్లు, ప్రయాణ సౌకరా ్యలు ఏర్పాటు చేయాలన్నారు. సూడాన్ నుండి ఇండియా ఎయిర్ పోర్ట్‌కు వచ్చిన తెలుగు వారిని రిసీవ్ చేసుకొని అక్కడ నుండి వారిని వారి స్వస్థలాలకు చేరుకునే వారకూ కూడా వారికి అండగా నిలవాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. సుడాన్‌లో ఇప్పటి వరకూ సూమారు 56 మంది తెలుగువారు ఉన్నట్లు తెలుస్తుందన్నారు.

## ఒంగోలులో తాగునీటి పథకానికి ప్రణాళికలు

### - మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు
### - అమృత్-2 పథకం కింద రూ.339 కోట్లు మంజూరు
### - త్వరలో పథకానికి శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి జగన్



**ఒంగోలు కార్పొరేషన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త** ఒంగోలు నగరంలో శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికై మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చొరువతో అమృత్-2 పథకం కింద రూ.339 కోట్ల నిదులతో మంచినీటి సరఫరా ప్రాజెక్టుకు మే నెలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు కమీషనర్ వెంకటేశ్వరావు తెలియజేశారు ఈపథకానికి సంబంధించిన పనులు టెండరు దశలో ఉన్నాయని, త్వరలో పనులు పూర్తి చేయడం కొరకు టెండర్లు ఆహ్వానిస్తామని అన్నారు. ఈ అమృత్ 2 పథకం ద్వారా ఒంగోలు నగరంలో భవిష్యత్తులో మంచినీటి సమస్య తలెత్తదని పూర్తిస్థాయి మంచినీటి కొరత సమస్యలు తీరుతాయని అన్నారు. అలాగే ఒంగోలు నగర పరిధిలో ఉన్న చెరువులు, పేర్నమిట్ట, పెళ్లూరు, కొప్పోలు చెరువులను తాగునీటిచెరువుఉగా మార్చడం ద్వారా కార్పొరేషన్ పరిధిలో పూర్తిస్థాయి మంచినీటి సమస్య శాశ్వతంగా తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు కమీషనర్ వెంకటేశ్వరరావు వివరించారు. పేర్నమిట, కొప్పోలు, షెళ్లూరు చెరువులకు అమృత్-2 పథకం కింద ఒక్కో చెరువుకు ఒక్క కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గుండ్లకమ్మ నుండి ఒంగోలుకు వస్తున్న తాగునీటి పైపులైన్ పనులు వేగవంతం అయ్యాయని తెలిపారు. అమృత్ పథకం ద్వారా ఒగోలు నగరం మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికై స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని త్వరితగతిన పనులు పూర్తి చేయడం కొరకు చేస్తున్న కృషి వల్ల పనులు వేగవంతం అవుతున్నాయని అన్నారు. ఈ చర్యల వల్ల ఒంగోలు కార్పొరేషనన పరిధిలోని మంచినీటి సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఈ వేసవిలో మూడు నెలలకు ప్రజలకు తాగునీరు అందించేందుకు ఒంగోలు నగరంలోని రెండు ఎస్ఎస్ ట్యాంకులను 80శాతం మేర సాగర్ జలాలతో నింపడం జరిగిందని, ఎస్ఎస్ ట్యాంకు గరిష్ట పరిమాణం 5800ఎంఎల్ కాగా ప్రస్తుతం 4800 ఎంఎల్ నీటిని స్టోరేజ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ నీటిని సక్రమంగా వినియోగించడం ద్వారా ఈ వేసవిలో తాగునీటి కష్టాలు సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నామని కమీషనర్ తెలిపారు. అలాగే నగర శివారు ప్రాంతాలకు 33వాటర్ ట్యాంకర్ల ద్వారా రోజుకు నోట్ల నోటతొంబై ఐదు ట్రిప్పుల వంతున తాగునీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. నీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తిన ఏఈ బాలకోటయ్య మొబైల్ నెంబరు 984907314కు కాల్ చేస్తే వెంటనే తాగునీటి సమస్య తలెత్తకుండా వాటర్ ట్యాంకర్లను అందుబాటులో ఉంచుతామని కమీషనర్ తెలియజేశారు.ఈ సంవత్సరం అధిక ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయన్న సూచనలతో ముందు జాగ్రత్తగా మంచినీటి సమస్యలు తలెత్తకుండా అన్ని కోణాలలో ఆలోచించి ప్రణాళికలు రూపొందించడం ద్వారా ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సమస్యను తలెత్తకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కు
# భారత్ జట్టు ఖరారు: బిసిసిఐ




**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కోసం రోహిత్ శర్మ కెప్టెన్సీలోని 15 మంది ఆటగాళ్లతోకూడిన భారత జట్టును బిసిసిఐ మంగళవారంప్రకటించింది. ఐపిఎల్‌లో అదరగొట్టే ప్రదర్శన చూపిస్తున్న అజింక్య రహానెకు బోర్డునుంచి పిలుపు వచ్చింది. రహానెకు 17 నెలల విరామం తర్వాత బిసిసిఐనుంచి పిలుపు అందడం విశేషం. వికెట్‌కీపర్‌గా ఆంధ్రాక్రికెటర్ కెఎస్ భరత్‌ను సెలక్టర్లుఎంపికచేసారు. శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లను డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం బిసిసిఐ ఎంపికచేసింది. ఇంగ్లండ్‌లోని ఓవల్ వేదికగా జూన్ ఏడు నుంచి 11తేదీలమధ్య డబ్ల్యుటిసి ఫైనల్ జరుగుతుంది. అంతకుముందు జరిగిన ఫైనల్‌కు కూడా అర్హత సాధించిన టీమిండియా ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతిలో ఓడిపోయింది. ఈ ఆసిర ఎలాగైనా సరే టైటిల్ గెలవాలనే కసితో రోహిత్‌సేన బరిలోకి దిగుతోంది. కొంతకాలంగా టెస్టుమ్యాచ్‌లు ఆడుతున్న వారినే డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికచేయడానికి బిసిసిఐప్రాధాన్యం ఇచ్చింది. ఒక్క రహానే మాత్రమే అందుకు మినహాయింపునిచ్చింది. విదేశాల్లో మంచి బ్యాటింగ్‌రికార్డు ఉండటం, ఐపిఎల్‌లో సత్తా చాటుతుండటం రహానెకు కలిసి వచ్చింది. రిషబ్‌పంత్ ఇంకా యాక్సిడెంట్‌నుంచి రికవరీ అవుతున్నాడు. ఆతడి స్థానంలో బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో వికెట్‌కీపర్‌గా ఉన్న కెఎస్‌భరత్‌ను బిసిసిఐ డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికచేసింది. కానీ బ్యాటింగ్ విభాగాన్ని బలంగా ఉంచాలనిభావిస్తేమాత్రం తుదిజట్టులో ఆతడికి చోటు దక్కకపోవచ్చు. కెఎల్‌రాహుల్‌కు వికెట్‌కీపింగ్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. విదేశాల్లో మంచి బ్యాటింగ్ రికార్డు ఉన్నప్పటికీ తెలుగు క్రికెటర్ హనుమ విహారికి నిరాశ తప్పలేదు. మొత్తం టీమ్‌లో రోహిత్‌శర్మ, కెఎస్ భరత్; రవిచంద్రన్ అశ్విన్, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్యా రహానె, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, అక్సర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లుంటారు.

## ఐపిఎల్ ప్లే ఆఫ్స్
# రేసులో 7 జట్లు!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో ఇప్పటివరకూ సగం మ్యాచ్‌లు పూర్తయ్యాయి. బుధవారం నుంచి రెండోదశ ప్రారంభం కానున్నాయి. గత ఏడాది డిసెంబరు 31వ తేదీ అహ్మదాబాద్ వేదికగా ఘనంగా ప్రారంబం అయిన ఐపిఎల్ 2023 సీజన్ 16 కీలక దశకు చేరింది. ప్రతి జట్టు మిగిలిన జట్లతో రెండోసారి తలపడనున్నాయి. రివర్స్ ఫిక్సర్ కింద ఆర్సీబీ, కెకెఆర్ జట్లమధ్య జరిగే పోరుతో రెండోదశ మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి తొలివారం ఏకపక్షంగా సాగినపోటీలు ఆ తర్వాతనుంచి ఆసక్తికరంగా మారాయి. ప్రతి మ్యాచ్‌కూడా చివరి బంతివరకూ ఉత్కంఠగా కొనసాగింది. ఇక ఫేవరేట్ అనుకున్న జట్లు తడబడితే బలహీనం అనుకున్న జట్లు మాత్రం రెచ్చిపోయి ఆటను చూపించాయి. ప్రస్తుతం చెన్నై సూపర్‌కింగ్స్ ఐదు విజయాలతోగ్రూప్ టాపర్‌గా కొనసాగుతోంది. రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ వరుసగా రెండు,మూడు నాలుగుస్థానాల్లో నిలిచాయి. సగం మ్యాచ్‌లు పూర్తయ్యాక ప్లే ఆఫ్స్ రేసులో ఏడుజట్లు మాత్రమే ఉన్నట్లు కనిపిస్తోంది. తొలిసగంలో జట్లప్రదర్శనను పరిగణనలోనికి తీసుకుంటే కెకెఆర్ సన్‌రైజర్స్ హైదరాబాద్,ఢిల్లీకేపిటల్స్ జట్లు లీగ్ టేబుల్‌లో చివరిస్థానాలకోసం పోటీపడే ఛాన్స్‌లేకపోలేదు. చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్‌ఝెయింట్స్,మ ఉంబయి ఇండియన్స్, ఆర్సీబీ, పంజాబ్‌కింగ్స్ జట్లు ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నాయి. వీటిలో చెన్నై,రాజస్థాన్, గుజరాత్ జట్లు టాప్‌మూడులో నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక లీగ్ టేబుల్‌లో నాలుగోస్థానంకోసం ఆర్సీబీ, ముంబయి, లక్నో,పంజాబ్‌కింగ్స్ జట్లమధ్య తీవ్రపోటీ ఉండే అవకాశం ఉంది. ఆర్సీబీ ముంబయి, జట్లు బలంగా ఉన్నా వీరి బౌలింగ్ పేలవంగా ఉంది. లక్నో,పంజాబ్‌జట్లు ఎప్పుడు ఎలా ఆడతాయో చెప్పలేకుండా ఉంది. అలాగేసన్‌రైజర్స్, కెకెఆర్, ఢిల్లీ జట్లకు ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు పూర్తిగా మూసుకుపోలేదు. ఈమూడు జట్లు ఇకపై జరిగే ప్రతిమ్యాచ్‌లోనూ గెలవాల్సి ఉంది.మరో రెండు మ్యాచ్‌ల్లో ఓడితేమాత్రం అధికారికంగా ప్లే ఆఫ్స్‌నుంచి తప్పుకున్నట్లే అవుతుంది.



## అర్జున్ బౌలింగ్‌కు బ్రెట్‌లీ సపోర్ట్


**ముంబయి:** టీమిండియా లెజెండ్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఐపిఎల్‌లో అరంగేట్రంచేసిన సంగతి తెలిసిందే. పంజాబ్‌లో ఆడిన మ్యాచ్‌లో శామ్‌కరన్, హర్‌ప్రీత్‌సింగ్ ఇద్దరూ అర్జున్ బౌలింగ్‌లో చెలరేగారు. కేవలం ఒక్క ఓవర్‌లోనే 31పరుగులు రాబట్టారు. దీనితో అర్జున్‌పై నెట్టింట ట్రోలింగ్ జోరుగా సాగింది. అయితే లెజెండరీ పేసర్ బ్రెట్‌లీ మాత్రం అర్జున్‌కు మద్దతుగా నిలిచాడు. ట్రోల్‌చేస్తున్నవారందరూ కీబోర్డు వారియర్లని వారికి మరోపని ఉండదని ఎద్దేవాచేసాడు. అర్జున్ బౌలింగ్‌చూసి చాలా ఇంప్రెస్ అయ్యా. ముంబయి తరపున ఆతడు మంచి ఫామ్‌లోకూడా ఉన్నాడు. కొత్త బంతితో ఆతడు అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. ముంబయి టీమ్‌లో అందరికన్నా ఎక్కువగా బంతిని స్వింగ్ చేస్తున్నాడు. ప్రస్తుతం ఆతడిని మిడిల్ ఓవర్లలో వాడుకోవడం బెటర్. అనుభవం పెరిగితే డెత్‌ఓవర్లలోనూ రాణిస్తాడని బ్రెట్‌లీ చెప్పాడు. బౌలింగ్‌లో 140 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేయగలగడని, భారీక్రౌండ్‌ముందు ఆడేటపుడు ఆటోమేటిక్‌గా పేస్‌కూడాపెరుగుతుంది. తన బౌలింగ్‌పేస్‌లో నాకు ఏమీ సమస్యలు కనిపించడంలేదని ఎంతవేగంగా బౌలింగ్‌చేస్తాడో కూడా నాకు తెలుసునని అన్నాడు. ఎంతైనా ట్యాలెంట్ ఉన్న ప్లేయర్ అర్జున్ అని బ్రెట్‌లీ ప్రశంసించాడు.

## ఢిల్లీకెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు రూ.12 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ:** ఊపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఎట్టకేలకు పుంజుకోగలిగింది. సీజన్‌లో ఆడిన తొలి ఐదు మ్యాచ్‌ల్లో పేలవంగా ఓడిన ఢిల్లీటీమ్ తర్వాత వరుసగా 2 విజయాలతో గాడినపడింది. హైదరాబాద్‌లోని ఉప్పల్‌స్టేడియంలో జరిగిన సన్‌రైజర్స్‌తో మ్యాచ్ ఆడిన ఢిల్లీకేపిటల్స్ జట్టు తక్కువ స్కోరే చేసినామెరుగైన బౌలింగ్‌తో మ్యాచ్‌లో గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఢిల్లీకేపిటల్స్ తొమ్మిది వికెట్ల నష్టానికి 144 పరుగులుచేస్తే తడబడిన సన్‌రైజర్స్ ఆరువికెట్ల నష్టానికి 137 పరుగులకే పరిమితం అయింది. విజయానికి చివరి ఓవర్‌లో 13 పరుగులు అవసరం అయితే ఆల్‌రౌండర్ వాషింగ్టన్‌సుందర్‌క్రీజులో ఉండటంతో మ్యాచ్‌గెలిచేలా కనిపించింది. చివరిఓవం వేసిన ముకేష్‌కుమార్ యార్కర్లు విసిరి కేవలంఐదేఐదు పరుగులిచ్చాడు. అయితే మ్యాచ్‌లోకేటాయించిన టైమ్‌లోపు వేయాల్సిన ఓవర్లకంటే ఢిల్లీ కేపిటల్స్ ఒక ఓవర్‌ను తక్కువగా వేసింది. దాంతో స్లో ఓవర్ రేట్ తప్పిదం కింద ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కి రూ.12 లక్షల జరిమానా పడింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు ఇదే మొదటి జరిమానా. సీజన్‌లో రిపీట్‌చేస్తే జరిమానా రెట్టింపు అయి 24 లక్షలకు చేరుతుంది. మరోమ్యాచ్‌ను శనివారం హైదరాబాద్‌తోనే ఆడుతుంది. అరుణ్‌జైట్లీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది.

## సన్‌రైజర్స్ హ్యారీబ్రూక్ కొత్త అవతారం



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో సన్‌రైజర్స్ హ్యాట్రిక్ ఓటమి చవిచూసింది. సోమవారం ఢిల్లీ కేపిటల్స్ హోంగ్రౌండ్‌లోజరిగిన మ్యాచ్‌లో ఎస్‌ఆర్‌హెచ్ 145పరుగుల లక్ష్యం ఛేదించలేక చతికిలపడింది. ఈ మ్యాచ్‌లో బ్యాటర్‌గా పూర్తిగా విఫలం అయిన హ్యారీబ్రూక్‌కెమేరామెన్‌పాత్రను పోషించాడు. కోట్లుపెట్టి కొనుగోలుచేసిన హ్యారీబ్రూక్ ప్రదర్శన కేవలం ఒక్కమ్యాచ్‌కే పరిమితం అయింది.స్పిన్నర్ల బలహీనతను అధిగమించలేక బ్రూక్ వికెట్ పారేసుకున్నాడు. బ్రూక్ కెమేరామన్ పాత్రపై వ్యాఖ్యాత హర్షాభోగ్లే స్పందించాడు. ఓమ్యాన్ ఇవాళ బ్రూక్‌రూపంలో మనకు కొత్త కెమేరామన్ కనిపిస్తున్నాడు. టెలివిజన్‌ప్రొడక్షన్ చరిత్రలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న కెమేరామాన్‌గా బ్రూక్ చరిత్ర సృష్టించాడు అంటూ నవ్వుతూ వెల్లడించాడు. కాగాబ్రూక్‌ను వేలంలో ఆరెంజ్ ఆర్మీకోసం 13.25 కోట్లకు కొనుగోలుచేసిన సంగతి తెలిసిందే.

## సొంతగడ్డపై 'రాయల్స్' అమీతుమీకి రెఢీ

### నేడు బెంగళూరులో కెకెఆర్‌తో ఆర్సీబీ మ్యాచ్



**బెంగళూరు:** ఐపిఎల్ సీజన్‌లో 36వ మ్యాచ్‌గా జరుగుతున్న బెంగళూరు మ్యాచ్‌పైనే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆర్సీబీ సొంత గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తలపడుతోంది. కోల్‌కత్తా వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఓటమి చవిచూసిన ఆర్సీబీ తమ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలనిచూస్తోంది. మరోవైపు వరుస విజయాలతో పూర్తిగా చతికిలపడిన కెకెఆర్ ఆర్సీబీని ఓడించి మళ్లీ విజయాల బాట పట్టాలనుకుంటోంది. దాంతో ఈమ్యాచ్‌కూడా అభిమానులకు మరింత ఆసక్తికరంగా మారనుంది. రాజస్థాన్ రాయల్స్‌తో గత మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించిన ఆర్సీబీకి మిడిలార్డర్ వైఫల్యం వేధిస్తోంది. కోహ్లీ, ఫాఫ్‌డుప్లెసిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్‌మినహా మరే బ్యాటర్‌రాణించడంలేదు. బౌలింగ్‌లో సిరాజ్‌కు తోడుగా డేవిడ్ విల్లే, హర్షల్‌పటేల్ అద్భుతంగా రాణించారు. యువపేసర్ విజయకుమార్ వైశాక్ మరోసారి విఫలం కాగా వనిందు హసరంగా తన మార్క్‌ను చూపించలేకపోతున్నాడు. చీలమడ గాయంతో టోర్నీ ఫస్టాఫ్ మ్యాచ్‌లకు దూరం అయిన జోష్ హేజిల్‌వుడ్ పూర్తిగా కోలుకున్నాడు. కెకెఆర్‌తో ఆతడు ఆడే అవకాశాలున్నాయి. జోష్ హేజిల్‌వుడ్ జట్టులోకి వస్తే మరో విదేశ ఈప్లేయర్ డేవిడ్ విల్లేను పక్కనపెట్టాల్సి ఉంటుంది. డుప్లెసిస్, మాక్స్‌వెల్‌లు టీమ్ బ్యాటింగ్ చేపడుతుంటే స్పెషల్ స్పిన్నర్‌గా వనిందు హసరంగా కొనసాగుతున్నాడు. డేవిడ్ విల్లేసైతం అద్భుతంగా బౌలింగ్‌చేస్తున్నారు. హాజిల్‌వుడ్‌ను కచ్చితంగా ఆడించాలనుకుంటే మాత్రం విల్లేనే పక్కనపెడుతున్నారు. మైఖేల్‌బ్రేస్‌వెల్, మహీపాల్ లోమ్రోర్, సుయాశ్ ప్రభుదేశాయ్‌లకు ఛాన్స్‌రావచ్చు. దినేశ్‌కార్తీక్‌సైతం స్థాయికి తగిన ప్రదర్శన చేయాలి. ఫాఫ్‌డుప్లెసిస్ ఈమ్యాచ్‌లోనూ ఇంపాక్ట్‌ప్లేయర్‌గానే వస్తున్నాడు. ఇక ఆర్సీబీ తుదిజట్టు అంచనాపరంగాచూస్తే కోహ్లీ కెప్టెన్‌గా ఉంటాడు. ఫాఫ్‌డుప్లెసిస్, మహీపాల్‌లోమ్రోర్, గ్లెన్‌మ్యాక్స్‌వెల, షెహబాజ్ అహ్మద్, దినేశ్‌కార్తీక్, సుయాశ్‌ప్రభుదేశాయ్, వనిందు హసరంగా, మైకేల్‌బ్రేస్‌వెల్, డేవిడ్ విల్లే, జోష్ హాజిల్‌వుడ్, హర్షల్‌పటేల్, మహ్మద్‌సిరాజ్‌లు కాగా ఇంపాక్ట్‌ప్లేయర్‌గా విజయ్‌కుమార్ వైశాక్ నిలిచారు.

## లక్ష మార్క్ కోసం గోల్డ్-సెన్సెక్స్ పోటాపోటీ!


**ముంబై, ఏప్రిల్ 25:** కొందరికి బంగారంలో పెట్టుబడులు పెట్టడం అంటే ఇష్టం. కొందరికి ఈక్విటీలంటే ఎంతో ఇష్టం. రెండూ పెట్టుబడి సాధనాలే. ఈక్విటీల్లో అస్థిరతలు ఎక్కువ. బంగారంలో కాస్త తక్కువ. ఈక్విటీల్లో దీర్ఘకాలంలో రాబడులు ఎక్కువ. బంగారంలోనూ రాబడులు వస్తాయి. కాకపోతే ఈక్విటీలతో పోలిస్తే తక్కువ. ఈ రెండింటికి పెట్టుబడి సాధనాలుగా గుర్తింపు ఉంది. ప్రస్తుతం 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.62వేల స్థాయిలో ఉంది. ప్రస్తుతం సెన్సెక్స్ 60,100 పాయింట్ల స్థాయిలో ఉంది. బంగారం గడచిన యేడాది కాలంలో 15శాతం ప్రతిఫలా నిచ్చింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు, సంక్షోభాలు, ద్రవ్యోల్బణం పెరిగిపోయిన సందర్భాల్లో బంగారం ధరలు పెరగడం సహజం. కానీ గడచిన యేడాది కాలంలో సెన్సెక్స్ రాబడి బంగారం కంటే తక్కువగానే ఉంది. అంతెందుకు 2008 నుంచి చూసినా, ఈక్విటీలతో పోలిస్తే బంగారమే ఒక శాతం అదనపు రాబడి నిచ్చింది. కాకపోతే చారిత్రకంగా చూస్తే ఈక్విటీల్లోనే అధిక రాబడులున్నాయి. అన్ని ప్రముఖ కేంద్ర బ్యాంకులు దూకుడుగా ద్రవ్యపరపతి విధానాలు చేపట్టడంతో అంతర్జాతీయంగా ఆర్థిక మంద గమనం చోటు చేసుకుంది. ఇది బంగారానికి మద్దతుగా నిలుస్తుంది. దీనికి తోడు అన్ని కేంద్ర బ్యాంకులు సురక్షిత సాధనమైన బంగారం కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇవ్వడం ధరలకు మద్దతునిచ్చింది అని స్టాక్ నిపుణులు వెల్లడించారు.



బంగారం ఎప్పుడూ 7-8 శాతం మేర దీర్ఘకాలంలో రాబడులను ఇస్తుంది. సెన్సెక్స్ 12 నుంచి 15 శాతం మేర వార్షిక రాబడులను అందించగలదు. భారత్ వృద్ధి సామర్థ్యాలను గమనిస్తే బంగారం కంటే సెన్సెక్స్ ముందుగా కొత్త గరిష్టాలకు చేరుకుంటుందని భావించవచ్చు అని నిపుణులు వెల్లడించారు.

## మస్క్‌ను దాటేసిన లూయిస్ విట్టన్ ఆర్నాల్ట్..

**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** యూరప్‌కు చెందిన ప్రపంచంలోని అతి పెద్ద లగ్జరీ గూడ్స్ గ్రూప్ ఎల్‌విఎంహెచ్ మార్కెట్ కేపిటలైజేషన్ 500 బిలియన్ డాలర్లను చేరుకుంది. దీంతో కంపెనీ ప్రపంచంలోనే టాప్-10 అతి పెద్ద కంపెనీల జాబితాలో ప్రవేశించిన కొద్ది రోజులకే రికార్డులు సృష్టిస్తోంది. ఈనెలలో దాని షేర్లు దాదాపు 7శాతం మేర పెరగడంతో మార్కెట్ విలువ కూడా పెరిగి కంపెనీ తాజా రికార్డును సృష్టించింది. మొదటి త్రైమాసికంలో బలమైన అమ్మకాలతో రికార్డు సాధించిన యూరోపియన్ కంపెనీగా నిలిచింది. అయితే ఇదే క్రమంలో టెస్లా విలువ 23శాతం పడిపోయింది. టెస్లా ధరల తగ్గింపును ప్రకటించడంతో లాభాలపై ప్రభావం చూపడంతో విలువ కూడా 505 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎల్‌విఎంహెచ్ విలువ పెరుగుదలతో బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద దాదాపు 212 బిలియన్ డాలర్లకు చేరుకుంది. దీంతో ఎలాన్ మస్క్ తొలి స్థానాన్ని కోల్పోయారు. దీనికి ముందు భూమిపై అత్యంత ధనికుడిగా ఉన్న మస్క్ సంపద 165 బిలియన్ డాలర్లుగా ఉంది. 73యేళ్ల వయస్సులో ఆర్నాల్ట్ కొత్త రికార్డును సృష్టించారు. ఒక నివేదిక ప్రకారం లూయిస్ విట్టన్ ఛైర్మన్, బెర్నార్డ్ ఆర్నాల్ట్ తన తర్వాత పగ్గాలను వారసులకు అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రధాన కార్యాలయంలో ఓ ప్రైవేట్ డైనింగ్ విందుకు తన ఐదుగురు పిల్లలను పిలిచారు. 90 నిమిషాల పాటు జరిగిన భోజనం సమావేశంలో బిలియనీర్ పిల్లలను కంపెనీకి సంబంధించిన అనేక విషయాలపై ప్రశ్నించారు. అయితే దీనిలో మెరిట్ ఆధారంగా ఉత్తీర్ణత సాధించిన వారికి కంపెనీ పగ్గాలు అదే అవకాశం ఉందని తెలుస్తోంది.



## డిస్నీలో రెండోసారి లేఆఫ్‌లు

**ముంబై, ఏప్రిల్ 25:** ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి వల్ల లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోవాల్సి వచ్చింది. దిగ్గజ సంస్థలు కూడా సిబ్బందిని తొలగించాయి. ఈ లేఆఫ్‌లు ఒక్క టెక రంగానికే పరిమితం కాలేదు. వివిధ సెక్టార్స్‌లోనూ ఉద్వాసనలకు మార్గం తెరిచాయి. ఉద్యోగుల సంఖ్యను ఒకేసారి తగ్గిస్తే భారీ సంఖ్యలో కొలువులు కోల్పోయి, ఆయా సంస్థల బ్రాండ్ ఇమేజ్ తగ్గుతుందని కాబోలు, రెండు, మూడు అంటూ విడతల వారీగా కార్పొరేట్ కంపెనీలు సిబ్బందిని తొలగిస్తున్నారు. ఎంటర్‌టైన్ మెంట్ దిగ్గ. సంస్థ డిస్నీ 4వేల మంది ఉద్యోగులను ప్రభావితం చేసే రెండవ రౌండ్ తొలగింపులను ప్రకటించింది. అయితే మూడవ రౌండూ త్వరలోనే మొదలవుతుందని సిఎన్‌బిసి నివేదిక పేర్కొంది. డిస్నీ తన శ్రామిక శక్తిలో 7వేల ఉద్యోగాలను తగ్గించాలని యోచిస్తోంది. తద్వారా 5.5 బిలియన్ డాలర్ల ఖర్చులు తగ్గించుకోవాలని భావిస్తోంది. భవిష్యత్తు ప్రణాళికరూపే అమలు చేయడానికి సీనియర్ లీడర్ షిప్ శ్రద్ధగా పని చేస్తోందని కంపెనీ ఉద్యోగులకు రాసిన ఓ నోట్‌లో వెల్లడించింది. ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి నిర్ణయించినట్లు చెప్పింది. రెండవ రౌండ్ ఉద్యోగాల కోతలు డిస్నీ ఎంటర్‌టైన్‌మెంట్, ఇఎస్‌పిఎన్‌లలో ఉండనున్నాయి. డిస్నీ పార్క్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఉత్పత్తులపై ఇవి తీవ్ర ప్రభావం చూపనున్నాయి. ఈలేఆఫ్ బాధితులు బర్బాంక్, కాలిఫోర్నియా, న్యూయార్క్ మరియు కనెక్టికట్ వరకు దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్నట్లు పిఎన్‌బిసి నివేదించింది. డిస్నీ ప్రధాన విభాగంగా కార్యాచరణ నియం త్రణ, ఆర్థిక బాధ్యతతో ముందుకు సాగుతూ సమర్థవంతమైన, చురుకైన మార్గాలను అన్వేషించాల్సి ఉంటుందని ఇఎస్‌పిఎన్ సిఇఒ జిమ్మీ పిటారో ఉద్యోగులకు తెలిపారు.




## ఎంజీ మోటార్స్, బివైడి ఇండియాతో జెఎస్‌డబ్ల్యూ చర్చలు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** సజ్జన్ జిందాల్ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వాహన తయారీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. అందుకోసం ప్రముఖ వాహన తయారీ సంస్థ ఎంజీ మోటార్స్ ఇండియాతో చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. చైనాకు చెందిన బివైడి ఇండియా కంపెనీలో కూడా వాటా కొనుగోలు కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈ యేడాది ప్రారంభంలో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఇతర రంగాలకు కూడా విస్తరించాలనే లక్ష్యంతో ఉందని కంపెనీ చీఫ్ ఫైనాన్సింగ్ ఆఫీసర్ శేషగిరి రావు తెలిపిన విషయం విదితమే. అందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఉన్న భవిష్యత్తు అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రిక్ వాహనాల తయారీలోకి ప్రవేశించే ఆసక్తి ఉన్నట్లు చెప్పారు. ముందుగా కార్ల తయారీలోకి ప్రవేశించాలని కంపెనీ భావిస్తోందని, ప్రస్తుతం దీనిపై సంస్థలో అంతర్గత చర్చలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. తాజాగా వాటా కొనుగోలు ప్రక్రియపై ఎంజీ మోటార్స్ ఇండియా, బివైడి ఇండియాలతో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ చర్చలు జరుపుతోందని కంపెనీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ అంశంపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.




# వాణిజ్యం

## లాభాల్లోకి ఎల్‌ఐసి షేర్లు

**ముంబై, ఏప్రిల్ 25:** దేశీయ దిగ్గజ బీమా సంస్థ ఎల్‌ఐసి యేటా కేంద్ర ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూరుస్తూ భారత ఆర్థిక రంగం వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం ప్రీమియం ఆదాయంలో 17శాతం పెరుగుదల నమోదు చేసినట్లు వెల్లడించింది. ఎల్‌ఐసి మొత్తం ప్రీమియం ఆదాయం యేడాది క్రితం 1.99 లక్షల కోట్లు కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2.32 లక్షల కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. క్రితం ముగింపుతో పోలిస్తే మంగళవారం ప్రారంభ ట్రేడింగ్‌లో ఎల్‌ఐసి స్టాక్ 0.31 శాతం లాభంతో 551 వద్ద ట్రేడవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ 3.48 లక్షల కోట్లకు చేరింది. సాంకేతిక అంశాలపరంగాచూస్తే, ఆర్‌ఎస్‌ఐ 46.3 వద్ద ఉంది. స్టాక్ 5, 20 రోజుల మూవింగ్ యావరేజ్‌లపైన ట్రేడవుతోంది. అయితే 50, 100 మరియు 200రోజుల ఎస్‌ఎంఎ కంటే దిగువన ఉంది. ఈ యేడాది మొత్తంలో ఎల్‌ఐసి స్టాక్ 19.76 శాతం క్షీణించింది. 17 మే, 2022న 920 వద్ద ట్రేడయ్యి యేడాది గరిష్టస్థాయిని, 29, మార్చి 2023న 530.20 వద్ద యేడాది కనిష్టస్థాయిని నమోదుచేసింది. యేడాది కనిష్టానికి 3.77 శాతం దూరంలో బిఎస్‌ఇలో స్టాక్ ట్రేడవుతోంది. వసూలు చేసిన ప్రీమియం పరంగా మార్చి 2023 నాటికి ఎల్‌ఐసి 62.58 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ డేటా ప్రకారం ప్రైవేట్ బీమా సంస్థలు కూడా మార్చిలో గణనీయమైన ప్రీమియంను సేకరించాయి. నాన్-లింక్డ్ పాలసీలకు ఏప్రిల్ 1న పన్ను మినహాయింపు ఉపసంహరణకు ముందు చివరి నిమిషంలో కస్టమర్ల హడావిడి కారణంగా లాభపడినట్లు తెలుస్తోంది.



## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించడం వంటి పరిణామాలతో మార్కెట్లు కాస్త ఒడుదుడుకులకు లోనయ్యాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.91 వద్ద నిలిచింది. ఉదయం 60,202 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్, కాసేపటికి స్వల్ప నష్టాల్లోకి జారుకుంది. మళ్లీ కోలుకుని 60,268 పాయింట్ల వద్ద గరిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 74.61 పాయింట్లు పుంజుకొని 60,130.71 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 25.85 పాయింట్లుపెరిగి17,769.25 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్ 2.38 శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 2.11 శాతం, ఇండస్ ఇండ్ బ్యాంకు 1.76 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 1.60శాతం, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా 1.28శాతం చొప్పున ఈ షేర్లు లాభాల్లో ముగి సాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.47శాతం, హెచ్‌డిఎఫ్‌సి 1.15శాతం, టెక్ మహీంద్రా 0.90 శాతం, సన్‌ఫార్మా 0.67శాతం, యాక్సిస్ బ్యాంకు 0.51శాతం చొప్పున నష్టాల్లో ముగిసాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14